అభివృద్ధితోనే భూమా ఆత్మకు శాంతి



ఈనాడు కర్నూలు

ఆదివారం 20 ఆగస్టు 2017 16 పేజీలు

- ఆకాశమే హద్దుగా నంద్యాల పురోగతి
- వాడే భాష.. మాట్లాడే విధానం... ప్రవర్తించే తీరు హుందాగా ఉండాలి
- ప్రత్యర్థి గూబ గుయ్‌మనేలా తెదేపాకు ఏకపక్షంగా ఓట్లు వేయాలి
- ఎన్నికల ప్రచారంలో ముఖ్యమంత్రి చంద్రబాబు

కర్నూలు: నంద్యాల అభివృద్ధితోనే భూమా నాగిరెడ్డి ఆత్మకు శాంతి కలుగుతుందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. ఆయన శనివారం నంద్యాలలో పర్యటించారు. అయ్యలూరు నుంచి రోడ్‌షోలో కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని ముఖ్యమంత్రికి ఆహ్వానం పలికారు. ఉదయం నుంచి రాత్రి 9 గంటల వరకు రోడ్‌షో (మిగతా 2లో)



రోడ్‌షోలో ప్రసంగిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు



కర్నూలులో ఓ విద్యార్థి బలవన్మరణం శనివారం తీవ్ర ఉద్రిక్తతకు దారి తీసింది.

2



శనివారం ఎన్నికల ప్రచారంలో నంద్యాల ఓటర్లకు నమస్కరిస్తున్న వైకాపా అధినేత జగన్ మోహన్ రెడ్డి

EENADU THE WAY CLASSIFIEDS

6, 7 పేజీలలో

ఎన్నిక ప్రతిష్ఠాత్మకం.. పోలింగ్ సమస్యాత్మకం

మధ్య పేజీల్లో

అభివృద్ధితోనే భూమా ఆత్మకు శాంతి

(మొదటిపేజీ తరువాయి) సాగింది. పొన్నాపురంలో చర్చి ఫాదర్స్, ఫొటోగ్రాఫర్లతో మాట్లాడారు. స్థానిక జనరల్ ఆసుపత్రి వద్ద ప్రజలనుద్దేశించి మాట్లాడారు. నంద్యాల అభివృద్ధిని నాగిరెడ్డి కోరుకున్నారని, అప్పుడు అడ్డుపడిన వ్యక్తి స్థానిక మాజీ ఎమ్మెల్యే అన్నారు. ఆయన లేడు అడ్డు తొలగిందని... ఆకాశమే హద్దుగా నంద్యాల అభివృద్ధి జరుగుతుందన్నారు. ప్రజల పట్ల అభిమానం, నిబద్ధతతో నాగిరెడ్డి పని చేశారని, అతని ఆసక్తి చూసి ఎవ్వరికీ ఇవ్వని విధంగా 3,600 పింఛన్లు అదనంగా మంజూరు చేశానన్నారు. 50 ఏళ్ల కోరిక రహదారులు వెడల్పు కావాలని.. విశాఖ, తిరుపతి కంటే మెరుగ్గా నంద్యాల రహదారులు ఉంటాయన్నారు. మౌజుమ్, ఇమామ్‌లకి జీతాలిచ్చానన్నారు. ఉర్దూను రెండో భాష కింద అభివృద్ధి చేస్తున్నానని చంద్రబాబు తెలిపారు. ఉర్దూ అకాడమీ ఛైర్మన్‌గా నౌమన్‌ను నియమించానని, ఫరూక్‌కు ఎమ్మెల్సీ ఇచ్చానన్నారు. రాబోయే రోజుల్లో కౌన్సిలర్ ఛైర్మన్‌గా ముస్లింలకే ఇస్తానని ఆయన తెలిపారు. రూ. 2 వేల కోట్ల విలువైన పనులు ఇక్కడ ప్రారంభించామన్నారు. ఆదర్శ, సుందర నంద్యాలగా తీర్చిదిద్దుతా అని తెలిపారు. నంద్యాలలో ఇప్పటికే పంచాయతీరాజ్ శాఖ ద్వారా 31 బీటీ(తారు) రోడ్లు, 77 సీసీ రోడ్లు, 13 పంచాయతీ భవనాలు, 45 అంగన్‌వాడీ భవనాలకు శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. ఎవరు అభివృద్ధి చేశారు? ఎవరు అభివృద్ధికి అడ్డం పడుతున్నారో గుర్తుపెట్టుకుని ఓటును ఒక మహా ఆయుధంగా ఉపయోగించాలన్నారు.



వర్షపు జల్లులోనూ ప్రసంగిస్తున్న సీఎం

సత్యహరిశ్చంద్రుడు పోతూ...

సత్యహరిశ్చంద్రుడు పోతూపోతూ ఈయన్ని పంపించి పోయారంట అని జగన్ ఉద్దేశించి చంద్రబాబునాయుడు ఎద్దేవా చేశారు. ముఖ్యమంత్రి రోడ్‌షోలో జగన్‌పై అస్త్రాలు ఎక్కుపెట్టారు. ట్రిపుల్ ఐటీ, ఉర్దూ యూనివర్సిటీ, సిమెంటు, జైన్ ఇరిగేషన్ పరిశ్రమలు కళ్ల ముందు కనిపిస్తున్నా అభివృద్ధి జరగడం లేదంటారని జగన్‌ను విమర్శించారు. అమరావతికి రావడానికి సమయం లేదు కానీ నంద్యాలలో మాత్రం 15 రోజులుంటారు.. ఏమి న్యాయమో అర్థం కావడం లేదన్నారు. ఆయన్ను చూసి నేను భయపడి అభివృద్ధి చేస్తున్నానంట.. ఈ కథ చూస్తుంటే 'గుడ్డొచ్చి పిల్లనెక్కిరించినట్లు' ఉందన్నారు. కసిగా.. కక్షగా... కోపంగా అసత్యాలు చెబుతున్నారన్నారు. తల్లిదండ్రుల్లేని పిల్లలను ఆదరిస్తారా? అవినీతి పరులకు అందలమేస్తారా? అది మీ చేతుల్లోనే ఉందన్నారు. నాగిరెడ్డి అడిగింది నంద్యాల అభివృద్ధి అని.. వైకాపా అభ్యర్థి అధికారాన్ని సొంతానికి ఉపయోగించుకున్నారని శిల్పా మోహన్‌రెడ్డిని ఉద్దేశించి మాట్లాడారు. గిట్టనివాళ్ల వద్ద గుడ్‌విల్ కింద అధిక మొత్తంలో వసూళ్లు చేస్తూ, గిట్టినవాళ్లని అందలమెక్కించారన్నారు. మైనార్టీల హత్యకు, దాడులు చేసింది వైకాపా అభ్యర్థి అన్నారు. దొందూ దొందూ ఒకటే అని, ఆయనేం పెద్ద పతివ్రత ఏం కాదంటూ విమర్శించారు. వాడే భాష... మాట్లాడే విధానం...ప్రవర్తించే తీరు హుందాగా, రాజకీయాల్లో ఆదర్శంగా ఉండాలన్నారు. జగన్ ఇన్ని రోజులు పర్యటిస్తోంది మీమీద ప్రేమతో కాదని, ఓట్ల మీద ప్రేమతో అని సీఎం విమర్శించారు.

నంద్యాల వల్లే రాయలసీమ

నంద్యాల నుంచే రాయలసీమ నామకరణం చేశారని చంద్రబాబు గుర్తుచేశారు. రాయలసీమ కరవుకాటకాలతో ఉందని..దానిని రత్నాల సీమగా మార్చే బాధ్యత తనది అని హామీ ఇచ్చారు. నంద్యాల ప్రధానమంత్రి, రాష్ట్రపతులను అందించిన నియోజకవర్గమన్నారు. ప్రపంచానికే విత్తనాభివృద్ధి కేంద్రంగా పట్టణాన్ని మారుస్తానన్నారు. నేను ఇక్కడికి వస్తుంటే భూమా బ్రహ్మానందరెడ్డి గెలుపు ఖాయమని, నియోజకవర్గానికి రానవసరం లేదని కొందరు అన్నారు. కానీ నేను ప్రారంభించిన అభివృద్ధి పనులు ఏ దశలో ఉన్నాయో చూడటానికి వచ్చానని తెలిపారు. ఇల్లు పగలగొడితే అభివృద్ధా అంటున్నారు.. రోడ్లు భూమి మీద కాక ఆకాశంలో వేస్తారా? అని ప్రశ్నించారు. ఏదైనా ఇల్లు పగలగొట్టాల్సి వస్తే వారికి తగ్గ పరిహారం ఇస్తే అభివృద్ధి జరుగుతుందని గుర్తు చేశారు. అనునిత్యం ప్రగతే నా ధ్యాస అని తెలిపారు.



చంద్రబాబును సన్మానిస్తున్న నాయకులు

అమ్మలారా.. అయ్యలారా.. తమ్ముళ్లారా..

అమ్మలారా... అయ్యలారా.. తమ్ముళ్లారా మీ ఓటు ఎవరికి అంటూ చంద్రబాబు ప్రజలను అడిగారు. ఒకరోజు భోజనం పెడితే అన్నదాతా సుఖీభవ అంటాం.. దారి చూపిస్తే ధన్యవాదాలు చెబుతాం.. మరి ఇంత అభివృద్ధి చేస్తోన్న నాకు మీరిచ్చేది సైకిల్ గుర్తుకు ఓటువేయడమే అన్నారు. మీ బ్రహ్మానందరెడ్డిని ఎంత మెజార్టీతో గెలిపిస్తున్నారని ఆయన అడిగిన ప్రశ్నకు 50 వేల మెజార్టీ అంటూ కార్యకర్తలు తెలిపారు. తిండి కూడా అవసరం లేదు మీ అభిమానం చూశాక... ఎక్కడా లేని కిక్కు వస్తుందంటూ సీఎం పేర్కొన్నారు. ఒక రాజకీయ నాయకుడు రాత్రింబవళ్లు పని చేసేది ఈ అభిమానం కోసమే అన్నారు. ఈ అభిమానం నంద్యాలలో ఎన్నడూ చూడలేదన్నారు. ప్రతిపక్షానికి గూబ గుయ్‌మనేలా ఏకపక్షంగా ఓట్లు వేయాలని కోరారు. కార్యక్రమంలో తెదేపా అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి, మంత్రి అఖిలప్రియ, పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

విద్యార్థిని ఆత్మహత్య.. ఆందోళన ఉద్రిక్తం

కర్నూలు నేరవిభాగం, న్యూస్‌టుడే: దిన్నెదేవపాడు పరిధిలోని కట్టమంచి రామలింగారెడ్డి పాఠశాల విద్యార్థిని ప్రీతిబాయి(15) శనివారం ఆత్మహత్య చేసుకొన్న ఘటన వివాదాస్పదంగా మారింది. నగర పరిధిలోని చాణిక్యపురిలో నివాసం ఉంటున్న రాజునాయక్, పార్వతీబాయి దంపతులకు ఇద్దరు కుమార్తెలు, కుమారుడు సంతానం. మొదటి సంతానమైన ప్రీతిబాయి పాఠశాల వసతిగృహంలోనే ఉంటూ పదో తరగతి చదివేది. బాత్‌రూమ్‌కని శనివారం ఉదయం 11 గంటల సమయంలో వసతిగృహానికి వెళ్లింది. గదిలోని పంకాకు చీరతో ఉరి వేసుకొని ఉండగా సహ విద్యార్థులు గుర్తించి ఉపాధ్యాయులకు, పాఠశాల నిర్వాహకులు తెలిపారు. కర్నూలు గ్రామీణ సీఐ మహేశ్వర రెడ్డి ఘటనాస్థలానికి చేరుకుని పరిశీలించారు. విద్యార్థిని తండ్రి మృతదేహాన్ని పరిశీలించిన తర్వాత కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఘటన విషయం తెలిసి పలు విద్యార్థి సంఘాల నాయకులు ఆసుపత్రికి చేరుకుని ఆందోళన చేపట్టారు. అప్పుడే అక్కడికి వచ్చిన జిల్లా ప్రైవేటు పాఠశాలల సంఘం అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డిపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ మూకుమ్మడిగా దాడి చేసి గాయపరచటంతోపాటు పుల్లయ్య విద్యాసంస్థల అధినేత కారుపై దాడి చేయటంతో ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. సీఐ, ఎస్సై సిబ్బంది ఆందోళనకారులను అదుపుచేసి శ్రీనివాసరెడ్డిని చికిత్సకు తరలించారు. అనంతరం మృతురాలి బంధువులు, విద్యార్థి సంఘాల నాయకులు మృతదేహాన్ని కలెక్టరేట్ ఎదుట ఉంచి రాస్తారోకో చేపట్టారు. ప్రీతిబాయి మృతికి పాఠశాల యాజమాన్యమే కారణమని, పాఠశాల గుర్తింపును రద్దు చేయాలని, అరెస్టు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, బాధిత కుటుంబానికి ముఖ్యమంత్రి న్యాయం చేయాలంటూ డిమాండు చేశారు. రెండో జేసీ రామస్వామి, జిల్లా విద్యాధికారి తహెరా సుల్తానా, ఆర్‌డీఓ హుస్సేన్ సాహెబ్, డీఎస్పీ రమణమూర్తి అక్కడికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. వారు ఎంత నచ్చజెప్పినా రాత్రివరకు ఆందోళన విరమించలేదు. వైకాపా నాయకుడు గౌరు వెంకటరెడ్డి వచ్చి నచ్చజెప్పటంతో ఆందోళన విరమించారు. మృతదేహాన్ని పోలీసులకు అప్పగించగా వారు మార్చురికీ తరలించారు. విద్యార్థిని ఆత్మహత్యకు గల కారణం పోలీసు విచారణలో తేలాల్సి ఉంది. వారు అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నారు.



కారును ధ్వంసం చేస్తున్న ఆందోళనకారులు, గాయపడిన శ్రీనివాసరెడ్డి



ప్రీతిబాయి (పాత చిత్రం)

☛ విద్యార్థిని ఆత్మహత్య ఘటనపై జిల్లా విద్యాధికారిణి తహెరా సుల్తాన విచారం వ్యక్తం చేశారు. విషయం తెలిసిన వెంటనే సిబ్బందిని అప్రమత్తం చేసి వాస్తవాలు తెలుసుకోవాల్సిందిగా ఆదేశించామన్నారు. ఘటనపై ఆర్జేడీ, ఉన్నతాధికారులకు సమాచారం ఇచ్చినట్లు చెప్పారు. పూర్తిస్థాయిలో విచారణ నివేదికలు వచ్చాక చర్యలు తీసుకుంటామని వెల్లడించారు.

☛ **కట్టమంచి విద్యాసంస్థల అధినేత, ఇద్దరు కుమారులపై కేసు :** కట్టమంచి రామలింగారెడ్డి విద్యాసంస్థల అధినేత జనార్దన్‌రెడ్డి, ఇతని ఇద్దరు కుమారులు హర్షవర్ధన్‌రెడ్డి, దివాకరరెడ్డిపై కర్నూలు గ్రామీణ పోలీసుస్టేషన్‌లో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ, ఫోక్సో చట్టం కింద కేసు నమోదైంది. తన కుమార్తెను ముగ్గురూ లైంగిక వేధింపులకు గురిచేశారని, తమతో చెప్పి బాధపడేదని, వీరే హత్యచేసి ఆత్మహత్యగా చిత్రీకరించారని మృతురాలి తండ్రి రాజునాయక్ ఫిర్యాదు చేశారు.

శాంతిభద్రతల పరిశీలకులుగా దేవాశీర్వాదం

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే: నంద్యాల ఉప ఎన్నికను పురస్కరించుకొని ఎన్నికల సంఘం మరో పరిశీలకుణ్ని నియమించింది. ఇప్పటికే సాధారణ పరిశీలకులు హిమాన్షు జ్యోతిచౌదరి, వ్యయ పరిశీలకులు మూకాంబికేయన్ విధులు నిర్వహిస్తున్నారు. శాంతిభద్రతలను దృష్టిలో ఉంచుకొని పోలీసు ఉన్నతాధికారి డేవిడ్‌సన్ దేవాశీర్వాదంను సూక్ష్మపరిశీలకులుగా నియమించింది. ఈయన తమిళనాడు రాష్ట్ర ఐపీఎస్ అధికారి. ఈయన ఆదివారం నంద్యాలలో పర్యటించనున్నట్లు సమాచారం.

పచ్చదనం పెంపుతో రోగులకు ఆహ్లాదం

కర్నూలు వైద్యాలయం, న్యూస్‌టుడే: ఆసుపత్రిలోని ఖాళీ ప్రదేశాల్లో మెక్కలు నాటి రోగులకు ఆహ్లాదకరమైన వాతావరణం ఉండేలా చర్యలు తీసుకొంటామని ఆసుపత్రి పర్యవేక్షకులు డా. చంద్రశేఖర్ తెలిపారు. ఆసుపత్రి ఆవరణలో వనం-మనం కార్యక్రమంలో భాగంగా నగరపాలక కమిషనర్ హరినాథ్‌రెడ్డి, ఆసుపత్రి సహాయ పర్యవేక్షకులు డా. నరసింహులు, సీఎస్‌ఆర్‌ఎంఓ డా. శ్రీరాములు, డా. రంగనాథ్, మేనేజర్ భానుకుమార్ కలిసి శనివారం మొక్కలు నాటే కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో సమారు వంద మొక్కలను నాటారు. కార్యక్రమంలో హెల్త్ ఇన్‌స్పెక్టర్లు సాయిరామ్, మాధవస్వామి, గుత్తేదారులు శ్రీనివాసరెడ్డి, తిమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.



మొక్కలు నాటుతున్న ఆసుపత్రి పర్యవేక్షకులు డా.చంద్రశేఖర్, నగరపాలక కమిషనర్ హరినాథ్‌రెడ్డి, ఇతర వైద్యులు


అవును.. వారు జాగ్రత్త పడ్డారు!

సున్నిపెంట గిరిజన గురుకుల పాఠశాలల్లో మెనూ అమలు తీరుపై ఫిర్యాదులు, సూచనలు చేసేందుకు గురుకుల కార్యదర్శి, డిప్యూటీ కార్యదర్శి, ప్రాజెక్టు అధికారి, జిల్లా సంక్షేమ అధికారుల చరవాణి నంబర్లను మెనూ చార్టులపై రాయాలని గురుకుల కార్యదర్శి సర్క్యులర్ ద్వారా ఆదేశాలు జారీ చేశారు. కానీ ఇక్కడ ఆహార పదార్థాల వివరాలు తప్ప అధికారుల ఫోన్ నంబర్లను ప్రదర్శించకుండా ప్రిన్సిపల్స్, వార్డెన్లు జాగ్రత్త పడ్డారు. ఇకనుంచైనా పారదర్శకంగా మెనూ అమలు చేయడం, సదరు అధికారుల ఫోన్ నంబర్లను ప్రదర్శించడం వారి చిత్తశుద్ధిపై ఆధారపడి ఉంది.

–న్యూస్‌టుడే, శ్రీశైలం ఆలయం



గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాల (బాలుర) మెనూ బోర్డుపై ప్రదర్శించని అధికారుల చరవాణి నంబర్లు



గిరిజన సంక్షేమ గురుకుల ప్రతిభా పాఠశాలలో మెనూ బోర్డుపై లేని అధికారుల చరవాణి నంబర్లు

మహానందీశునికి ప్రముఖుల పూజలు

మహానంది, న్యూస్‌టుడే: మహానంది పుణ్యక్షేత్రంలో శనివారం రాత్రి పలువురు ప్రముఖులు శ్రీకామేశ్వరీ దేవి సహిత మహానందీశ్వరస్వామి వార్లను దర్శించుకొని పూజించారు. ఇందులో రాష్ట్ర విద్యాశాఖామంత్రి గంటా శ్రీనివాసరావు, కర్నూలు ఎంపీ బుట్టారేణుక, కడప జిల్లా మైదుకూరు ఎమ్మెల్యే రఘురామిరెడ్డి, ఎమ్మెల్సీలు చెంగలరాయుడు, శశికుమార్‌లు ఉన్నారు. వీరికి ఆలయ పర్యవేక్షకులు ఈశ్వరరెడ్డి, పండితులు స్వాగతం పలికారు. దర్శనానంతరం తీర్థప్రసాదాలు అందజేసి ఆశీర్వదించారు.



మహానందిలోని హారతి స్వీకరిస్తున్న రాష్ట్ర మంత్రి గంటా శ్రీనివాసరావు



మహానందిలో దర్శనానంతరం బయటకొస్తున్న కర్నూలు ఎంపీ బుట్టారేణుక

2500 మందితో హనుమాన్ సంకీర్తనలు

☛ ఏకధాటిగా ఆరుగంటల ఆలాపన ☛ ఏర్పాట్లు చేసిన శ్రీమఠం

మంత్రాలయం, న్యూస్‌టుడే: రాఘవేంద్రస్వామి మఠం పీఠాధిపతి సుబుదేంద్రతీర్థుల ఆధ్వర్యంలో హిందూ ధర్మ విశ్వవ్యాప్తికి కృషిచేస్తున్నట్లు ఎస్‌కే శ్రీనివాసరావు(శ్రీమఠం మేనేజర్), ఎన్.వాదీరాజచార్(సంస్కృత విద్యాపీఠం ప్రిన్సిపల్), అప్పణ్ణాచార్(గురుసార్వభౌమ దాసహిత్య ప్రాజెక్టు సంచాలకులు) శనివారం పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ.. గతంలో 1700 మందితో ఆంజనేయస్వామి నామ సంకీర్తనలు ఆలపించి తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ సాధించినట్లు తెలిపారు. ఈ సారి 2500 మంది భజన మండళ్ల మహిళలలో 108 ఆంజనేయస్వామి నామ సంకీర్తనలు ఏకదాటిగా ఆరు గంటల పాటు ఆలపించనున్నట్లు తెలిపారు. దీంతో 1. తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్, 2. ఇండియన్ టాలెంట్ ఆర్గనైజర్ రికార్డ్, 3. వండర్ బుక్ ఆఫ్ రికార్డ్, 4. వరల్డ్ రికార్డ్స్ ఇండియా, 5. మిరాకిల్ వరల్డ్ రికార్డ్, 6. గోల్డెన్ స్టార్ రికార్డ్, 7. జీనియస్ బుక్ ఆఫ్ రికార్డ్, 8. హై రేంజ్ బుక్ ఆఫ్ రికార్డ్, 9. మార్వలెస్ రికార్డ్ ఇలా మొత్తం తొమ్మిది ప్రపంచ రికార్డులను సాధించేందుకు ప్రయత్నిస్తున్నట్లు పేర్కొన్నారు. ఇందుకోసం రాఘవేంద్రస్వామి మఠం ప్రాంగణంలో ఏర్పాట్లు సిద్ధంచేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో ప్రాజెక్టు సహాయ సంచాలకులు పి.నారాయాణదాసు, సిబ్బంది సుళాది హనుమేష్‌చార్, గిరి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న అధికారులు

క్రీడాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం చేయూత

☛ మంత్రి కొల్లు రవీంద్ర ☛ ముగిసిన రాష్ట్రస్థాయి షటిల్ బ్యాడ్మింటన్ పోటీలు

రాజమహేంద్రవరం నగరం, న్యూస్‌టుడే: రాష్ట్రంలో క్రీడలను ప్రోత్సహించే దిశగా మైదానాలను అభివృద్ధిచేసి జాతీయ, అంతర్జాతీయ స్థాయి క్రీడాకారులను అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని క్రీడాశాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. రాజమహేంద్రవరంలో జరుగుతున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సబ్‌జూనియర్ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్ పోటీలు శనివారంతో ముగిశాయి. ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి మాట్లాడుతూ క్రీడల అభివృద్ధికి ప్రతి నియోజకవర్గానికి రూ.2 కోట్లను అందించినట్లు తెలిపారు. 60 ప్రాంతాల్లో క్రీడావికాస కేంద్రాలను 2019 నాటికి పూర్తిస్థాయిలో అందుబాటులోకి తీసుకు రానున్నట్లు తెలిపారు. క్రీడాకారుల నైపుణ్యం పదును పెట్టేందుకు ఇప్పటికే 4 ప్రాంతాల్లో అకాడమీల ఏర్పాటు జరుగుతోందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ విద్యా, ఉద్యోగ అవకాశాల్లో క్రీడాకారుల కోటాపరిమితిని 2 నుంచి 6 శాతానికి పెంచేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామన్నారు. రాజమహేంద్రవరం గ్రామీణ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్యచౌదరి మాట్లాడుతూ నగరంలో క్రీడామైదానాల అభివృద్ధికి గతంలోనే నగరపాలక సంస్థ ద్వారా ప్రభుత్వానికి ప్రణాళికలు పంపామని వాటిపై మంత్రి సానుకూలంగా స్పందించాలని కోరారు. అమలాపురం ఎంపీ పండుల రవీంద్రబాబు, రాజమహేంద్రవరం నగర ఎమ్మెల్యే ఆకుల సత్యానారాయణ, మేయర్ పంతం రజనీశేషసాయి, కార్పొరేటర్ పితాని లక్ష్మి, రాష్ట్ర బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు టి.నారాయణరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షురాలు కొడాలి తనూజ, కొత్తపల్లి బాలసుబ్రహ్మణ్యం, డాక్టర్ విజయ్‌భాస్కర్, ఆదిరెడ్డి వాసు, పి.రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.



అండర్-13 బాలుర సింగిల్స్ విభాగంలో విన్నర్ పతకాన్ని కర్నూలుకు చెందిన ఎ.నితీష్‌భట్‌కు అందిస్తున్న మంత్రి కొల్లు రవీంద్ర



అండర్-13 బాలుర డబుల్స్ విభాగంలో రన్నర్ పతకాన్ని అందుకున్న కర్నూలుకు చెందిన ఎ.నిథిష్‌భట్, కౌశిక్



అండర్-13 బాలుర డబుల్స్ విభాగంలో విన్నర్ పతకాన్ని అందుకున్న కర్నూలుకు చెందిన మీర్ ఆలీఖాన్ మహీర్, శివారెడ్డి



అండర్-15బాలుర సింగిల్స్ విభాగంలో రన్నర్ పతకాన్ని అందుకున్న కర్నూలుకు చెందిన ఎస్‌కే అర్షద్

రూ.51,72,650 నగదు సీజ్

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే: నంద్యాల ఉప ఎన్నిక నేపథ్యంలో పోలీసు, ఎన్నికల ప్రవర్తనా నియమావళి బృందాలు విస్తృత దాడులు చేస్తున్నాయి. తనిఖీల్లో భాగంగా శుక్రవారం వరకు జిల్లాలో రూ.51,72,650 నగదును సీజ్ చేశారు. 75 మందిపై ప్రొహిబిషన్ కేసులు నమోదు చేశారు. 102 మందిని అరెస్టు చేశారు.

బీడీ కార్మికులకు కనీస వేతనాలు అమలుచేయాలి

కర్నూలు పాతనగరం, న్యూస్‌టుడే: బీడీ కార్మికులకు కనీస వేతనాలు ఇవ్వాలని 2011లో ఇచ్చిన ఉత్తర్వు 41 అమలు చేయాలని సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎంఏ గఫూర్ డిమాండ్ చేశారు. నగరంలో బీడీ కార్మికుల సంఘం అధ్యక్షులు ఇక్బాల్ హుసేన్ అధ్యక్షతన శనివారం జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక వ్యతిరేక విధానాలు అనుసరిస్తున్నాయని, వాటికి వ్యతిరేకంగా పోరాడటానికి కార్మికులు సిద్ధం కావాలన్నారు. బీడీ కార్మికులకు వేతనాలు ఇవ్వడంలో పరిశ్రమ యాజమాన్యాలు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నాయని, కార్మికులకు శాశ్వత ఉపాధి కల్పించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు అజయ్‌కుమార్, బీడీ సంఘం రాష్ట్ర బాధ్యులు చైతన్య, కర్నూలు, కడప, చిత్తూరు జిల్లాల బీడీ సంఘాల నాయకులు పాల్గొని మాట్లాడారు. సెప్టెంబర్ 14 నుంచి 16 వరకు తమిళనాడులో అఖిలభారత బీడీ కార్మికుల సంఘం ఏడో మహాజభలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం సంఘం రాష్ట్ర కమిటీని ఎన్నుకొన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ నగర కార్యదర్శి ఎండీ అంజీబాబు, నగర నాయకులు అబ్దుల్ దేశాయ్, బీడీ కార్మికుల సంఘం నాయకులు రాముడు, మిన్నిల్లా, షెహనాజ్, చాంద్, షమీనా తదితరులు పాల్గొన్నారు.

రేపు ప్రైవేటు పాఠశాలల బంద్

కర్నూలు విద్య, న్యూస్‌టుడే: ప్రైవేటు పాఠశాలల సంఘం జిల్లా అధ్యక్షులు శ్రీనివాసరెడ్డిపై శనివారం ఎస్ఎఫ్ఐ, ఇతర విద్యార్థి సంఘాలు చేసిన భౌతిక దాడికి నిరసనగా సోమవారం జిల్లా వ్యాప్తంగా ప్రైవేటు పాఠశాలల బంద్‌కు పిలుపునిస్తున్నట్లు ఆ పాఠశాలల సంఘం రాష్ట్ర నాయకులు జి.పుల్లయ్య ప్రకటనలో తెలిపారు. దాడికి పాల్పడిన విద్యార్థి నాయకులపై హత్యాయత్నం కేసులు నమోదు చేసి చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండు చేశారు.

శ్రీశైలం

నిత్యావసర వస్తువుల ధరలు (కిలో రూ.లలో)

ఆత్మకూరు పట్టణం: సోనామసూరి బియ్యం 52, జొన్నలు 27, పామాయిల్ 64, వేరుశనగ నూనె 110, చక్కెర, 52, కందిబేడలు 58, తాండూరు బేడలు 70, శనగబేడలు 90, ఉప్మారవ్వ 40, బాంబేరవ్వ 38, మైదాపిండి 32, గోధుమపిండి 28, పప్పులు 90, వేరుశనగ విత్తనాలు 100, బెల్లం 54, కొబ్బెర 160, ధనియాలు 140, చింతపండు 160, వెల్లుల్లి 80, మినప బేడలు 100

విద్యార్థినికి అభినందన

బండి ఆత్మకూరు, న్యూస్‌టుడే: బండి ఆత్మకూరులోని ఆదర్శ పాఠశాలకు చెందిన ఝాన్సీరాణి ట్రిపుల్ ఐటీకి ఎంపికైనట్లు ప్రిన్సిపల్ పీర్‌బాషా తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ పదోతరగతిలో 9.2 జీపీఏ పాయింట్లు సాధించిన ఆ విద్యార్థినికి కడపజిల్లా ఇడుపులపాయలోని ట్రిపుల్ ఐటీలో అవకాశం లభించిందన్నారు. ఈ మేరకు ఆ విద్యార్థినిని ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు అభినందించారు.

కూరగాయల ధరలు

(శనివారం, కిలో రూ.లలో) టమోటా 50, పచ్చిమిర్చి 40, వంకాయ 30, బెండకాయ 40, ఉల్లిగడ్డ 45, క్యారెట్ 40, బీట్‌రూట్ 40, చౌళెకాయ 30, కాలిఫ్లవర్ 50, బీన్స్ 120, బీరకాయ 30, కాకరకాయ 40, నిమ్మకాయలు వంద 180, అల్లం 80, చిక్కుడు 50, ముల్లంగి 50, దొండకాయ 30, బంగాళదుంప 30

మాంసం ధరలు

(కిలో రూ.లలో) కోడిమాంసం 140, తోలుతీసిన కోడి మాంసం 160, పొట్టేలు మాంసం 440, చేపలు 120, కోడిగుడ్లు వంద రూ.410

నగదు, నిఘంటువుల పంపిణీ

కరివేన (ఆత్మకూరు గ్రామీణ) న్యూస్‌టుడే: సొంత ఊరికి కొంతైనా మేలు చేయాలనే సంకల్పంతో ఏటా విద్య, ఆధ్యాత్మిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు విశ్రాంత ఉపాధ్యాయులు శేషఫణి శర్మ అన్నారు. మండల పరిధిలోని కరివేన గ్రామం జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో పదిలో ప్రతిభ చూపిన విద్యార్థులు గీతాలక్ష్మి, లింగేశ్వర్‌లకు శనివారం ప్రోత్సాహక నగదు, ప్రశంసా పత్రాలు అందజేశారు. పాఠశాలలో చదువులో రాణిస్తున్న విద్యార్థులకు రాతపుస్తకాలు, దుస్తులు విద్యా సామగ్రి అందజేశారు. పాఠశాలలో విద్యార్థుల సౌకర్యార్థం మధ్యాహ్న భోజనానికి అవసరమైన ప్లేట్లు అందజేశారు. పదిలో ప్రతిభ చూపి ట్రిపుల్ ఐటీకి ఎంపికైన గీతాలక్ష్మికి రూ.10 వేల నగదు అందజేశారు. పాఠశాల ఆంగ్ల ఉపాధ్యాయుడు సోమశేఖర్ విద్యార్థులకు నిఘంటువులు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పుట్టిన ఊరి రుణం తీర్చుకునేందుకు ఎంతో కొంత సేవ చేయాలనే తలంపుతో కుటుంబ సభ్యులమంతా కలసి సాయి కుటుంబం పేరుతో ప్రతి నెలా కొంత నిధులు జమ చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సుబ్బారెడ్డి, సర్పంచి బోయపల్లి రాణి, నాయకులు సురేష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యార్థుల మేధస్సుకు పదునుపెట్టండి

తిమ్మాపురం (మహానంది), న్యూస్‌టుడే: గ్రామీణ విద్యార్థుల మేధస్సుకు పదునుపెడుతూ శాస్త్రవిద్యా, విజ్ఞానంలో ముందంజే వేయడానికి అధ్యాపకులంతా కృషిచేయాలని పాఠశాల విద్యాకమిటీ ఛైర్మన్ డి.మురళి అన్నారు. మహానంది మండల కేంద్రం యం.తిమ్మాపురంలోని ఆదర్శ పాఠశాలలో శనివారం పాఠశాల విద్యాకమిటీతో పాటు తల్లిదండ్రుల సమావేశాన్ని ప్రధానాచారిణి ఫర్హానాబేగం ఆధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల ఆలోచనలకు పదునుపెట్టాలని, నిరంతర సమగ్ర మూల్యాంకనంలో బోధన, పాఠశాలలోని సమస్యలపై చర్చించారు. శుద్ధజలం ప్లాంటు సక్రమంగా పనిచేయడంలేదని, బాగుచేయించాల్సి ఉందని చెప్పడంతో తల్లిదండ్రులు అక్కడికక్కడే రూ.10 వేల నగదును అందజేశారు. ప్రధానాచారిణి ఫర్హానాబేగం మాట్లాడుతూ వర్షం పడితే నీరు పోయే మార్గం లేక పాఠశాల ఆవరణ బురదమయంగా మారుతోందన్నారు. తెలుగు, హిందీ, ఆంగ్లం, గణితం, సాంఘీకశాస్త్రం, జీవశాస్త్రం వంటి ఏడు సబ్జక్టులపై ప్రాజెక్టు వర్కును చేయిస్తామన్నారు. ఈ సమావేశంలో అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

సీటీఎంకు వ్యతిరేకంగా కార్మికుల ధర్నా

ఆత్మకూరు పట్టణం, న్యూస్‌టుడే: విధి నిర్వహణలో ఏడీసీని బయటకు పంపించటాన్ని నిరసిస్తూ ఆర్టీసీ ఉమ్మడి కార్యాచరణ కమిటీ ఆధ్వర్యంలో మూడో రోజు శనివారం కార్మికులు ఆందోళనలు నిర్వహించారు. ఈ సందర్భంగా జేఏసీ నాయకులు సి.ఎన్.ఆచారి మాట్లాడుతూ ఆర్టీసీ అధికారులు, యాజమాన్యం కార్మికులపై పని భారం పెంచుతున్నారన్నారు. మానసికంగా వేధిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఏడీసీలు ఇద్దరు లేకపోతే కండక్టర్లు సకాలంలో విధుల నుంచి ఇంటికి వెళ్లలేరని పేర్కొన్నారు. ధర్నాలో నాయకులు విజయభాస్కర్‌రెడ్డి, ఎస్.షఫివుల్లా, ఎం.ఎం.బాష, స్వామన్న, శీలయ్య, ముల్లా షఫివుల్లా, రమణ, కార్మికులు పాల్గొన్నారు.



దోమల రాజ్యం.. వ్యాధుల కాలం

★ నేడు ప్రపంచ దోమల నివారణ దినోత్సవం ★ అప్రమత్తతే శ్రీరామరక్ష

★ వానాకాలం.. పొంచివున్న వ్యాధులు ★ ముందు జాగ్రత్తలే మేలంటున్న నిపుణులు

శాస్త్ర విజ్ఞానం ఎంతగా అభివృద్ధి చెందుతున్నా అనేక రకాల రోగాలు మనిషిని అనారోగ్యం బారిన పడేస్తున్నాయి. అపరిశుభ్ర పరిసరాలు, దోమలు, ఈగలు, వాహక జీవులు వ్యాధులను వ్యాప్తి చేస్తున్నాయి. మలేరియా, డెంగీ, టైఫాయిడ్, బోదకాలు, మెదడువాపు వంటి రోగాలు దోమల ద్వారానే వ్యాపిస్తున్నాయి. శాస్త్రవేత్తలు అనేక ప్రాణాంతక వ్యాధులకు మందులు కనిపెట్టారు. రోగాలు వచ్చాక బాధపడే కన్నా వాటి వ్యాప్తిని అరికట్టడంలో అప్రమత్తతే శ్రీరామ రక్ష అని నిపుణులు సూచిస్తున్నారు. చిన్నపాటి ఆరోగ్య జాగ్రత్తలతో ప్రజారోగ్యం పెంపొందించుకోవచ్చు. జూన్ నుంచి అక్టోబరు మధ్య వర్షాల కారణంగా దోమల పెరుగుదల అధికంగా ఉంటుంది. దోమకాటుతో వ్యాధులు విజృంభిస్తాయి. ఆగస్టు 20వ తేదీ ప్రపంచ దోమల నివారణ దినోత్సవం సందర్భంగా 'న్యూస్‌టుడే' ప్రత్యేక కథనం.

-న్యూస్‌టుడే, ఆత్మకూరు గ్రామీణ

దోమలపై దండయాత్ర, ఇతర నివారణ చర్యలు, అవగాహన సదస్సుల కారణంగా ఈ ఏడాది మలేరియా, డెంగీ ప్రభావం తగ్గింది. జిల్లాలో ఈ ఏడాది జనవరి నుంచి ఇప్పటి వరకు డెంగీ 24 కేసులు, మలేరియా 45 కేసులు నమోదైనట్లు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు చెబుతున్నారు. గత ఏడాది మలేరియా 420, డెంగీ 48 కేసులు నమోదైనట్లు తెలిపారు. రెండేళ్లుగా మృతులు లేనట్లు పేర్కొన్నారు.

ఈ సీజన్‌లో వచ్చే అత్యంత జబ్బుల్లో మలేరియా అత్యంత సమస్యాత్మకమైనది. జిల్లాలో ఈ ఏడాది జనవరి నుంచి ఇప్పటిదాకా 45 మలేరియా కేసులు నమోదయ్యాయి. అధికారుల లెక్కల్లో చేరని కేసులు మరిన్ని ఉన్నాయి. ఆడ అనాఫిలస్ దోమ కుట్టడం ద్వారా ప్లాస్మోడియం పరాన్నజీవి ఒకరి నుంచి మరొకరికి వ్యాప్తి చెందుతుంది. ఈ దోమలు మురుగు నీటి కాల్వలు, కుంటు, చెరువులు, పంట కాల్వలు, పొలాల్లో ఎక్కువగా పెరుగుతాయి. . దీన్ని సకాలంలో గుర్తించి సరైన వైద్యం అందించకపోతే కాలేయాన్ని, కిడ్నీలను రక్త కణాలను దెబ్బతీస్తుంది.



★ **లక్షణాలు:** దోమ కుట్టిన 10-14 రోజుల్లో లక్షణాలు కనిపిస్తాయి. చలి వణుకుతో కూడిన జ్వరం, చెమటలు పట్టడం, కొన్నిసార్లు వాంతులు అవుతాయి. రోజు విడిచి రోజు జ్వరం వస్తుంది. తలనొప్పి, వళ్లు నొప్పులు ఉంటాయి. ఇలా ఉంటే రక్త పరీక్షలు చేయించుకోవాలి.

జిల్లాలో ఈ ఏడాది డెంగీ కేసులు 24 నమోదయ్యాయి. ఎడిస్ దోమకాటు ద్వారా ఈ వ్యాధి వ్యాపిస్తుంది. నల్లగా ఉండే ఈ దోమ ఒంటిమీద నల్లని చారలు ఉంటాయి. అందువల్ల దీన్ని టైగర్‌దోమ అంటారు. దీని శరీరంలోకి డెంగీ వైరస్ ప్రవేశించి 7-8 రోజుల తర్వాత దాన్ని మనుషులకు వ్యాపింపజేస్తోంది. పగటి పూట ఎక్కువగా కుడుతుంది. డెంగీ కారక వైరస్ అన్ని ప్రాంతాలకు శరవేగంగా వ్యాపిస్తుంది. దోమతెరలు వాడటం కిటికీలను తలుపులకు జాలీలు బిగించుకోవడం, నీటి తొట్టెలను ప్రతి వారం రోజుల కొకసారి ఖాళీ చేసి మరల నింపుకోవడం, కొబ్బరి బొండాలు, ఖాళీ టైర్లు, ఖాళీ డబ్బాలు, పనికిరాని వస్తువులలో నీరు నిల్వ ఉండకుండా చూడాలి.

★ **లక్షణాలు:** దోమ కుట్టిన 7-8 రోజుల తర్వాత తీవ్రమైన జ్వరం వస్తుంది. కళ్లు కదిలించలేని పరిస్థితి ఉంటుంది. ఎముకల్లోను, కండరాల్లో భరించలేని నొప్పి ఉంటుంది. శరీరంపై పొక్కులు, వస్తాయి. వాంతులు, వికారం, రక్తంతో కూడిన మల విసర్జన, కడుపు నొప్పి ఉంటాయి. రక్తంతో పాటు రక్త కణాల సంఖ్య తగ్గిపోతోంది.

జిల్లాలో ఐదు మండలాలు, ఎనిమిది ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, 37 ఆరోగ్య ఉప కేంద్రాల పరిధిలో 240 మంది బోద వ్యాదిగ్రస్తులున్నట్లు వైద్య ఆరోగ్య శాఖ అధికారులు గుర్తించారు. 2014లో సేకరించిన రక్తనమూనాల్లో కొత్తగా 12 కేసులు గుర్తించారు. ముఖ్యంగా ఆత్మకూరు, కొత్తపల్లి, పాములపాడు, మిడుతూరు, లద్దగిరి, ఉలిందకొండ, పైపాలెం, పాలమర్రి గ్రామాల్లో ఈ బాధితులున్నారు. ఈ వ్యాధి క్యూలెక్స్ దోమకాటు ద్వారా వ్యాపిస్తుంది. దోమ కుట్టిన ఏడాది తర్వాత వ్యాధి లక్షణాలు బయటకు కనిపిస్తాయి. ఈ దోమలు ఇంటి చుట్టూ ఉండే మురుగు నీటిలో, సెప్టిక్ ట్యాంకుల్లో పెరుగుతాయి. ఇవి సాయంత్రం 6 నుంచి ఉదయం 6 గంటల మధ్య కుడతాయి.

మెదడు వాపు పందుల నుంచి మనుషులకు వ్యాపిస్తుంది. పందుల్లో ఈ వైరస్ ఉన్నా వాటికి ఏమీ కాదు. పందులను కుట్టిన దోమలు తిరిగి మనుషులను కుట్టడం ద్వారా వ్యాధి వ్యాపిస్తుంది. మెదడు వాపు చాలా ప్రమాదకరమైన జబ్బు. ఈ సమస్య ముఖ్యంగా పిల్లలకు ప్రాణాంతకరంగా పరిణమించే అవకాశం ఉంది.

రెండు కాళ్లకు సోకింది

-పక్కీరయ్య బాధితుడు



బోదకాలుతో వాపు మొదట్లో ఒక కాలుకు వచ్చింది. ఇప్పుడు రెండు కాళ్లకు సోకింది. ఇంట్లో అమ్మ, అక్క, బావలతో పాటు నాకు సోకింది. బోదకాలుతో బాధపడుతూ కొన్నేళ్ల క్రితం అమ్మ చనిపోయింది. మొదట్లో కూలి పనులు చేసుకుని బతికేవాళ్లం. బోద వల్ల బాధతో కూలి పనులు మానేసి చికెన్ షాపు పెట్టుకుని జీవిస్తున్నా. ప్రభుత్వ అధికారులు మందులు ఇవ్వరు. బాధితులకు వైద్య సేవలు అందట్లేదు. ఫైలేరియా ఉప కేంద్రం ఏర్పాటు చేసి చికిత్సలు అందించాలని ఏళ్లతరబడి కోరుతున్నా పట్టించుకునే వారే లేరు. కొత్త కేసులపై సర్వే కాని, రక్త నమూనాల సేకరణకాని చేయట్లేదు.

ఇలాంటి జబ్బు సోకకూడదు

-వెంకటసుబ్బయ్య, కరివేన బాధితుడు



పగవారికి కూడా ఇలాంటి జబ్బులు సోకకూడదు. నాతో పాటు గ్రామంలో చాలా మందికి ఈ జబ్బు సోకింది. అంతా పనులపై ఆధారపడి జీవించే వాళ్లమే. దాదాపు 40 ఏళ్ల క్రితం ఈ వ్యాధి సోకింది. కాళ్లు వాచి పుండ్లు ఏర్పడి చీము కారుతోంది. ఒళ్లంతా ఒకటే నొప్పులు. పనులకు వెళ్లాలంటే ఇబ్బంది. ముందు జ్వరం వచ్చి తర్వాత నొప్పులు మొదలౌతాయి. మొదట్లో బోదకాలును నిర్లక్ష్యం చేశాను. వ్యాధితో బాధపడుతూ గ్రామంలో ఐదారు మంది చనిపోయారు. 2011లో ఒకసారి, 2014లో ఒకసారి మాత్రలు ఇచ్చారు. తర్వాత మందుల్లేవంటున్నారు. నివారణ చర్యలు చేపట్టాలి.

వృద్ధురాలికి వైద్య సాయం

సున్నిపెంట సర్కిల్, న్యూస్‌టుడే: గత కొన్నేళ్లుగా స్థానికంగా భిక్షాటన చేసుకొని జీవిస్తున్న అవ్వ ఆశాభాయి మూడురోజులుగా అనారోగ్యం పాలైంది. వాంతులు, విరేచనాలతో బాధపడుతోంది. శనివారం అక్కమ్మ లాడ్జి వద్ద ఆమె మూలుగుతూ లేవలేని స్థితిలో ఉండడాన్ని ఆ ప్రాంతీయుడు గమనించి స్పందించారు. వెంటనే ఆమెను ఎత్తుకొని సున్నిపెంట ఆసుపత్రికి తీసుకొచ్చారు. ఆమె అప్పటికే బాగా నీరసించి ఉండడంతో వైద్యులు సత్వరం స్పందించారు. తగు చికిత్స అందించారు. ప్రస్తుతం ఆమె కోలుకొంటోందని వైద్యులు తెలిపారు. సకాలంలో స్పందించి తీసుకొచ్చిన పేరు చెప్పడానికి ఇష్టపడని ఆ వ్యక్తిని వైద్యులు అభినందించారు.



ఉపాధి పథకంలో భూముల అభివృద్ధి

సున్నిపెంట సర్కిల్, న్యూస్‌టుడే: చెంచులకు ఇచ్చిన భూములను ఉపాధి హామీ పథకంలో చేర్చి అభివృద్ధి చేయిస్తామని ఐటీడీఏ పీవో జె.వి.మురళి తెలిపారు. శనివారం ఆయన ఆ భూములను పరిశీలించారు. అటవీ హక్కుల చట్టం కింద శ్రీశైలంలోని మేకల బండలో చెంచులకు మల్లమ్మ కన్నీరు సమీపంలో 41 ఎకరాల భూమిని ఇచ్చారు. అయితే ఆ భూములు వ్యవసాయ యోగ్యంగా లేవు. దీన్ని గుర్తించిన పీవో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం కింద వాటిని అభివృద్ధి చేసేందుకు నిర్ణయించారు.



భూములను పరిశీలించిన పీవో మురళి

శ్రీశైలం

గురుకుల విద్యార్థుల సంక్షేమానికి చర్యలు

సున్నిపెంట సర్కిల్, న్యూస్‌టుడే: గురుకుల విద్యార్థుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని మంజునాథ కమీషన్ ముఖ్య సభ్యుడు ఎ.కృష్ణమోహన్ తెలిపారు. శనివారం స్థానిక వెనుకబడిన తరగతుల గురుకుల పాఠశాలను ఆయన పరిశీలించారు. ముందుగా ఆ ఆవరణలో మొక్కలు నాటారు. అపై విద్యార్థులతో మాట్లాడారు. ప్రతి ఒక్కరూ వ్యక్తిగత శుభ్రత పాటించాలని కోరారు. ప్రిన్సిపల్ జోహార్, ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

24 గంటల అత్యవసర వైద్య సేవలకు 108కు ఫోన్ చేయండి

తెరపై ఈనాడు

లక్ష్మిరంగా: నేనే రాజు నేనే మంత్రి, **రంగమహల్:** జయ జానకి నాయక, **షిర్డీ సాయి:** ఆనందో బ్రహ్మ

చిత్రం.. జ్ఞాపకాలు పదిలం

వెలుగోడు, న్యూస్‌టుడే: చిత్రంతో జ్ఞాపకాలు పదిలంగా ఉంటాయని ఛాయాచిత్రకులు అన్నారు. శనివారం ప్రపంచ ఛాయాచిత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక తెలుగుగంగ అతిథి గృహంలో మండల ఛాయాచిత్రకారులంతా వేడుకలు చేసుకొన్నారు. ముందుగా కేక్ కట్‌చేసి ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అనంతరం ఆ సంఘం నాయకులు రామలింగం, మల్లికార్జున, వెంకట్, రహిమాన్‌లు మాట్లాడుతూ జీఎస్టీ భారం మోపడం పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. కేంద్రప్రభుత్వం ఈ విషయమై పునరాలోచించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో బాషా, శ్రీను, మద్దిలేటి, చాంద్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

వరిపంటకు ఎర్రతెగులు



బొల్లవరంలో వరిలో తెగుళ్లను పరిశీలిస్తున్న మండల వ్యవసాయాధికారి సుబ్బారెడ్డి

బొల్లవరం (మహానంది), న్యూస్‌టుడే: ఎర్రతెగులు ఆశించిన వరిపంటలను శాస్త్రవేత్తలు పరిశీలించి తగు నివారణోపాయాలను సూచించాలని రైతులు కోరుతున్నారు. శనివారం మహానంది మండలంలోని ఉల్లిగడ్డల బొల్లవరం గ్రామ రైతులు తురగ నాగేశ్వరావు, దస్తగిరితో పాటు పలువురు సాగు చేస్తున్న భూముల్లోని వరిపంట ఎర్రబారింది. ఈ విషయాన్ని తెలుసుకున్న మండల వ్యవసాయాధికారి సుబ్బారెడ్డి శనివారం పరిశీలించారు. ముదురునాట్లు వేసిన వరిపంటలకు ఎర్రతెగులు గాలివల్ల ఆశించినట్లు చెప్పారు. నివారణ చర్యలు సూచించారు.

పత్తిలో గులాబిరంగు పురుగు.. అప్రమత్తంగా ఉండాలి

పిన్నాపురం (ఆత్మకూరు గ్రామీణ): పత్తి పంటను గులాబిరంగు పురుగు ఆశించకుండా జాగ్రత్తలు పాటించాలని మండల వ్యవసాయాధికారిణి హేమలత అన్నారు. మండల పరిధిలోని పిన్నాపురం గ్రామంలో శనివారం పత్తి రైతులకు ఎర్రగులాబి పురుగు నివారణ చర్యలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పొలంలో 50 పువ్వులను గమనించినప్పుడు వాటిలో 5 గుడ్డిపూలు ఉన్నా, ఒక మొక్కకు ఒక కాయచొప్పున 20 కాయలు సేకరించినప్పుడు 2 గొంగళి పురుగులు గమనించినా తగు చర్యలు అవసరమన్నారు. బి.టి. పత్తి విత్తేటప్పుడు, 5 వరుసలలో నాన్ బి.టి. పత్తి విత్తనాలను విధిగా విత్తుకోవాలన్నారు. రైతులు సమగ్ర యాజమాన్య పద్ధతులు పాటించాలన్నారు. రెండు మూడేళ్ల కోసారి పంటమార్పిడి, తక్కువ కాల పరిమితి గల రకాలను ఎంపిక చేసుకుని సకాలంలో విత్తుకోవటం ద్వారా గులాబి పురుగు ఉధృతిని చాలా వరకు తగ్గించవచ్చన్నారు. పత్తి విత్తిన 45 రోజుల నుంచి గులాబి పురుగు ఉనికిని గుర్తించడానికి ఎకరానికి 4 నుండి 8 లింగాకర్షక బుట్టలను అమర్చాలన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

సామాజిక అడవులను పెంచుదాం



జీసీపాలెం ప్రభుత్వ పాఠశాలలో మొక్క నాటుతూ..

జీసీపాలెం (బండి ఆత్మకూరు), న్యూస్‌టుడే: సామాజిక అడవులను పెంచడానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని అటవీ క్షేత్రాధికారి ప్రవీణ్‌కుమార్ అన్నారు. శనివారం జీసీపాలెం గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల, పంచాయతీ కార్యాలయ ఆవరణలో వనం.. మనం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ ఇంటి పరిసరాల్లో, ఖాళీ స్థలాల్లో, పొలాల గట్ల వెంట మొక్కలు నాటి పెంచాలన్నారు. అడవులు శాతాన్ని పెంచడానికి ప్రభుత్వం వనం.. మనం కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు అడవుల వల్ల కలిగే ప్రయోజనాలను వివరిస్తూ మొక్కలను నాటే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో అటవీ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

గాజులపల్లె (మహానంది): ప్రకృతి పరిరక్షణకు మొక్కలను పెంచాలని ఎఫ్ఆర్వో టీవైఎన్ గౌడు అన్నారు. మహానంది మండలం గాజులపల్లె గ్రామంలోని క్రీస్తు జ్యోతి పాఠశాల ఆవరణలో శనివారం 'వనం-మనం' కార్యక్రమంలో భాగంగా ప్రదర్శన చేశారు. అపై మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటింటా మొక్కను నాటితే ఊరంతా వనంగా మారుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానాచార్యులు పీఎం మ్యాథ్యు, ఎఫ్‌బీఓలు శ్రీనివాసులు, రామారావు తదితరులు పాల్గొన్నారు.

గణపతి మండపాలకు అనుమతి తప్పనిసరి

శ్రీశైలం, న్యూస్‌టుడే: వినాయక చవితిని పురస్కరించుకొని శ్రీశైల మహాక్షేత్రంలో మండపాలను ఏర్పాటు చేసే కమిటీ సభ్యులు తప్పనిసరిగా పోలీస్‌ల అనుమతి తీసుకోవాలని సీఐ శ్రీనివాసమూర్తి తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ వినాయక విగ్రహాలను నెలకొల్పే సభ్యులు మీ సేవలో వివరాలను నమోదు చేయించుకొని ఆ వివరాలు పోలీస్‌స్టేషన్‌లో ఇవ్వాలన్నారు. అనుమతి తీసుకోకుండా మండపాలను ఏర్పాటుచేయకూడదని స్పష్టం చేశారు.



బురదమయంగా ఉన్న ఓంకారం రహదారి

పుణ్యక్షేత్రం.. రహదారి అధ్వానం

బండి ఆత్మకూరు, న్యూస్‌టుడే: బండి ఆత్మకూరు నుంచి ఓంకార పుణ్యక్షేత్రం వెళ్లే రహదారి ఇది. గోతులు ఏర్పడి అధ్వానంగా మారింది. వర్షం పడిందంటే.. ఈ దారిలో రాకపోకలు నరకప్రాయంగా ఉంటాయి. ఇది బీటీ రోడ్డు. అయితే సంబంధిత గుత్తేదారు కొంతమేర మాత్రమే పనులు చేశారు. ఆ తరువాత ఏ కారణం చేతనో తప్పుకొన్నారు. దీంతో ఆ రహదారి పనులు అసంపూర్తిగా నిలిచిపోయాయి. సంబంధిత అధికారులైనా బీటీ రోడ్డు వేయించి భక్తులకు, ఆ ప్రాంతీయుల రాకపోకలకు ఇబ్బంది లేకుండా చూడాలని కోరుతున్నారు.

ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

వెలుగోడు, న్యూస్‌టుడే: విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని డ్వామా ఏపీడీ నాగేశ్వరావు అన్నారు. శనివారం స్థానిక జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల ఆవరణలో పూర్వ విద్యార్థుల సంఘం (ఓసా) ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పదిలో ప్రతిభ చాటిన విద్యార్థులను సెంట్రల్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ రామసుందరమూర్తి తమ తల్లిదండ్రుల జ్ఞాపకార్థం రజత పతకాలతో సన్మానించారు. ప్రభుత్వ పాఠశాలల్లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులు ఒక్కొక్కరికి రూ.5 వేల చొప్పున చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో మండల విద్యాధికారి బ్రహ్మంనాయక్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు లింగన్న, స్టార్ యూత్ అసోసియేషన్ హసన్, ఓసా నేతలు రామలింగారెడ్డి, మగ్బుల్‌బాషా, నసురుల్లాఖాన్, సుల్తాన్, జయరామిరెడ్డి, నారాయణ తదితరులు పాల్గొన్నారు.



చెక్కును అందజేస్తున్న ఓసా నేతలు, అతిథులు

కర్షక నేస్తం.. తానే సమస్తం



దర్పణం

వ్యవసాయ జూదంలో ఆరుగాలం శ్రమించే అన్నదాతకు ఎన్నో సమస్యలు. ఏటా వర్షాబావ పరిస్థితుల కారణంగా రైతన్నలు అప్పుల ఊబిలోకి కూరుకు పోతున్నారు. మండల పరిధిలోని కరివేన గ్రామానికి చెందిన ఏసన్న తన నేస్తాలైన వృషభాలను అమ్మేందుకు సిద్ధమయ్యారు. శనివారం పొలంలో పనిచేసేందుకు ఎద్దులతో వెళ్లారు. ఎద్దులు కొనేందుకు వచ్చిన రైతులు పొలం వద్ద రెండు ఎద్దుల్లో ఒక దాన్ని మాత్రమే రూ. 45 వేలకు కొన్నారు. మిగిలిన ఎద్దును బండికి కట్టి మరో వైపు తాను బండి లాగుతూ రైతు ఇంటికి వెళ్లారు. **-న్యూస్‌టుడే, ఆత్మకూరు గ్రామీణ**

విద్యార్థుల ఆనంద విహారం

పచ్చర్ల/గాజులపల్లె (మహానంది), న్యూస్‌టుడే: పచ్చర్ల ఎకో టూరిజంలో శనివారం విద్యార్థి లోకం ఆనంద విహారం చేసి మురిసిపోయింది. మహానంది మండలం గాజులపల్లెలోని ప్రయివేటు పాఠశాలకు చెందిన విద్యార్థులు వాహనాల్లో వెళ్లి ఎకో టూరిజంలో సందడి చేశారు. అక్కడి వసతులు, పర్యావరణ పరిరక్షణ, వసతులు, అధునాతన విడిది గదులు, క్రీడా వస్తువులు, పరికరాలు, గుర్రం సవారి, ప్రత్యేక వాహనంలో జంగిల్ సఫారీ వంటి వాటిపై అటవీ సిబ్బంది వారికి అవగాహన కల్పించారు.



పచ్చర్లలోని ఎకో టూరిజంలో విద్యార్థులు

EENADU THE Ee WAY CLASSIFIEDS

REAL ESTATE

3 Bedroom కర్నూలు NR పేటలో మైకో కంపెనీ లైనులో శ్రీసాయి నివాస్ నందు 4th & 5th ఫ్లోర్ నందు ట్రిబుల్ బెడ్‌రూం ఫ్లాట్ అన్నిరకాల వసతులతో అమ్మకమునకు కలదు. Ph: 78937 34889, 86390 96209.

HOUSE FOR SALE

కర్నూలు to నంద్యాల రోడ్డుకు 2.75 సెంట్లలో తక్కువ రేటులో ఇండిపెండెంట్ హౌస్ కట్టించి ఇవ్వబడును. ఓపెన్ ప్లాటు కలవు. సంప్రః 96669 91844, 94900 12607.

కర్నూలు కొత్తబస్టాండ్ నుండి 2 KM దూరంలో కోడుమూరు రోడ్డుకు ఆనుకొని 4 సెంట్లలో తక్కువ రేటులో ఇండిపెండెంట్ హౌస్ కట్టించి ఇవ్వబడును. ఓపెన్ ప్లాటు కలవు. సంప్రః 96669 91844, 94900 12607.

అన్ని వసతులతో ఇండిపెండెంట్ హౌసెస్, బాలాజి హ్యాపి హోమ్స్ 2 BHK డీలక్స్ హౌసెస్. రిలయన్స్ మార్ట్ వెనుక, బళ్లారి చౌరస్తా, కర్నూలు. శ్రీ బాలాజి బిల్డర్స్, 94402 20855, 90322 36086.

బాలాజినగర్‌లో శ్రీనివాస్ కాలనీ నందు H.No. 3-87/90 ఉత్తరం & తూర్పు దిక్కుగల బిల్డింగ్ సైజు 60 x 20 గ్రౌండ్ ఫ్లోర్ & 1st ఫ్లోర్ అమ్మకమునకు కలదు. Ph: 95027 66700, 83746 35326.

FLAT FOR SALE

KNL Near Nandyal Checkpost 3 BHK Deluxe Flats with wood works, car parking with all aminities. Total 2nd Floor, 6th Flat's, Opp. Good Shephered School, MS9 Sravani Heights. 99892 42603, 97013 34428.

శ్రీసాయిబాబా అపార్ట్‌మెంట్స్ కేవలం 7 లక్షలకే & 8.5 లక్షలకే సింగిల్ బెడ్‌రూమ్ Flats. కమ్మ సంఘం ఫంక్షన్ హాల్ వెనుక, నందికొట్కూరు రోడ్డు, కర్నూలు. లోన్ సౌకర్యం. ✆ 93934 84865.

SHOP FOR SALE

Birla Compound Shop No: 26, G floor and Plot for sale. Laxmi Nagar, Near Trinity Church. Cont: 94400 92882, 98497 17847.

LEASE / RENT

బళ్లారి చౌరస్తా, దుర్గ హోటల్ ప్రక్కన, చాలాపెద్ద బిల్డింగ్ 4 ఫ్లోర్స్‌లు, 20 వేలు sq, 32 లాడ్జి రూములు లీజ్‌కు ఇవ్వబడును. హాస్పిటల్, విద్యా సంస్థలు, హాస్టల్స్‌కు, గ్రౌండ్ ఫ్లోర్స్ బ్యాంకులకు అనుకూలం. సంప్రః 94402 93353, 94405 92252.

LEASE/ RENT



కర్నూలు వెంకటరమణ కాలనీ, ఆయుష్మాన్ హాస్పిటల్ ప్రక్కన కమర్షియల్ Space 5,125 sft Each ఫ్లోర్ Lease/ Rent కు కలదు. బ్యాంకులకు, ఆఫీసులకు, ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్‌లకు.
సంప్రః 85008 10099, 80992 12222

TOLET

COMMERCIAL

బళ్లారి చౌరస్తా, దుర్గ హోటల్ ప్రక్కన, గ్రౌండ ఫ్లోర్స్ 2500 sq, సూపర్‌మార్కెట్, షోరూంలకు, బ్యాంకులకు, లాడ్జిలకు అనుకూలం. సంప్రః 94405 92252, 98499 90350.

BUSINESS SERVICES

BUSINESS OFFER

Learn & Earn in Commodity, Stocks, Forx Trading with Low Brokerage Charges with Free online Technical Analysis Training. Ph: 97038 88872, www.mydemat.com

పేపర్ ప్లేట్, పేపర్‌గ్లాస్, మిషన్స్ ద్వారా నెలకు 30,000 సంపాదించే అవకాశం. తాయారయిన వస్తువును మేమే కొంటాం. కోర్టుద్వారా ఎగ్రిమెంట్ చేయబడును. ✆ 99511 33331, భీమవరం.

EDUCATION

COACHING CENTRES

ఆర్మీలో ఉద్యోగాలు: సోల్జర్ ట్రేడ్‌మెన్, నర్సింగ్ అసిస్టెంట్, క్లర్క్ ఉద్యోగాలు కలవు. అర్హత: 10th/ఇంటర్, వయస్సు: 18-23, ఎత్తు: 165-168. హాస్టల్ + జిమ్. స్టార్ కోచింగ్ సెంటర్, నంద్యాల. సెల్: 87908 44959.

DISTANCE EDUCATION

Open 10th, ఒకే సం॥లోనే ఇంటర్, ఎలాంటి విద్యార్హత లేకున్నా Open Degree/ P.G. సంప్రః 9010016464, 7396901351.

JOBS

Wanted Lady Receptionist Qlf: Degree, good English knowledge, Sirisha Hospital, 3rd Lane, Beside Apollo Hospital, N.R.Peta, KNL.

KGR డెవలపర్స్‌లో పనిచేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. జీతం: 10,000/- నుండి 15,000/-లు మరియు ఇన్సెంటివ్స్ కలవు. Cell: 93918 50683, కొత్తబస్టాండు దగ్గర, కర్నూలు.

ఉచిత సమాజసేవ చేయుటకు ప్రతిభవంతులైన, విద్యావంతులు కావలెయును. నవ సమాజమును నిర్మించుదాం రాండీ! Near శంకర్ స్వీట్స్, One Town, కర్నూలు. 83410 31895.

కర్నూలు చందన బ్రదర్స్ షాపింగ్ మాల్‌లో పనిచేయుటకు సేల్స్ బాయ్స్, సేల్స్ గర్ల్స్, ఎలక్ట్రిషియన్ మరియు లేడీ రిసెప్షనిస్ట్ కావలెను. సం॥ 99633 88805.

కపిల్‌చిట్స్ హైదరాబాద్ ప్రై లిమిటెడ్ కర్నూల్ లీగల్ సెల్, కర్నూల్, ఆదోని, నంద్యాలలో పనిచేయుటకు కలెక్షన్ మేనేజర్స్, అసిస్టెంట్స్ కావలెను. అనుభవమున్నవారికి ప్రాధాన్యత. ఇంటర్వ్యూ తేది: 21/8/17 ✆ 7660010099/ 8466999197

T.J.మాల్ నందు ప్రారంభించిన గార్మెంట్స్ ఫ్యాక్టరీ నందు పనిచేయుటకు లేడీ టైలర్స్, జెంట్స్ టైలర్స్, కటింగ్ మాస్టరు, హెల్పర్లు కావలెను. ✆ 99515 97247, 82476 17139.

నంద్యాల టెక్స్‌టైల్స్ షోరూము నందు పనిచేయుటకు సేల్స్ బాయ్స్, సేల్స్ గర్ల్స్ కావలెను. బాలాజి కాంప్లెక్స్, సంప్రదించండి. ✆ 94405 51837, 80748 36298.

మెడికల్ షాపునందు పనిచేయుటకు క్యాషియర్ గర్ల్స్ కావలెను. అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత. ఆకర్షణీయమైన జీతం. ESSAR Medical Central Plaza, KNL. 92477 34567.

కర్నూలులో నూతనముగా ప్రారంభం కానున్న లేడీస్ రెడీమేడ్ షోరూం నందు ఉత్సాహవంతులైన సేల్స్‌మెన్స్, హెల్పర్లు కావలెను. సంప్రః 91601 72365, 81218 78129.

AGRIBUSINESS

POULTRY

Poultry కోళ్ళలో వచ్చే C.R.D. వ్యాధికి 3-5 రోజులలో ఆయుర్వేద నివారణ. హోమ్ డెలివరి, డా॥ శర్మ, గోమాత ఆర్గనిక్స్, వైజాగ్. 8978494227 / 7306219696.

MUSHROOMS

ఫ్రెష్ పుట్టగొడుగుల డీలర్‌షిప్. మష్రూమ్స్ పెంపకం ద్వారా రోజూ ఇంట్లో పనిచేస్తూ 10 వేలు ఆపై ఆదాయం. శిక్షణ ఇచ్చి మష్రూమ్స్ కొంటాం. విత్తనాలు లభించును. ✆ 9966158007.

AUTOMOTIVE

VEHICLES FOR SALE

INDUS IND Bank Ltd. Hypothecation Vehicle for sale through Open Auction at Narashima Stock Yard, RTC Colony, Kurnool on 22-08-2017 at 9.30 A.M. Ape City Passenger Diesel AP21 TB 2901 - 2016, Baja RE 445 Compact Diesel AP21 TB 1254 - 2017, Bajaj RE optima Diesel AP21 TZ 7822 - 2016, Bajaj RE Optima Diesel AP21 TY 9657 - 2015, AP21 TX 9623 - 2015, Piaggio Ape AR Diesel, AP21 TZ 8732 - 2016, AP21 TA 2874 - 2016, Mahindra Alfa Dx. Passenger Diesel AP21 TB 0443 - 2016, AP21 TZ 8099 - 2016. Contact No. 99594 60083.

BUSINESS SERVICES

GST సువిధ కేంద్రాలు భారత ప్రభుత్వంచే ఏర్పాటు చేయుటకు బిజినెస్ ప్రొవైడర్లు కావలెను. ఔత్సాహిక వ్యాపారులకు మరియు నిరుద్యోగ యువతకు సువర్ణ అవకాశం. సంప్రః 80997 71511, 94941 94102.

WANTED DEALERS/AGENTS

తక్కువ పెట్టుబడితో టీ ప్యాకెట్లు అమ్మడం ద్వారా ఎక్కువ లాభం ఆర్జించండి. MSK Tea Co. 33B, Tvakoilst, Thiruvanmiyvr, Chennai-41, Near RTO Park. 09840072722/ 09003020592

అల్కలైన్ వాటర్ ప్యూరిఫైడ్ డిస్ట్రిబ్యూటర్స్ AP లో కావలెను. జిల్లా స్థాయి డిస్ట్రిబ్యూటర్స్ ఎంపిక ఈ నెల 20న విజయవాడలో జరుగును. ఆసక్తి కల్గిన వారు సంప్రః 7331125333

BUSINESS OFFER

Setup your Own Soft Skills Franchise with Min Investment & Earn Regular Income. perfectsoftskills.in ✆ 8639637042/ 9848741400

Goodnews For Internet Users Learn Affiliate & Youtube Earn 30K (PM) WWW.w3cashflow.com ✆ 9966322278/ 8374601125.

కార్తికేయ ఏజెన్సీస్. ప్లాస్టిక్ వస్తువులు తయారయ్యే హ్యాండ్ మౌల్డింగ్ & హైడ్రాలిక్ మిషన్లు కలవు. ముడిసరుకు ఇస్తాం, తయారైనవి మేమే కొంటాం. Rjy, ✆ 99492 36236.

నెలకు రూ.20 వేలు పైగా ఆదాయం. ప్లాస్టిక్ వస్తువులు తయారుచేయు మెషిన్లు అమ్మకం. ముడిసరుకు ఇచ్చి తయారైన సరుకు కొంటాం. సంప్రః రేవతి: ✆ 91339 39826 & 91339 44326.

కంచి, ఆరణి, ఉప్పాడ, ఇక్కత్, గద్వాల్, కలకత్తా వర్క్స్, నైటిస్, పెట్టికోట్స్, లెగ్గిన్స్, చున్నీస్, రేమండ్స్, లెనిన్స్, e.t.c. మ్యాన్‌ఫ్యాక్చరింగ్ కాస్ట్‌కు. మహంకాళి టెంపుల్ Sec-Bad. ✆ 8498900930

అనంతపురంలో రన్నింగ్‌లో ఉన్న స్కూల్ కొరకు పార్ట్‌నర్స్ కావలెను ఖచ్చితమైన ఆదాయం, సురక్షితం సంప్రదించండి Ph: 7799600099

రూ 25,000 పెట్టుబడితో మంచి సంపాదన గల ప్ర॥ కొరియర్ కంపెనీని మీఏరియాలో నడుపుటకు ఫ్రాంఛైజీకి ఆహ్వానం. HYD ✆ 7416910457, www.kitecouriers.in

"లాభదాయక పరిశ్రమలు" అనే పుస్తకంలో డిమాండ్ ఉన్న వందకు పైగా సరికొత్త పరిశ్రమల వివరాలు కావలసిన అనుమతులు, బ్యాంక్‌లోన్ పొందే విధానం, ప్రభుత్వ సబ్సిడిలు, ముద్రయోజన ధర: 299 ✆ 9908703866

మోను క్యాండిల్స్ నంద్యాల చెక్‌పోస్టు, కర్నూలు. ఇంట్లోనే ఉండి మైనపు వత్తులు తయారు చేసి రోజుకు 400-800 వరకు సంపాదించే అవకాశం అచ్చు, మైనం సప్లై చేయబడును. అగ్రిమెంట్ కలదు. ✆ 90595 81265.

EDUCATION

మా వద్ద అన్ని రకముల స్కూల్ యూనిఫార్మ్స్ హోల్‌సేల్ రేట్లకే లభించును. డోర్ డెలివరి మా ప్రత్యేకత. సంప్రః స్వాతి శిల్క్‌హౌస్, నెహ్రూరోడ్, కర్నూలు ✆ 81218 62725, 98498 46562.

SPOKEN ENGLISH

ఈజీ టెక్నిక్స్‌తో తక్కువ సమయంలో తక్కువ ఫీజుతో ఖచ్చితంగా Eng. మాట్లాడండి. స్పోకెన్ స్కిల్స్, Comm. స్కిల్స్, ESZE'S స్పోకెన్ ఇంగ్లీష్ Since 1992, కర్నూలు. 92469 21249.

COACHING CENTRES

25 సం॥ అనుభవంగల అధ్యాపకులచే నవోదయ/ సైనిక్ స్కూల్/ గురుకుల కోచింగ్. సిద్ధార్థ స్కూల్, నరసింహారెడ్డి నగర్, కర్నూలు. 96037 35935, 98855 77742.

HOME TUTIONS

Home Tuitions for Intermediate Physics/ Chemistry (NEET/ IIT/ EAM-CET/IPE, 15 years Exp. Faculty. 94917 26879, 80746 15469.

లేడీ టీచర్ కావలెను. 3rd Class అబ్బాయికి All Subjects చెప్పుటకు Home Teacher కావలెను. సంప్రః కర్నూలు, 90302 08080.

PERSONAL MESSAGE

CHANGE OF NAME

I, The Mohammed Rizwana W/o. Maniar Ejaz Ahmed (New Name) Previously called Raham Rizwana (Old Name) Occu: House Wife, Add: H.No. 22/49, Bandimetta, Kurnool, Kurnool (Dist). A.P.

I, The Maniar Ejaz Ahmed S/o. M.A.Kalam (New Name) Previously called Ejaz Ahmed (Old Name) Occu: Business, Add: H.No.22/49, Bandimetta, Kurnool, Kurnool Dist. A.P.

PROFESSIONAL SERVIES

ASTROLOGY

ఉచితం లక్కీస్టోన్ - పేరులో స్పెల్లింగ్ కరెక్షన్, సరిచేసిన పేరు DTP ప్రింట్, 19 అదృష్టఅంశాలతో సక్సెస్ సాధించగలరు. ఫీజు: 500. పోస్ట్‌మ్యాన్‌కు చెల్లించి తీసుకోండి. ✆ 9700938014

ప్రముఖ జ్యోతిష్యులు గుంటూరు శర్మ గారిచే ఉద్యోగ, వివాహ, సంతాన, ఆర్థిక సమస్యలకు మీ ఇంటివద్దే పరిష్కారం. సమస్య ఉన్నవారికే మాత్రమే. సంప్రః 96188 53326.

శ్రీ వైధీశ్వరన్ కోవిల్ నాడీ జ్యోతిష్యాలయం. మీ బొటనవేలి గుర్తును బట్టి, పుట్టిన తేదీ ఆధారంగా మీయొక్క భవిష్యత్తు చెప్పి పరిష్కారం చెప్పబడును. పాతబస్టాండు, కర్నూలు. 95028 85773, 73065 55033.

మిగతా క్లాసిఫైడ్స్ 7వ పేజీలో

HEALTH CARE — A Special Feature on ఆరోగ్యమే మహాభాగ్యం



డా॥ కె.చంద్రమౌళీరెడ్డి, M.D.GEN, MED, IDCCM. జనరల్ ఫిజిషియన్ & ఫెలో ఇన్ క్రిటికల్ కేర్ మెడిసిన్ ఉ॥ 10-00 AM to 2-00 PM కు, సా॥ 5-00 PM to 9 PM సంప్రః శ్రీ సాయిచంద్ర క్లినిక్, గాయత్రి ఎస్టేట్, కర్నూలు. 88970 87874, 230794.

DENTAL

CHILDREN & SKIN SPECIALIST

డా॥ N.శ్రీనివాసులురెడ్డి, M.D., DCH చిన్నపిల్లల & చర్మవ్యాధుల స్పెషలిస్ట్, చందమామ క్లినిక్, Opp: బాలాజీ నర్సింగ్ హోమ్, N.R.Peta, కర్నూలు. ఫోన్: 08518 225031, సెల్: 98491 46647.

AYURVEDIC

యోగఋషి బాబారాందేవ్ ఆశీర్వాదంతో అన్ని రకాల వ్యాధులకు ఆయుర్వే చికిత్స అందించబడును. డాక్టర్ కన్సల్టేషన్ ఉచితం. సంప్రః పతాంజలి చికిత్సాలయం, పాత కంట్రోల్‌రూమ్ దగ్గర, కోట్లసర్కిల్, హర్యాన జిలేబి సెంటర్‌పైన, కర్నూలు. 98856 22516, 226641.

Dr. G.అమర్‌నాథ్, M.D., సమాటిక, చర్మవ్యాదులు, పైల్స్, సోరియాసిస్ మొ॥ వ్యాధులకు శ్రీ వెంకటసాయి ఆయుర్వేదిక్ & పంచకర్మ హాస్పిటల్, V.R.కాలనీ, కర్నూలు. 94408 50025.

ACUPUNCTURE

డా॥ సయ్యద్ సర్వరాజ్, MD (ACU), BPT DAMS అన్ని కీళ్లనొప్పులు, ఆస్తమా, తలనొప్పి, గ్యాస్ ప్రాబ్లమ్ మొ॥ వ్యాధులకు చికిత్స.opp: రైల్వే స్టేషన్, మసీదు, N.R.నగర్, True Care హెల్త్ క్లినిక్, కర్నూలు. ✆ 99666 47847.

WEIGHT LOSS CENTERS

ఆకృతి స్లిమింగ్ & కాస్మొటిక్ క్లినిక్. నాన్ సర్జికల్ లైపో సెక్షన్ ద్వారా హెల్తీ వెయిట్‌లాస్, స్కిన్, హెయిర్, బాడీ థెరపి టమ్మి, టక్ మరియు ఫిజియోథెరపి సౌకర్యం, ప్రకాష్‌నగర్, కర్నూలు. ✆ 73060 60622/11.

ORTHOPEDIC

డా॥ M.రాజేష్‌కుమార్, MS, Ortho ఫెల్లోషిప్ ఇన్ జాయింట్ రీప్లేస్‌మెంట్ సర్జరీ (సన్‌షైన్ హాస్పిటల్స్ Hyd) విజయ డయాగ్నోస్టిక్స్ దగ్గర, గాయత్రి ఎస్టేట్స్, కర్నూలు. E.H.S కేసులకు చికిత్స. Cont: 99492 47168.

NUERO

డా॥ హరి న్యూరోమైండ్ క్లినిక్, మానసిక ఒత్తిడి, దిగులు, భయం, అనుమానం, మద్యపానం మానుటకు మొ॥నవి. డా॥ హరిప్రసాద్ (10 AM-3 PM) డా॥ S.జీవన (6 PM-9 PM) బుధవారపేట, కర్నూలు. ✆ 88860 77788.

HOMEOPATHY

డా॥ శ్రీనివాసులు, M.D., ఆస్తమా, అలర్జీ, పైల్స్, ఫిస్టులా, స్పాండిలైటిస్, మైగ్రేన్, కిడ్నీ స్టోన్స్, సెక్స్ సమస్యలు. జన్యాస్ హోమియో కేర్, నంద్యాల రోడ్డు, కర్నూలు. 99892 46569.

EYE

కంప్యూటర్‌తో కంటి చికిత్స డా॥ పి.వెంకటేశ్వర్లు, M.S., ప్రభుత్వ కంటి వైద్యులు ఇంటి దగ్గర, బిర్లా గుడి, లక్ష్మినగర్ 4 to 6 వరకు & నవజ్యోతి ఐ క్లినిక్, గాంధీనగర్, కర్నూలు. 6 to 9 ✆ 248987.

GASTROENTEROLOGY

డా॥ M.D.జిలాని, M.S. Prof. థైరాయిడ్, హెర్నియా, వరిబీజం, పిత్తాశయం. మొ॥ ★ డా॥ ఫెహమీనా. M.D. గర్భిణీ & స్త్రీవ్యాధి నిపుణులు. KGN హాస్పిటల్, KVR గార్డెన్, కర్నూలు. ★ హెల్త్‌కార్డ్ సౌకర్యం కలదు. 94417 64542.

ENT

డా॥ డి.కబీర్, M.S. (ENT) చెవి, ముక్కు, గొంతు వైద్య నిపుణులు, గాయత్రి ఎస్టేట్, కర్నూలు. సంప్రః వేళలు: ఉ॥ 11గం॥-2 గం॥, సా॥ 5 గం॥ - 8 గం॥ వరకు. 08518-229788, 94947 33533.

SKIN

డా॥ ఎస్.కొండారెడ్డి, M.D. D.D. చర్మవ్యాధుల నిపుణులు, ప్రొఫెసర్ (Retd) క్లినిక్: అపోలో ల్యాబ్ దగ్గర, 3వ లైను, ఎస్.ఆర్. పేట, కర్నూలు. చర్మవ్యాధులు, HIV/ఎయిడ్స్, సుఖవ్యాధులు, సెక్స్ సమస్యలు ప్రత్యేకముగా చూడబడును. 08518 - 228666, 89787 66142.

డా॥ వై.వెంకటసుబ్బయ్య, M.D. D.D. చర్మ, సుఖ మరియు కుష్ఠ వైద్యనిపుణులు సంప్రః చక్రి మెడికల్స్, SBI బ్యాంక్ ప్రక్కన, విశ్వభారతి లైన్, గాయత్రి ఎస్టేట్స్, కర్నూలు. ✆ 08518 - 232999, 94923 93693.

GYNOCOLOGY

డా॥ కె.అరవింద, M.B.B.S., DNB, OBG గర్భిణీ మరియు స్త్రీ వ్యాధి నిపుణులు సా॥ 5 PM to 9.00 PM వరకు సంప్రః శ్రీ సాయిచంద్ర క్లినిక్, గాయిత్రి ఎస్టేట్, కర్నూలు. Cell: 88970 87874, 230794.

THYROID

డా॥ పి.శ్రీనివాసులు, MDDM [PGI చండీగర్] రాయలసీమలో సీనియర్ [ప్రొఫెసర్], ఎండోక్రైనాలజిస్ట్ & షుగర్ వ్యాధి నిపుణులు వంశీ డయాబెటిక్ ఎండోక్రైన్ & మెటర్నిటీ సెంటర్, కర్నూలు. 229922, 234567.

డా॥ పి.రాధారాణి, M.D., D.M. ఎండోక్రైనాలజి & షుగర్ వ్యాధి నిపుణులు. శ్రీ సాయిరాం ఎండోక్రైన్ డయాబెటిక్ సెంటర్, రెయిన్‌బో హాస్పిటల్ లైన్, N.R.పేట, కర్నూలు. ప్రతినెల 2వ ఆదివారం షుగర్ టెస్ట్ ఉచితంగా చేయబడును. ✆ 90528 28519.

ORTHOPEDIC

Dr. NTR వైద్య సేవ- ఆరోగ్యశ్రీ (EHS) ఎంప్లాయీస్ హెల్త్ స్కీమ్ ద్వారా శ్రీ విజయదుర్గా ఆర్థోపెడిక్ సెంటర్, డా॥ నాగశేషయ్య గారి ఆధ్వర్యంలో అన్ని రకముల విరిగిన ఎముకలకు చికిత్స మరియు అన్ని రకముల ఆపరేషన్లు ఉచితంగా చేయబడును. అడ్రసు: బుధవారపేట, కర్నూలు. ఫోన్: 08518-277265, 98480 24663.

HAIR CARE

డా॥ యం.సుబ్రమణ్యస్వామి, M.D., బట్టతలకు రోబోటిక్, FUE Techniqus ద్వారా Hair Transplant చేయబడును. తెల్ల మచ్చలు నయం చేయబడును. Cont: బిర్లాగేట్, కర్నూలు. ✆ 98662 37227, 275507.

CLASSIFIEDS

PAYING GUEST ACCOMODATION

GENTS HOSTEL

ప్రసన్న బాయ్స్ హాస్టల్ నందు రుచికరమైన భోజనం, చక్కటి హాస్టల్ వసతికలదు. అడ్రస్: N.రెవెన్యూ కాలనీ, రోడ్ నెం: 4, ఐస్‌బర్గ్ ప్రక్క సందులో, కర్నూలు. ✆ 85550 59331, 94400 51336.

REAL ESTATE

కర్నూలుకి సమీపంలో 30X40 వాయిదాల పద్ధతిలో ఓపన్ ప్లాట్స్ కలవు. గుత్తి పెట్రోల్ బంకు నుండి 3KMలో 33X40 3BHK ఇల్లు కలవు. క్రిష్ణమూర్తి: 95330 49765.

FLAT FOR SALE

2BHK & 3BHK Independent Deluxe Flats at A-Camp and Near Birla Guest House, Kurnool. 97040 57639, 73865 13577.

రాజధానికి ఏరియాలో N.H.5 ప్రక్కన I.T.HUB, హ్యాయ్‌లాండ్‌కి అతి సమీపంలో 2BHK, 3BHK అన్ని వసతులతో కలిగిన డీలక్స్ ప్లాట్స్ కలవు. ✆ 93930 64363

కర్నూలు వెంకటరమణ కాలనీలో కేశవరెడ్డి స్కూలు ఎదురుగా 1వ ఫ్లోర్, 2 BHK, Ready to Occupy ఫ్లాట్ అమ్మబడును. సంప్ర: 93922 58268.

కర్నూలు సుంకేసుల రోడ్‌లో గల గాంధీటవర్స్ A.బ్లాక్‌లో 504 ఫ్లాట్ (1600 S.Ft.) కారు పార్కింగ్‌తో అమ్మకానికి కలదు. సంప్ర: 97030 99999.

HOUSE FOR SALE

కోడుమూరు రోడ్డుకు, నంద్యాల రోడ్డుకు ఓపెన్ ప్లాట్లు 2BHK, 3BHK ఇళ్ళు కలవు. బ్యాంకు లోన్ సౌకర్యం కలదు. సంప్ర:81430 90591.

కర్నూలు, A-Camp, చాణక్యపురి కాలనీ నందు 1800 sft గల Ground & Ist floor బిల్డింగ్ అమ్మకమునకు కలదు. Cell No: 94937 18122.

కర్నూలు, కొత్తబస్టాండు & రైల్వేస్టేషన్ అతి సమీపములో మార్కెట్ యార్డ్ ప్రక్కన, ఇందిరాగాంధీనగర్‌లో ఉత్తరము, తూర్పు ఫేస్, 24 గం॥లు వాటర్ సౌకర్యముగల 2 1/2 సెంట్లు ఇల్లు అమ్మబడును. సంప్ర: 90000 68960, 94402 92754.

రోహిణి ఇన్‌ఫ్రావారి "కల్పవృక్షం" లక్ష్మీపురం బస్టాపు దగ్గర N.H-44 ఆనుకొని ఇండిపెండెంట్ హౌసెస్, 23.99 లక్షలు మాత్రమే. కేవలం 1.99 లక్షలు చెల్లించి ఇల్లు సొంతం చేసుకోండి బ్యాంక్‌లోన్. అనూష: 91600 38988.

రోహిణి ఇన్‌ఫ్రావారి శ్రీ విష్ణునివాస్‌లో 2 BHK ఇండిపెండెంట్ హౌసెస్ 30x45 సైజ్, బ్యాంకు లోన్ సౌకర్యం కలదు. పుల్లయ్య ఇంజినీరింగ్ కాలేజి ప్రక్కన, నందికొట్కూరు రోడ్డు, కర్నూలు. 91600 38988.

కర్నూలు-కోడుమూరు రోడ్డు కొత్తబస్టాండ్‌కు కేవలం 2 కి.మీ. St. క్లారెంట్ స్కూల్ వెనుక 3 సెంట్లు (33x40) 2 BHK హౌస్ కట్టించబడును. మంచినీటి సౌకర్యం, గెటెడ్ కమ్యూనిటీ, బ్యాంకు లోన్ కలదు. ✆ 94937 32215.

కొత్తగా నిర్మించిన తూర్పు & దక్షిణం 3 అంతస్థుల బిల్డింగ్ నాగిరెడ్డి రెవెన్యూ కాలనీ నందు అమ్మకానికి కలదు. లేదా బాడుగకు ఇవ్వబడును. Ph: 91544 37081.

LAND FOR SALE

కర్నూలు నుండి రాజధాని రోడ్డులో 12 కి.మీ దూరంలో గార్గేయపురం దగ్గర, తూర్పు ఉత్తరం సిమెంటు రోడ్డు కలిగిన 1 ఎకరా 46 సెంట్లు పొలం అమ్మబడును. ధర: 60 లక్షలు. 87902 62374.

PLOT FOR SALE

హైద్రాబాద్, హయత్‌నగర్, పెద్దఅంబర్‌పేట, తారమతిపేట, కుంట్లూరు, అబ్దుల్లాపూర్ బాటసింగారం కోహెడల్లో ప్లాట్లు కొనబడును. ✆ 9110731866/ 9959418021/ 9700663584

కర్నూలు- నంద్యాల రోడ్డుకు నారాయణ కాలెజి ప్రక్కన, రాగమయూరి నందు ప్లాట్ నెం: 154, తూర్పు ముఖం గల ప్లాటు అమ్మబడును. సంప్ర: 95505 39329, 96408 87637.

నంద్యాల రోడ్డు నారాయణ కాలేజీ ప్రక్కన, రాగమయూరి నందు ఫేస్-3, రోడ్డు నెం: 25, ప్లాటు నెం: 256, 257 Each: 2.75 సెంట్లు ప్లాట్లు అమ్మకానికి కలవు. ✆ 85228 79746, 99665 92786.

హైద్రాబాద్ హయత్‌నగర్ (మం॥)లో జనచైతన్య, శ్రీమిత్ర, మైత్రివనం, సైబర్‌సిటి, స్టార్‌సిటి, తొర్రూర్, కొహెడ, రామదాస్‌పల్లిలో ప్లాట్లు కొనబడును. ✆ 9951021049/ 9394897637.

గద్వాల జిల్లా శాంతినగర్ మండల కేంద్రంలో పాత బస్టాండ్ దగ్గర (నడిబొడ్డున) రాయ్‌చూర్ మేన్ రోడ్ ఫేసింగ్ షాపింగ్ కాంప్లెక్స్‌కు అనువైన 20 సెంట్ల ఖాళీ స్థలం అమ్మబడును. సంప్ర: సెల్: 99480 32050, 82475 08392.

కర్నూలు నడిబొడ్డులో చెన్నమ్మ సర్కిల్ హైవేకు దగ్గరలో 40 అడుగుల రోడ్డుకు 50x80 సైజు 9 1/4 సెంట్లు ఉత్తరం ఫేసు ప్లాటు అమ్మబడును. సెల్: 87902 62374.

కర్నూలు టౌన్ నందు నందికొట్కూరు రోడ్డులో 30x50 కొలతలు గల 6 ప్లాట్స్ అమ్మబడును. మొత్తం విస్తీర్ణం (90x100) సెంట్లు ధర 1.30 లక్షలు. 85550 90681, 94402 08838.

కర్నూలు, కృష్ణానగర్, దేవనగర్ రైల్వే గేటు నుండి 300 మీటర్ల దూరంలో ఇండ్ల ప్రక్కన 2.75 సెంట్ల ప్లాట్లు, సెంటు 1కి. రూ. 4.5 లక్షలు మాత్రమే. సంప్ర॥ 86392 32589.

COMMERCIAL SPACE FOR SALE

ఒక ఎకరా 35 సెంట్లు కమర్షియల్ ల్యాండ్ అమ్మకమునకు కలదు.

సంతోష్ నగర్ ఆనుకొని T.G Petrol Bunk ప్రక్కన, కర్నూలు, హైవే ఫేసింగ్‌తో ఒక ఎకరా 35 సెంట్లు కలదు. కార్ షోరూమ్స్, Commercial Complex, Star Hotels, Apartments నిర్మించుకొనుటకు అనుకూలముగా వున్నది.

93915 87799
98852 60682

LEASE / RENT

కర్నూలు బళ్లారి చౌరస్తా దగ్గర, బాబా బృందావన్ నగర్‌లో ఇ.నెం. 51/15ఎ21, బిల్డింగ్ అద్దెకు కలదు. లేడీస్ హాస్టల్స్‌కు, విద్యాసంస్థలకు, గవర్నమెంట్ ఆఫీసులకు అనుకూలం. 93938 83233.

TOLET

కర్నూలు టెలికాం నగర్, మెయిన్ రోడ్‌లో 4వ ప్లాటు తూర్పు ఫేస్ 10x20 సైజు గల 2 షాపులు & వెనుక భాగంన 5 సెంట్లు ఖాళీ స్థలం కలదు. 98858 88365, 98497 96800.

2 BHK ఇండిపెండెంట్ హౌస్, ఫ్లాట్ నెం- 163, వాసవీ నగర్, వార్త ఆఫీసు వెనుక, కర్నూలు. బోరు, కబోర్డ్స్, వసతులుగల ఇల్లు బాడుగకు కలదు. ✆ 98499 42555, 91004 81348.

సంతోష్‌నగర్ లోపల ఇంటర్‌నేషనల్ స్కూల్ బిల్డింగ్ పర్మిషన్‌తో ఫర్నీచర్‌తో సహా బాడుగకు ఇవ్వబడును. అర్జెంటుగా సంప్ర॥ 77029 66308, 94402 92960.

COMMERCIAL

In Gandhi Nagar Ground floor 1600 sft & First floor 1500 sft for Offices, Instuts, Shops. Ph: 08518-250423, 93922 59023.

New Godowns available for Rent. Opp: SRMT Transport, Bellary Road, Kurnool. Cont: 79893 61954.

Skanda Business Park, చందనబ్రదర్స్ వెనుక లైను, షాపు నెం. 4,5,6 అద్దెకు ఇవ్వబడును. అబ్దుల్లాఖాన్ ఎస్టేట్, కర్నూలు. Ph: 94416 97849.

శ్రీనివాస నగర్‌లో టెలికాం ఎక్సైంజ్ ఎదురుగా H.No:40-812A Upstairs బిల్డింగ్ ఆఫీసులకు, బ్యాంకులకు, ఇన్స్టిట్యూషన్స్‌కు అనుకూలమైనది అద్దెకు కలదు. సంప్ర॥ 94400 79553.

JOBS

ప్రభుత్వంచే గుర్తింపబడిన ప్రముఖ జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీ నందు పార్ట్/ ఫుల్‌టైం పనిచేయుటకు ఏజెంట్స్ కావలెను. Ph: 81420 51610, 88018 41831.

రాధాక్రిష్ణన్ హాస్పిటల్స్, ప్రకాశ్‌నగర్, కర్నూలులో పనిచేయుటకు OT సిస్టర్స్/ బాయ్స్, ఫార్మసీ బాయ్స్, PRO's, సూపర్‌వైజర్స్ కావలెను. జీతభత్యములు అర్హత అనుభవమునుబట్టి ఉండును. ✆ 94910 37073.

Wanted D.T.P. Operator Male/ Female. To work in Educational Institute. Cont: 98498 17753, 85007 86209.

Bangalore Guesthouse Cook 7 Yrs. Experience free stay food Salary 10,000. Call 09740098064.

Required for Industrial Project in Kurnool site Engineer DCE/ BE Civil, 8-10 Yrs. Exp. in Industrial, Construction, RCC Road and allied work mail ID: hr@biplgroup.in ✆ 73870 94188.

Bangalore Car Driver Reqd. 12 Yrs. Experience. Free Stay. Salary 12,000 Plus. Overtime. Call: 09740098064.

Wanted Accountant: 4-5 yrs. experience, good knowledge in Accounts & Computers. Billing Asst. good knowledge in Computer Operator/ Male or Female. Walk-in: DB Electronics, Opp. Exhibition ground, KNL. ✆ 91822 27120

అరవింద్ క్లాత్ సెంటర్‌లో పనిచేయుటకు సేల్స్ బాయ్స్ & సేల్స్ గర్ల్స్ కావలెను. TJ షాపింగ్‌మాల్ కర్నూలు. ✆ 88978 88818.

ప్రముఖ రెడిమెడ్ షాపు నందు పనిచేయుటకు సేల్స్‌మెన్స్ & సేల్స్‌గర్ల్స్ కావలెను. ఆకర్షణీయమైన జీతం. Cont: Style Status, Centeral Plaza. KNL. 99899 93886.

కడపటౌన్‌లోని హిమాలయ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్‌లో పనిచేయుటకు క్వాలిఫైడ్ నర్సులు అనగా B.Sc మరియు GNM సిస్టర్స్ కావలెను. 9440348948.

ప్రముఖ లిమిటెడ్ కంపెనీలలో డైరెక్ట్ జాబ్ సూపర్‌వైజర్లు, వర్కర్స్, ప్యాకింగ్‌బాయ్స్ కావలెను. జీతం: 13,000- 17,000 రూమ్+ భోజనం ఫ్రీ ✆ 70952 64342, 70952 64386.

రాష్ట్రవ్యాప్తంగా GST ఫ్రాంఛైజీ/ ఉద్యోగ తరహాలో పనిచేయుటకు పురుష అభ్యర్థులు కావలెను. B.Com తో కంప్యూటర్ పరిజ్ఞానం తప్పనిసరి. ఫ్రాంఛైజీ & సాఫ్ట్‌వేర్ ఫ్రీ. ✆ 9866222633

కర్నూలు నందు పక్షవాతము ఉన్న మగ వ్యక్తిని ఇంట్లోనే ఉండి చూసుకోవడానికి ఆడ వ్యక్తి (ఆయా) కావలెను. జీతం: నెలకు 8000/- భోజన వసతి కలదు. ✆ 89197 69512.

వంటమనిషి కావలెను. నెల్లూరు ప్రకాశ్‌నగర్‌లో పనిచేయుటకు 35 సం॥ల లోపు వయస్సుగల బ్రాహ్మణ, ఆర్యవైశ్య వంటమనిషి కావలెను. జీతం: రూ. 8వేలు నుండి 10వేల వరకు ఇవ్వబడును. తమ కుటుంబం ఉండుటకు వసతి కలదు. బ్రాహ్మణ ఆర్యవైశ్యులు మాత్రమే. సంప్ర॥ ✆ 99495 56556

రామకృష్ణ ఓల్డేజ్‌హోం హైదరాబాద్‌కు సూపర్‌వైజర్లు, అకౌంటెంట్లు, మేనేజర్లు OC, BCలు కావలెను. భోజనం+ వసతి+ మంచి జీతం కలదు. వయస్సు: 30 సం. - 50 సం., చదువు: 10th - డిగ్రీ, నాగోలు. ✆ 95051 24000, 95051 25000.

ITC Cig. డిస్ట్రిబ్యూటర్సు దగ్గర కంప్యూటర్ ఆపరేటర్ లేడీస్/ జెంట్స్ కావలెను. Experience ఓల్డ్ టౌన్‌లో ఉన్నవారికి ప్రాధాన్యత. సంప్ర॥ 94402 11555.

అయిజ, మా కంప్యూటర్ సెంటర్‌లో DTP, మైక్రోసాఫ్ట్ బోధించుటకు అనుభవం, నైపుణ్యం, సమర్థత కలిగిన వ్యక్తులు కావలెయును. జీతం: 10-15 వేలు. సెల్: 97046 88470, 99663 05353.

లేపాక్షి బ్రాండ్ అగరుబత్తిలు మార్కెటింగ్ చేయుటకు అనుభవం గల రెప్రజెంటేటివ్స్ కావలెను. ఆసక్తి గలవారు సంప్ర॥ విక్రాంత్ మార్కెటింగ్, కర్నూలు. 86393 94646.

హైదరాబాద్‌లో నూతనంగా ప్రారంభం కానున్న రెస్టారెంట్‌కు 10th/ ఇంటర్/ డిగ్రీ చదివిన యువకులు సూపర్‌వైజర్స్‌గా/ స్టాల్‌బాయ్స్‌గా/ స్టీవార్డ్స్‌గా పని చేయుటకు కావలెను. & దోశ మాస్టర్లు/ కూరగాయల కటింగ్ మాస్టర్లు/ మాస్టర్ అసిస్టెంట్లు/ వంట మాస్టర్లు (ఆడ/మగ - నాన్‌వెజ్/ ఆంధ్రా బిరియానీ/పలావులు చేయుటకు కావలెను. వసతి + భోజనం ✆ 9032253733

MARKETING / SALES

Wanted Sales Executive for Website Marketing in KNL Min. Qual: Degree, Cont: 9848456947/ 9030405470

Wanted Sales Representative with Good Experience for Gold Medal Vermicelli Company. Contact 9543006157

ప్రముఖ MNC ఫెర్టిలైజర్స్ కంపెనీలో కర్నూలు జిల్లాలోని మండలాలలో పని చేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. అర్హత: 10th Pass, Cont: 83744 48866.

MEDICAL

Medical Job Fair Wanted BHMS Doctors for Croporate Homeopathy Clinic Best Salary with Accomodation ✆ 9052542325

TOURS & TRAVELS

Singapore & Malaysia @ 49,999/- Dubai & Abudhabi @ 49,999/- Bangkok, Pattaya & Phuket @ 39,999/- Kakani Holidays P.Ltd. ✆ 97016 95555.

శ్రీ మంజునాథ్ టూర్స్ కావేరి పుష్కరాలు, 4 రోజులు సెప్టెంబర్ 11, 15, 19. ఛార్‌దామ్ యాత్ర 3-10-17. 15 రోజులు. శ్రీలంక రామాయణ యాత్ర 5N, 6D, 16-10-17. గుజరాత్, మధ్యప్రదేశ్, రాజస్థాన్, కార్తీకపౌర్ణమి స్పెషల్ 30-10-17. కాశీయాత్ర 9 రాత్రులు 31-10-17. Ph: 9390081910, 9533317231, 9010780456.

2/9 & 24/10 రామేశ్వరం, 17/8 & 28/11 పంచద్వారక, 5/9 & 22/9 చార్‌ధామ్, 17/10 & 31/10 కాశీ, 11/9 నుండి 22/9 వరకు డైలీ పుష్కర యాత్రలు. 22/9 శ్రీలంక. సాయిచరణ్ ✆ 93983 36779.

ముంబై & గుజరాత్. 14/9 ట్రైన్ రూ. 5500 గేట్ వే ఇండియా, సిద్ధి వినాయక, ద్వారక, సోమ్‌నాద్, నాగేశ్వర్, పోర్‌బందర్, భావ్‌నగర్ - సముద్రంలో శివలింగాలు. రవి టూర్స్ ✆ 8096513988

శ్రీలంక రామాయణ యాత్ర & శాంకరీదేవితో @ 33,999/- శోభన, ద్వారక, ఉజ్జయిని & ఓంకారేశ్వరితో @ 14,999/- కాకాని హాలిడేస్ ప్రై॥ లిమిటెడ్. ✆ 91779 42424.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలు చేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

అంత్యక్రియలకు వచ్చి ఇద్దరి మృత్యువాత

★ ద్విచక్ర వాహనాన్ని ట్రాక్టరు ఢీకొనడంతో ప్రమాదం

ప్యాపిలి, అవుకు, న్యూస్‌టుడే : అంత్యక్రియలకు హాజరై తిరిగి స్వగ్రామానికి వెళ్తూ జరిగిన ప్రమాదం ఇద్దరు మృత్యువాత పడ్డారు. ఈ ఘటన నేరేడుజర్ల బూరుగుల గ్రామాల సమీపంలో శనివారం జరిగింది. కుటుంబ సభ్యులు గ్రామస్థులు అందించిన వివరాల మేరకు నేరేడుజర్ల గ్రామానికి చెందిన కుమ్మరి పెద్ద కొండయ్య శనివారం మృతి చెందారు. ఈ సమాచారం అందుకొన్న అల్లుడు అనంతపురం జిల్లా తాడిపత్రికి చెందిన కుమ్మరి కృష్ణ అంత్యక్రియల్లో పాల్గొనేందుకు అతని బావ అయిన నడిపి సుబ్బన్నతో కలిసి ద్విచక్రవాహనంలో నేరేడుజర్ల గ్రామానికి వచ్చారు. పనులు ముగించుకొని వెళ్తుండగా వీరి వాహనాన్ని అవుకు మండలం లక్షుంపల్లె గ్రామ సమీపంలో ట్రాక్టరు ఢీకొంది. ఈ ఘటనలో నడిపి సుబ్బన్న (45) అక్కడికక్కడే మృతి చెందగా, తీవ్రంగా గాయపడిన కుమ్మరి కృష్ణను పోలీసులు డోన్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అతను కోలుకోలేక మృత్యువాత పడ్డారు. ఇతనికి ఇంకా వివాహం కాలేదు. అవుకు, ప్యాపిలి మండలాల పరిధిలో ప్రమాదం జరగడంతో ఇంకా ఎవరూ కేసు నమోదు చేయకపోవడం గమనార్హం. అనుకోకుండా జరిగిన ప్రమాదంలో ఇద్దరు మృత్యువాత పడటంతో ఆయా కుటుంబాల్లో విషాదం అలుముకొంది.



ప్రమాదానికి కారణమైన ట్రాక్టరు



మృతి చెందిన నడిపి సుబ్బన్న, కుమ్మరి కృష్ణ

విద్యుదాఘాతంతో వ్యక్తి మృతి

పెట్నికోట(కొలిమిగుండ్ల), న్యూస్‌టుడే : మండలంలోని పెట్నికోట గ్రామానికి చెందిన బళ్లారి ఆంజనేయులు(30) విద్యుదాఘాతానికి గురై శనివారం మృతి చెందినట్లు ఎస్సై వెంకటసుబ్బయ్య చెప్పారు. గ్రామంలోని ఎస్సీ కాలనీకి చెందిన బళ్లారి రాముడు కుమారుడు ఆంజనేయులు. ఇతను సొంతంగా నాపరాళ్ల బండల పాలిష్ పరిశ్రమను నడుపుకొంటూ జీవనం సాగిస్తున్నారు. ఉదయం బండలకు పాలిష్ పెట్టేందుకు నీళ్లు లేవని, నీటి గుంతలోకి దిగారు. నీరు సరఫరా అయ్యే కాల్వకు మట్టి అడ్డంగా ఉండటంతో తొలగిస్తుండగా ఇనుప గొట్టాన్ని తాకారు. దానిపై విద్యుత్తు తీగలతో ఉన్న గొట్టం పడింది. దీంతో నీటిగుంతలో ఉన్న ఆంజనేయులు విద్యుదాఘాతానికి గురై అక్కడిక్కడే మృత్యువాత పడ్డారు. ఘటనా స్థలాన్ని బనగానపల్లి వైకాపా నాయకుడు ఎర్రబోతుల వెంకటరెడ్డి, ఏపీ ట్రాన్స్‌కో ఏఈ సూర్యనారాయణరెడ్డి, లైన్ ఇన్స్‌పెక్టర్ పక్కీర, లైన్‌మెన్ సుబ్బరాయుడు సందర్శించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం బనగానపల్లికి తరలించి, కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.



భర్త మృతదేహం వద్ద రోదిస్తున్న భార్య రామక్క

పురుగు మందు తాగి వ్యక్తి ఆత్మహత్య

అవుకు, న్యూస్‌టుడే : పురుగు మందు తాగి ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన శనివారం అవుకులో జరిగింది. ఈబీసీ కాలనీకి చెందిన వెంకట నరసింహ్మా (22) ఇంట్లో ఎవరూ లేని సమయంలో పురగుమందు తాగి అస్వస్థతకు గురయ్యారు. పరిస్థితి గమనించిన స్థానికులు ఆయన్ను 108 సాయంతో బనగానపల్లి వైద్యశాలకు తరలించారు. విషప్రభావం ఎక్కువగా ఉండటంతో కోలుకోలేక మృతిచెందారని ఎస్సై వెంకట్రామిరెడ్డి తెలిపారు. ఆత్మహత్యకు కుటుంబ సమస్యలే ప్రధాన కారణంగా వెల్లడైందని ఆయన వివరించారు. మృతుడికి భార్య, కుమార్తె ఉన్నారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

27న విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ పోటీలు

కర్నూలు సాంస్కృతికం, న్యూస్‌టుడే: వినాయక చవితి పర్వదినం పురస్కరించుకొని శ్రీగణేష్ మహోత్సవ కేంద్రసమితి ఆధ్వర్యంలో బుధవారపేటలోని కేశవ పాఠశాలలో ఈనెల 27న విద్యార్థులకు వక్తృత్వ, వ్యాసరచన, చిత్రలేఖన పోటీలు నిర్వహిస్తున్నట్లు గణేష్ మహోత్సవ కేంద్ర సమితి కార్యాధ్యక్షులు కె.క్రిష్టన్న ప్రకటనలో తెలిపారు. 'చైనా వస్తువులను బహిష్కరించాల్సిన ఆవశ్యకత స్వదేశీ వస్తువుల వినియోగం, దేశాభివృద్ధి' అనే అంశంపై వక్తృత్వ, వ్యాసరచన పోటీలు, వివిధ రూపాలలో గణేష్ అనే అంశంపై చిత్రలేఖన పోటీలు ఉంటాయన్నారు. ఉదయం 10 గంటలకు వ్యాసరచన, 11.30 గంటలకు చిత్రలేఖనం, మధ్యాహ్నం 3 గంటలకు వక్తృత్వ పోటీలు ఉంటాయని చెప్పారు. పోటీలు మూడు విభాగాల్లో ఉంటాయని పేర్కొన్నారు. మరిన్ని వివరాలకు చెన్నయ్య 94407 69600, కల్యాణ్‌కుమార్ 81259 29123 నెంబర్లను సంప్రదించాలని విజ్ఞప్తి చేశారు.

రా.. కదలిరా..!



ఎన్టీఆర్ వేషధారణలో వచ్చిన ఓ అభిమాని

అవినీతిని 'క్లిక్' మనిపిస్తా



ఫొటోగ్రాఫర్ల సమావేశంలో పాల్గొన్న ముఖ్యమంత్రి చంద్రబాబు

త్రినేత్రం చూస్తోంది



ముఖ్యమంత్రి ప్రచారంలో పహారా కాస్తున్న పోలీస్

చేయీ చేయీ కలిపి నడుద్దాం




పట్టణంలో ప్రచారంలో పాల్గొన్న పీసీసీ అధ్యక్షుడు రఘువీరారెడ్డి, కోట్ల సూర్యప్రకాశ్‌రెడ్డి

కటౌట్ చూసి నమ్మేయాలి డ్యూడ్



చంద్రబాబు కటౌట్‌తో సెల్ఫీ తీసుకుంటున్న యువకుడు

అసెంబ్లీ రౌడీ వచ్చాడు



కాంగ్రెస్ ప్రచారంలో పాల్గొన్న సినీ నటుడు మోహన్‌బాబు వేషధారి

ఇగో.. తెదేపాను గెలిపించండి



మాట్లాడుతున్న సినీనటుడు వేణుమాధవ్

ఎన్నిక ప్రతిష్ఠాత్మకం..

పోలింగ్ సమస్యాత్మకం

■ తగ్గుతున్న సాధారణ పోలింగ్ కేంద్రాలు

■ అంతటా పోలీసుల ప్రత్యేక నిఘా

■ అత్యంత సమస్యాత్మక కేంద్రాలు 141

ప్రతిష్ఠాత్మకంగా మారిన ఉప ఎన్నికల్లో గెలుపు కోసం తెదేపా, వైకాపాలు తీవ్రంగా పోటీ పడుతుండటంతో పోలింగ్ కేంద్రాలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించారు. నియోజకవర్గంలో ఇప్పటికే యుద్ధ వాతావరణం నెలకొంది. ఈ క్రమంలో అధికార గణం అన్ని పోలింగ్ కేంద్రాలపై నిఘాను తీవ్రతరం చేశారు. ఇందులో భాగంగా కేవలం 18 శాతం కేంద్రాలను సాధారణమైనవిగా పరిగణించి మిగతా అన్నింటిని సమస్యాత్మకంగా లెక్క కట్టారు. మూడు రోజుల క్రితం వరకు 30 శాతం సాధారణ కేంద్రాలుగా భావించిన అధికారులు అంతలోనే వాటి స్థాయిని తగ్గించడంతో 'నిఘా' ఏ స్థాయిలో ఉండబోతుందో చెప్పకనే చెప్పినట్లవుతుంది.

- న్యూస్‌టుడే, నంద్యాల పట్టణం

నియోజకవర్గంలో 255 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయి. ఇందులో నంద్యాల పట్టణంలో 159, నంద్యాల మండలంలో 57, గోస్పాడు మండలంలో 39 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయి. వీటిలో మూడు రోజుల క్రితం వరకు అత్యంత సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలుగా 103, సమస్యాత్మక కేంద్రాలుగా 58, సాధారణ కేంద్రాలుగా 77ను చేర్చారు. కానీ నియోజకవర్గంలో నెలకొన్న ప్రత్యేక పరిస్థితుల దృష్ట్యా పోలింగ్ కేంద్రాల గుర్తింపును మరోసారి అధికార గణం పర్యవేక్షించింది. చివరకు అత్యంత సమస్యాత్మక కేంద్రాలుగా 141, సమస్యాత్మకంగా 74, సాధారణ కేంద్రాలుగా 40 కేంద్రాలను చేర్చింది. ప్రస్తుత లెక్కన 215 పోలింగ్ కేంద్రాలు ఏదో ఒక విభాగంలో ఉన్నాయి. ఈ కేంద్రాలపై ప్రత్యేక నిఘా పెట్టాల్సి ఉందని గుర్తించిన ఎన్నికల సంఘం తదనుగుణంగా ఏర్పాట్లు చేసుకుంటోంది.



ప్రతి పోలింగ్ కేంద్రంలో అధిక సంఖ్యలో అధికారులను నియమించడంతోపాటు భారీ పోలీసు బంధోబస్తు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం సహాయం పొందేందుకు విస్తృత ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ కేంద్రాలపై ఇప్పటికే అధికారులు నివేదిక కోరారు.

పకడ్బందీగా ఏర్పాట్లు: నియోజకవర్గంలో సమస్యాత్మక, అత్యంత సమస్యాత్మక కేంద్రాలను గుర్తించి అధికారులు ఇక్కడ ఓటర్లు స్వేచ్ఛగా ఓటు వేయడానికి విస్తృత ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రతి కేంద్రంలో ఒక అధికారికి నలుగురు సహాయ అధికారులను నియమిస్తున్నారు. దీంతో సూక్ష్మ పరిశీలకులను ఈ కేంద్రాల్లో ఏర్పాటు చేయనున్నారు. ఈ కేంద్రాల్లో వెబ్‌కాస్టింగ్ అందుబాటులో ఉంచారు. వీరితోపాటు ఈ కేంద్రాల్లో ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు పోలింగ్ పూర్తయ్యే వరకు నిరంతరం తిరిగే విధంగా ప్రణాళికలు రూపొందుతున్నాయి. అంతే కాకుండా పోలీసు పహారా కూడా ఈ కేంద్రాల్లో చాలా ఎక్కువగా ఉండనుంది. ప్రతి పోలింగ్ కేంద్రంలో ముందస్తు జాగ్రత్తగా అన్ని రకాల అధికారులు, ఉద్యోగులు, సిబ్బందికి సహాయ సిబ్బంది ఏర్పాటు చేయనున్నారు. ప్రత్యేక నిఘా బృందాన్ని ఏర్పాటు చేసి చిన్న అవాంఛనీయ సంఘటన కూడా జరగకుండా చర్యలు తీసుకుంటున్నారు. ఇక పోలీసు బందోబస్తులో భాగంగా వివిధ స్థాయి అధికారులు, సిబ్బంది ఈ కేంద్రాల్లో విధులు నిర్వహించనున్నారు.

మూడేళ్ల క్రితం 13 మాత్రమే

2014 సాధారణ ఎన్నికల్లో నియోజకవర్గంలో అత్యంత సమస్యాత్మక ప్రాంతాలుగా 13 పోలింగ్ కేంద్రాలు మాత్రమే ఉన్నాయి. ఓటర్లను భయభ్రాంతులకు గురి చేసే కేంద్రాలుగా 8 కేంద్రాలను గుర్తించి ఆ మేరకు ఎన్నికలు నిర్వహించారు. కానీ మూడేళ్ల తర్వాత జరుగుతున్న ఎన్నికల్లో కేంద్రాలను విభాగాల వారీగా విడదీసి వివిధ స్థాయి కేంద్రాలుగా మార్చారు. ప్రస్తుత ఉప ఎన్నికల్లో నంద్యాల మండలంలో అత్యంత సమస్యాత్మక, సమస్యాత్మక కేంద్రాలుగా పోలూరులోని 4 కేంద్రాలు, పులిమద్దిలో 2, భీమవరంలో 2, కొత్తపల్లెలో 3, పాండురంగాపురంలో 2, చాపిరేవులలో 4, మిట్నాలలో 2, కానాలలో 4, హైస్కూల్ కొట్టాలలో 1, రైతునగరం 2, అయ్యలూరు 4, పొన్నాపురం కాలనీలో 2, చాబోలులో 4, పెద్దకొట్టాలలో 5, ఎస్సార్బీసీ కాలనీలో 1, వైఎస్సార్‌నగర్‌లో 2, నందమూరినగర్ 3 కేంద్రాలుగా గుర్తించారు. గోస్పాడు మండలంలోని సాంబవరం, పార్వతీపురంలో 2, దీబగుంట్లలో 4, కానాలపల్లెలో 2, జూలపల్లెలో 2, పసురపాడులో 2, గోస్పాడులో 2, జిల్లెల్లో 4, ఎం.కృష్ణాపురంలో 2, యాళ్లూరులో 8, బీవీనగర్‌లో 1 ఉన్నాయి. ఇక నంద్యాల పట్టణంలో 125 కేంద్రాల వరకు అత్యంత సమస్యాత్మక, సమస్యాత్మక కేంద్రాలుగా అధికారులు నివేదికలు తయారు చేశారు.



గత చరిత్ర ఆధారంతో గుర్తింపు


ఉప ఎన్నికల్లో సమస్యాత్మక, అత్యంత సమస్యాత్మక కేంద్రాల సంఖ్య పెరగడానికి కారణం ఆయా కేంద్రాల గత చరిత్రే. క్రితం ఎన్నికలతో పాటు అంతకుముందు ఆ కేంద్రాల పరిధిలో జరిగిన సంఘటనలు, వార్డులు, గ్రామాల చరిత్రను తీసుకుని వాటిని గుర్తించారు. గత కొన్నేళ్లుగా అక్కడి నెలకొన్న ఘర్షణలు, ఇటీవల కాలంలో చోటుచేసుకున్న సంఘటనల నేపథ్యంలో వీటిని వివిధ విభాగాల్లో చేర్చారు. నంద్యాల మండలం పోలూరు గ్రామంలో నాలుగు పోలింగ్ కేంద్రాలు ఉండగా, అన్నింటిని అత్యంత సున్నితత్వ కేంద్రాలుగా గుర్తించారు. రాయమాల్పురంలో ఒక కేంద్రం ఉంటే దీనిని సాధారణంగా గుర్తించారు. కొత్తపల్లె, పెద్దకొట్టాల, నందమూరినగర్, వైఎస్సార్‌నగర్‌లోని అన్ని కేంద్రాలను, అత్యంత సున్నితత్వంగా గుర్తించారు. ఇదే విధంగా గోస్పాడు మండలంలోని దీబగుంట్లలో ఉన్న నాలుగు పోలింగ్ కేంద్రాలు, కానాలపల్లెలోని రెండు, జిల్లెలలోని నాలుగు, యాళ్లూరులోని ఎనిమిది కేంద్రాలను అత్యంత సున్నితమైనవిగా దస్త్రాల్లోకి ఎక్కాయి.

ఓటరు ఉక్కిరిబిక్కిరి

■ కిటకిటలాడుతున్న ప్రధాన వీధులు

■ ఎటు చూసినా పార్టీల నినాదాలే

నంద్యాల, న్యూస్‌టుడే: ఉప ఎన్నికల ప్రచారానికి గడువు ఇక రెండు రోజులే ఉంది. దాంతో ప్రచారం పతాక స్థాయికి చేరింది. నాయకులు, కార్యకర్తలు ఓటరును చుట్టుముట్టి ఉక్కిరిబిక్కిరి చేస్తున్నారు. నంద్యాలలో ఎటు చూసినా రెపరెపలాడుతున్న పార్టీ జెండాలు, కార్యకర్తల నినాదాలు, నాయకుల ప్రచారం, పార్టీ శ్రేణుల వాహన శ్రేణి వరుసలు ఇలా సందడిగా మారింది. శనివారం ప్రధాన పార్టీల రాష్ట్ర అధ్యక్షులే నంద్యాలలో విస్తృత ప్రచారం చేపట్టడంతో ప్రధాన వీధుల్లో ట్రాఫిక్ కిటకిటలాడుతోంది. ప్రచారంలో భాగంగా నాయకులు, వారి అనుచరులు, కార్యకర్తలు, ప్రధాన రహదార్లపైకి, వీధుల్లోకి పోటెత్తడంతో ఓటర్లు వాహనాల్లో ప్రధాన రోడ్లపైకి వెళ్లాలంటేనే భయపడుతున్నారు. గత రెండు రోజులుగా పట్టణంలో ఎటు చూసినా ట్రాఫిక్ జామ్‌తో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. దీనికితోడు శనివారం ముఖ్యమంత్రి చంద్రబాబు, ప్రతిపక్ష నేత జగన్, కాంగ్రెస్ అధ్యక్షుడు రఘువీరారెడ్డి పర్యటనలు ఉండటంతో ఓటరు వీధుల్లోకి రావడానికి ఆసక్తి చూపడం లేదు. ప్రస్తుతం నంద్యాల పరిస్థితి ఇలా తయారైంది. ఇక గ్రామాల్లోనూ నాయకులు ఒకరి తర్వాత ఒకరు ప్రచారంలోకి దిగడంతో ప్రశాంతంగా ఉన్న పల్లెలన్నీ రాజకీయ రంగు పులుముకుంది. ఇప్పటికే 10 మంది మాజీ కేంద్ర మంత్రులు, 10 మంది మంత్రులు, 25 మంది మాజీ మంత్రులు, 60 మందికిపైగా ఎమ్మెల్యేలు, మరో 30 మంది మాజీ ఎమ్మెల్యేలు, మాజీ ఎంపీలు, ఇక లెక్కకుమించి వివిధ కార్పొరేషన్ల ఛైర్మన్లు, మాజీ ఛైర్మనుఌ నంద్యాలలో విడిది చేశారు. ప్రచార పర్వం పతాక స్థాయికి చేరింది. గతంలో రెండు, మూడు రోజులకొకసారి అభ్యర్థి లేదా వారి తరపున వర్గీయులు ఓటరు ఇంటి వద్దకు వచ్చేవారు. ఈ ఉప ఎన్నిక ప్రతిష్ఠాత్మకంగా మారడంతో నాయకులంతా ఇంటింటి ప్రచారం, వ్యక్తిగత ప్రచారంతో హోరెత్తిస్తున్నారు. ఒక రకంగా ఓటరును ప్రచారమే చుట్టు ముట్టింది.



ఎన్ని ఓట్లు వస్తాయంటారూ..!



ఓటర్లతో మాట్లాడుతున్న రాపస అధ్యక్షుడు బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి

భారమైన బాబును చూడాల్సిందే



పట్టణంలో అశేష జనం మధ్యలో ర్యాలీగా వెళ్తున్న చంద్రబాబు

ఇంటింటి కప్పు సాసర్



పార్టీ కరపత్రం ఇస్తున్న రాజ్యాధికార పార్టీ అభ్యర్థి వలిగట్ల రెడ్డప్ప

'చంద్రుని'కి ఓ నూలు పోగు



చంద్రబాబును సన్మానిస్తున్న తెదేపా నాయకుడు

మా బాబు బంగారం



ప్లకార్డులు ప్రదర్శిస్తున్న మహిళలు

'గుర్తు'ంచుకోండి..!



సైకిల్ గుర్తు చూపిస్తున్న మహిళ

'గృహ'ంగ వీక్షణం



ఇంట్లో నుంచి ప్రచారాన్ని తిలకిస్తున్న కుటుంబ సభ్యులు

నిలువెల్లా అభిమానం



పసుపు దుస్తులతో వచ్చిన చీరాలకు చెందిన మనోహర్



నంద్యాల ఉప ఎన్నికను రాష్ట్ర వ్యాప్తంగా ఆసక్తిగా గమనిస్తున్నారు. ప్రధాన పార్టీలకు చెందిన అధినేతలు, ముఖ్య నాయకులు ప్రచారంలో దిగడంతో ఉత్కంఠగా మారింది. ఇదే సమయంలో కొందరు నాయకులు ముఠాలను రంగంలోకి దింపి గొడవలు సృష్టించడానికి ఏర్పాట్లు చేసుకుంటున్నట్లు వదంతులు వస్తున్నాయి. ఇప్పటికే కొంత మంది తమ అనుచరులకు ఈ పనులను అప్పగించినట్లు సమాచారం. గొడవలు చేయడం, దొంగ ఓట్లు వేయడం తదితర పనులు చేయడానికి సిద్ధంగా ఉంటారు జాగ్రత్తగా అని సూచనాత్మకంగా వేసిన వ్యంగ్య చిత్రం.

- న్యూస్‌టుడే, గోనెగండ్ల

'అనంత'మైన ప్రేమతో...



ప్రచారానికి వస్తున్న మాజీ మేయర్ బంగి అనంతయ్య

చెరువు కావాలి.. కాల్వ పనులు



చామకాల్వను పరిశీలిస్తున్న ముఖ్యమంత్రి

దస్త్రాల్లోనే అ(ల)క్షరాస్యత

- సాక్షరభారత్‌కు ఏటా రూ.లక్షల ఖర్చు
- క్షేత్రస్థాయిలో కానరాని సత్ఫలితాలు
- పలు ప్రాంతాల్లో తెరుచుకోని కేంద్రాలు
- సమన్వయకర్తలకు అందని జీతాలు
- నిరక్షరాస్యులుగానే వయోజనులు

ప్రతి ఒక్కరికి విద్య అవసరమని భావించిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పలు పథకాలను అమలుచేస్తున్నాయి. సంపూర్ణ అక్షరాస్యత లక్ష్యంగా అడుగులేస్తున్నాయి. ఏటా లక్షలాది రూపాయలను వెచ్చిస్తున్నాయి. సాక్షరభారత్ కేంద్రాల ద్వారా వయోజనులను తీర్చిదిద్దాలని ఆదేశాలిచ్చాయి. ఏటా నిధులు ఖర్చవుతున్నాయి.. క్షేత్రస్థాయిలో ఫలితాలు అంతంతమాత్రమే. ఎక్కడా సాక్షర కేంద్రాలు తెరుచుకున్న దాఖలాలు లేవు. వయోజనులు పుస్తకాలు చేతపట్టిన పరిస్థితి లేదు. అధికారుల నిర్లక్ష్యంతో ప్రభుత్వ లక్ష్యం నెరవేరడం లేదు. దస్త్రాల్లో మాత్రం విద్య నేర్పినట్లు నివేదికల్లో చూపేస్తున్నారు. అందరూ అక్షరాస్యులైనట్లు చూపేస్తూ మాయచేస్తున్నారు.

న్యూస్‌టుడే-హాలహర్వి

జిల్లాలో 40 లక్షలకుపైగా జనాభా నివసిస్తున్నారు. 70 శాతానికిపైగా ప్రజలు వ్యవసాయంపైనే ఆధారపడి జీవనం సాగిస్తున్నారు. మరోవైపు నిరక్షరాస్యత సైతం వేధిస్తోంది. ముఖ్యంగా జిల్లాలోని పశ్చిమ ప్రాంతంలో ఎక్కువగా ఉంది. దీనిని గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం పాఠశాలలో చదివే విద్యార్థులకేకాక వయోజనులకు సైతం విద్యను అందించాలన్న ఉద్దేశంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలసి సాక్షరభారత్ కేంద్రాలను ఏర్పాటుచేశాయి. ఇందులో ప్రతి గ్రామ పంచాయతీలో ఇద్దరు సమన్వయకర్తలను నియమించింది. ఇప్పటివరకు ఆరు విడతల్లో వయోజనులకు విద్య నేర్పించి పరీక్షలు జరిపి వారిని అక్షరాస్యులుగా తీర్చిదిద్దినట్లు అధికారులు చెబుతున్నారు. వాస్తవానికి క్షేత్రస్థాయిలో పరిస్థితి దారుణంగా ఉంది. వయోజనులకు ఏమాత్రం చదువు అందడం లేదు.

తూతూమంత్రంగానే..

ఈ ఏడాది మార్చి నెలలో ఆరో విడత కింద జిల్లావ్యాప్తంగా వయోజనులకు పరీక్షలు నిర్వహించారు. ఇందులో సీ శ్రేణిలో ఉత్తీర్ణత సాధించినవారికి ఆదివారం పరీక్షలు జరపనున్నారు. జిల్లాలో సుమారు 8700 మందికిపైగా పరీక్షలు రాయించేందుకు అధికారులు అన్నిరకాల చర్యలు తీసుకున్నారు. ఇప్పటికే ఆయా మండలాలకు పరీక్ష సామగ్రిని పంపించారు. ఆదివారం ప్రతి కేంద్రంలో పరీక్ష జరపనున్నారు. ఇంతవరకు బాగానే ఉన్నా ప్రతిసారి తూతూమంత్రంగా పరీక్ష జరపడం రివాజుగా మారింది. పరీక్షలను పకడ్బందీగా జరపాల్సి ఉండగా గతంలో చాలా ప్రాంతాల్లో విద్యార్థులు, చదువరుల చేత రాయించేసి అయిందనిపించేశారు. మరోవైపు అధికారులు సైతం ఎప్పటికప్పుడు పర్యవేక్షించాల్సి ఉండగా ఏమాత్రం పట్టించుకోవడం లేదు.



హాలహర్వి ఎంపీడీవో కార్యాలయంలో మూలన పడిన పుస్తకాలు

సమన్వయకర్తలేరీ?

☛ సాక్షరభారత్ కేంద్రాల నిర్వహణకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జిల్లాకు ఏటా కోట్లాది రూపాయలను కేటాయిస్తున్నాయి. అధికారులకు లక్ష్యాలను నిర్దేశిస్తున్నాయి. క్షేత్రస్థాయిలో పరిస్థితి దారుణంగా ఉంది. నిధులు మంచినీళ్లలా ఖర్చు చేస్తున్నా సత్ఫలితాలు కానరావడం లేదు. ప్రతి గ్రామంలో సాక్షరభారత్ కేంద్రాన్ని ఏర్పాటుచేసినా సమన్వయకర్తలు కానరావడం లేదు. నెలల తరబడి వారికి జీతాలను చెల్లించకపోవడంతో పాఠాలు బోధించేందుకు విముఖత వ్యక్తం చేస్తున్నారు. ఫలితంగా వయోజనులకు విద్య అందడం లేదు. సమన్వయకర్తలు లేని గ్రామాల్లో పరీక్షలు నిర్వహించడం లేదని అధికారులు చెబుతున్నారు. కానీ చాలా ప్రాంతాల్లో వీరు పనిచేయడం లేదన్న విమర్శలు ఉన్నాయి. గ్రామ సమన్వయకర్తలకు నియమించేందుకు స్థానికంగా ఒక కమిటీ ఉన్నప్పటికీ వారు స్పందించకపోవడంతో గ్రామ సమన్వయకర్తల నియామకం జరగడం లేదని అధికారులు పేర్కొంటున్నారు.

☛ జిల్లాలో పనిచేస్తున్న గ్రామ సమన్వయకర్తలు, మండల సమన్వయకర్తలకు గత ఎనిమిది నెలలుగా వేతనాలు అందకపోవడంతో గమనార్హం. దీంతో వీరు సాక్షరభారత్ కేంద్రాలను ఎలా నిర్వహించి ఉంటారో అర్థమవుతోంది.

అక్రమాలు జరిగితే చర్యలు

– జయప్రదమ్మ, డీడీవో

గతంలో నిర్వహించిన పరీక్షల్లో 'సి' గ్రేడులో ఉత్తీర్ణత సాధించిన వారికి ఆదివారం పరీక్షలు నిర్వహిస్తున్నాం. దీనికి అన్నిరకాల చర్యలు తీసుకున్నాం. నియమ నిబంధనల ప్రకారం పరీక్షలు నిర్వహించేందుకు ఎంసీవోలకు ఆదేశాలు ఇచ్చాం. ఎక్కడైనా అక్రమాలు జరిగితే వారిపై కఠినంగా వ్యవహరిస్తాం.

నేడు వయోజనులకు పరీక్షలు

జిల్లావ్యాప్తంగా సాక్షరభారత్ ఆధ్వర్యంలో వయోజనులకు ఆదివారం పరీక్ష జరగనుంది. ప్రతి గ్రామ పంచాయతీ నుంచి 20 మంది వయోజనుల నుంచి పరీక్షలు రాయించేందుకు అధికారులు సిద్ధం చేశారు. జిల్లావ్యాప్తంగా సగటున 10 నుంచి 12 మంది చేత ప్రతి గ్రామ పంచాయతీలో పరీక్షలు రాయించాలని చూస్తున్నారు. గత ఆరు విడతలను పరిశీలిస్తే చాలా ప్రాంతాల్లో వయోజనులు పరీక్షలు రాసిన దాఖలాలే లేవు. ఫలితంగా అక్షరాస్యత ఏమాత్రం మెరుగుపడడం లేదు. రాష్ట్రవ్యాప్తంగా పరిశీలిస్తే జిల్లా ఇంకనూ వెనుకే ఉండడం గమనార్హం. ఈ నేపథ్యంలో ఇకనైనా అధికారులు పక్కాగా వ్యవహరించి వయోజనుల చేత అక్షరాలు దిద్దించి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాల్సిన అవసరం ఉంది.



సమన్వయకర్తలకు పరీక్ష సామగ్రి అందిస్తున్న అధికారులు

దీర్ఘకాలిక సెలవులో ఎల్లెల్సీ ఈఈ

☛ చెంగయ్య కుమార్‌కు అదనపు బాధ్యతలు



చెంగయ్యకుమార్..ఈఈ.

కర్నూలు జలమండలి, న్యూస్‌టుడే: దిగువ కాల్వకు ఎప్పుడు సాగునీరు వస్తుందా? అని రైతులు ఆశగా ఎదురు చూస్తుండగా వారికి చేదోడుగా ఉండాల్సిన జలవనరుల శాఖ ఇంజినీర్లు విధుల నిర్వహణకు ముందువెనుకా ఆలోచిస్తున్నారు. దిగువకాల్వ కింద 1.55 లక్షల ఎకరాల ఆయకట్టు ఉంది. తుంగభద్ర జలాశయం నుంచి ఈ ఏడాది ఇప్పటివరకు పంటలకు సాగునీరు విడుదల కాలేదు. రైతుల సమస్యలు పట్టించుకోవడం అటుంచి విధులు నిర్వర్తించేందుకు ఇంజినీర్లు తర్జనభర్జనలు పడుతున్నారు. దిగువకాల్వ ఈఈ మగ్బుల్ అహమ్మద్ ఈనెల 20 నుంచి 40 రోజులపాటు దీర్ఘకాలిక సెలవులో వెళ్తున్నారు. ఆయనకు ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. అయితే ఈ స్థానంలో జలమండలి కార్యాలయంలో డిప్యూటీ ఎస్‌ఈగా పనిచేస్తున్న గిరిశేఖర్‌కు ఎల్లెల్సీ ఈఈగా అదనపు బాధ్యతలు అప్పగిస్తూ ఈఎన్‌సీ ఉత్తర్వులు జారీ చేశారు. తాను ఎల్లెల్సీ ఈఈ బాధ్యతలు నిర్వహించలేనని, గతంలో ఎప్పుడూ క్షేత్రస్థాయిలో పని చేయలేదని, అందువల్ల తనను మినిహాయించాలని ఆయన ఎస్‌ఈని కోరారు. ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు విధులు నిర్వర్తించాల్సిందేనని ఎస్‌ఈ ఆదేశించడంతో ఆయన ఒత్తిడిచేస్తే సెలవులో వెళతానని చెప్పినట్లు సమాచారం. బాధ్యతలు ఎవరికి అప్పగించాలో అర్థంకాక ఎస్‌ఈ ప్రభుత్వానికి మరో లేఖ రాశారు. చివరకు కర్నూలు ఎంఐ ఈఈ చెంగయ్యకుమార్‌కు అదనపు బాధ్యతలు ఇవ్వాలని ప్రతిపాదించగా ఆమేరకు బాధ్యతలు అప్పగిస్తూ శనివారం ఈఎన్‌సీ ఉత్తర్వులు జారీచేశారు.

జిల్లా అధికారి నివేదిక కోరిన ఎన్నికల సంఘం

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే: మంత్రి ఆదినారాయణ రెడ్డి దళితులపట్ల అనుచిత వ్యాఖ్యలు చేశారని, ఆయనపై చర్యలు తీసుకోవాలని వైకాపా అభ్యర్థి శిల్పా చంద్రమోహన్‌రెడ్డి ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేశారు. దీనిపై ఎన్నికల సంఘం స్పందించింది. మంత్రి ఆదినారాయణరెడ్డి అనుచిత వ్యాఖ్యలపై నివేదిక సమర్పించాలని ఎన్నికల సంఘం జిల్లా ఎన్నికల అధికారి ఎస్.సత్యనారాయణను కోరింది. ఈమేరకు శనివారం ఉత్తర్వులు వచ్చాయి. జగన్ సభలకు దేశం అడ్డంకులు, అందరినీ వంచించిన బాబుకు బుద్ధి చెప్పాలి, ఓటమి భయంతోనే వందలకోట్లు పంపిణీ, జగన్‌పై దాడిని ఇంకా పెంచాలి అనే శీర్షికలతో ఈనెల 16న, 18న సాక్షి పత్రికలో కథనాలు ప్రచురితం కాగా వీటిపైనా ఎన్నికల సంఘం జిల్లా ఎన్నికల అధికారిని వివరణ కోరింది. జిల్లా ఎన్నికల అధికారి, ఎంసీఎంసీ కమిటీ సభ్యులు వీటిని క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. వీటిని పెయిడ్ న్యూస్‌గా పరిగణిస్తూ వైకాపా అభ్యర్థి శిల్పా మోహన్‌రెడ్డికి తాఖీదులు ఇవ్వనున్నట్లు సమాచారం.

పనిచేసే కంపెనీలో వ్యక్తి బలవన్మరణం

బాలానగర్, న్యూస్‌టుడే: తాను పనిచేసే కంపెనీలో ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన బాలానగర్ ఠాణా పరిధిలో జరిగింది. ఎస్.ఐ. రవికిరణ్ కథనం ప్రకారం.. కర్నూలుకు చెందిన శ్రీధర్‌రావు(38) ఏడేళ్లుగా చింతల్‌లో ఉంటూ బాలానగర్‌లోని ఎంటీఏఆర్‌లో ఫిట్టర్‌గా పనిచేస్తున్నాడు. పెళ్లి చేసుకునేందుకు గత నెలలోనే నిశ్చితార్థం జరిగింది. అప్పటి నుంచి ఎవరితో మాట్లాడకుండా బాధపడుతున్నాడు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నాయంటూ పలువురి వద్ద ప్రస్తావించాడు. శుక్రవారం విధులకొచ్చిన శ్రీధర్‌రావు యధావిధిగా కంపెనీ చొక్కా ధరించాడు. తర్వాత నుంచి అతను కనిపించక పోవడంతో సాయంత్రం ఇది గమనించిన తోటి కార్మికులు వెతగ్గా ఎక్కడా కనిపించలేదు. దీంతో అతని చొక్కాను పరిశీలించగా అందులో ఒక చిట్టీ దొరికింది. బాత్రూం సమీపంలోని సంపులో దూకి ఆత్మహత్య చేసుకుంటున్నానని రాసి ఉంది. దీంతో కార్మికులు అక్కడ గమనించగా బయట చెప్పులు కనిపించాయి. యాజమాన్యానికి సమాచారం ఇవ్వడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

ఆలయ సన్నిధిలో మహిళ మృతి



మృతి చెందిన మహిళ

ఆర్.ఎస్.రంగాపురం(బేతంచెర్ల), న్యూస్‌టుడే : మండల పరిధిలోని ఆర్.ఎస్.రంగాపురం గ్రామ శివారులో వెలసిన మద్దిలేటి స్వామి దేవస్థానంలో శనివారం గుర్తు తెలియని మహిళ మృతి చెందారు. ఆయా వివరాలను పోలీసులు వెల్లడించారు. గుర్తుతెలియని మహిళ(60) మహిళ శుక్రవారం మద్దిలేటి స్వామి దర్శనార్థం వచ్చారు. సాయంత్రం దేవస్థానంలో నూతనంగా నిర్మిస్తున్న 60 గదుల కాటేజీ నిర్మాణంలో ఉన్న ఒక గదిలో పడుకొన్నారు. ఆ నిద్రలోని మృతి చెందారు. అనంతరం ఆలయ సిబ్బంది పోలీసులకు సమచారం ఇచ్చారు. పోలీసులు వెళ్లి మహిళ మృతదేహాన్ని పరిశీలించారు. మహిళ వంకాయ పూత రంగు రవిక, చిలక పచ్చ చీర ధరించారు. ఆమె పక్కన కట్టెల సంచి, దుస్తులు ఉన్నట్లు పోలీసులు తెలిపారు. మృతి చెందిన మహిళ పేరు, ఊరు తెలియరాలేదు. అనారోగ్యంతో మృతిచెందారా? ఇతర కారణాలేవైనా ఉన్నాయా? అనే విషయాలపై పూర్తి వివరాలు తెలియ రావాల్సి ఉందని ప్రధాన రక్షకభటుడు ప్రతాప్‌రెడ్డి తెలిపారు. మృతదేహాన్ని పరీక్ష నిమిత్తం బనగానపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి, కేసు నమోదు చేసినట్లు వివరించారు.

స్వచ్ఛ విద్యాలయ పురస్కార్‌కు ఎంపిక

వీరారెడ్డిపల్లె (శిరువెళ్ల), న్యూస్‌టుడే : 2016,17కు గాను జాతీయస్థాయిలో స్వచ్ఛవిద్యాలయ పురస్కార్‌కు వీరారెడ్డిపల్లెలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయురాలు అలివేలమ్మ పేర్కొన్నారు. శనివారం స్థానిక పాఠశాలలో ఆమె మాట్లాడుతూ కొన్నేళ్లుగా పాఠశాల 10వ తరగతి ఫలితాల్లో 100 శాతం ఉత్తీర్ణత సాధిస్తోందని ఈ ఏడాది పాఠశాల విద్యార్థి ట్రిబుల్ ఐటీ సాధించినట్లు తెలిపారు. పాఠశాల సాధిస్తున్న ప్రగతి, మౌలిక సదుపాయాలు తదితర ఎనిమిది అంశాల్లో అత్యుత్తమ పనితీరు కనబర్చినందుకు జిల్లా నుంచి ఎంపికయ్యిందన్నారు. సెప్టెంబర్ 1న దిల్లీలో జరిగే కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు స్వచ్ఛ విద్యాలయ పురస్కారం అందుకోనున్నట్లు తెలిపారు.



వీరారెడ్డిపల్లె జడ్పీ ఉన్నత పాఠశాల

ఆర్టీసీకి కృష్ణా పుష్కరాల బకాయిల విడుదల

కర్నూలు నగరం, న్యూస్‌టుడే: ఆర్టీసీకి రావాల్సిన కృష్ణా పుష్కరాల బకాయి సొమ్మును ప్రభుత్వం చెల్లించింది. దీనికితోడు కార్పొరేషన్లలో పనిచేసే ఉద్యోగులు, అధికారులకు 58 ఏళ్ల నుంచి 60 ఏళ్లకు సర్వీసును పెంచుతూ ప్రభుత్వం విడుదల చేయనుంది. ఈఏడాది జూన్ 30న పదవీవిరమణ చేసిన ఉద్యోగులకు మరో రెండేళ్లపాటు తిరిగి విధులు నిర్వహించేందుకు ప్రభుత్వం అవకాశం కల్పించనుంది. గతేడాది ఆగస్టు 12 నుంచి 23 వరకు నిర్వహించిన కృష్ణా పుష్కరాల్లో ఆర్టీసీ సేవలు అందించింది. శ్రీశైలం, సంగమేశ్వరం దేవస్థానాల వద్ద భక్తులను చేరవేయడంలో ఆర్టీసీ తనవంతు కృషిచేసింది. పుష్కరాల్లో ఆర్టీసీ 7 లక్షల కి.మీ ప్రయాణించి 4.90 లక్షల మందిని గమ్యస్థానాలకు చేర్చడంతో రూ.2.70 కోట్ల రాబడి సాధించింది. 12 రోజులపాటు శ్రీశైలంలోని యజ్ఞవాటికి నుంచి లింగాలగట్టు పుష్కరఘాట్ వరకు 1.57 లక్షల కి.మీ ప్రయాణించి 4 లక్షలమంది ప్రయాణికులను, కపిలేశ్వరం నుంచి సంగమేశ్వరం వరకు 41,900 కి.మీ ప్రయాణించి 4.05 లక్షల మంది ప్రయాణీకులను ఆర్టీసీ చేరవేసింది. పుష్కర భక్తులను ఉచితంగా చేరవేయగా ఇందుకు సంబంధించిన బకాయి మొత్తం రూ1.20 కోట్లు విడుదల చేస్తూ ఉత్తర్వు జారీచేసింది. రాష్ట్రవ్యాప్తంగా రూ.29.50 కోట్ల నిధులకు ప్రభుత్వం ఆర్టీసీకి విడుదల చేసింది. ఈమేరకు ప్రభుత్వ కార్యదర్శి సుమితాదాస్ ద్వారా ఉత్తర్వులు జారీచేశారు.

ఉప ఎన్నికకు పటిష్ఠ ఏర్పాట్లు

- జిల్లా ఎన్నికల అధికారి సత్యనారాయణ



వీవీ ప్యాడ్ గురించి వివరిస్తున్న జిల్లా ఎన్నికల అధికారి

నంద్యాల పట్టణం, న్యూస్‌టుడే: నంద్యాల ఉప ఎన్నికకు పటిష్ఠ ఏర్పాట్లు చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి సత్యనారాయణ తెలిపారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో ప్రిసైడింగ్ అధికారితోపాటు ఇతర అధికారులను విధుల్లో నియమిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. స్థానిక ఆర్డీవో కార్యాలయంలో శనివారం సాయంత్రం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో రిటర్నింగ్ అధికారి ప్రసన్న వెంకటేశ్‌తో కలసి సత్యనారాయణ మాట్లాడారు. ఈవీఎం బ్యాలెట్, కంట్రోల్ యూనిట్లను ఏర్పాటు చేస్తున్నామన్నారు. రాష్ట్రంలో తొలిసారిగా నంద్యాల ఉప ఎన్నికల్లోనే వీవీ ప్యాడ్‌లను ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఓటరు తాము ఎవరికి ఓటు వేశామో తెలుసుకునే విధంగా ఇందులో ఏర్పాటు ఉంటుందన్నారు. ఈ విధానంపై ప్రజల్లో అపోహలు ఉన్నాయని, అవి నిజం కాదన్నారు. కేవలం ఓటు వేసిన ఓటరుకు మాత్రమే తెలుస్తుందని ఇతరులకు ఎవరికీ తెలియదన్నారు. నియోజకవర్గంలోని 255 పోలింగ్ కేంద్రాల్లో కేవలం 40 మాత్రమే సాధారణ కేంద్రాలని, మిగతా 215 సున్నిత, సమస్యాత్మక కేంద్రాలుగా గుర్తించామన్నారు. 14 చెక్‌పోస్టులను ఏర్పాటు చేసి విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. శుక్రవారం వరకు రూ.24.75 లక్షల నగదును స్వాధీనం చేసుకున్నామని, శనివారం మరో రూ.40 లక్షలు పట్టుబడిందన్నారు. 1,405 గ్రాముల బంగారాన్ని కూడా స్వాధీనం చేసుకున్నామన్నారు. డబ్బు వినియోగం జరగకుండా ఎన్నికల వ్యయ గణాంక పరిశీలకులను నియమించామన్నారు. నియోజకవర్గాన్ని 20 సెక్టార్లుగా విభజించి ఒక్కొక్క సెక్టారుకు జిల్లా స్థాయి అధికారిని నియమించామన్నారు. 22వ తేదీ నాటికే సిబ్బందికి పోలింగ్ సామగ్రిని ఇచ్చి బస్సుల్లో పంపనున్నట్లు పేర్కొన్నారు. కేంద్రాల్లో ర్యాంపులు ఏర్పాటు చేశామని, పోలింగ్ సిబ్బంది ఇబ్బందులు పడకుండా అన్ని ఏర్పాట్లు, వసతులు చేస్తున్నట్లు తెలిపారు. ఓటరు గుర్తింపు కార్డునుగాని, ఓటరు స్లిప్పుగాని చూపించి ఓటు హక్కును వినియోగించుకోవచ్చునని ఆయన వివరించారు.

ప్రతిఅంశాన్ని సూక్ష్మంగా పరిశీలించాలి

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే: నంద్యాల ఉప ఎన్నిక రోజున సూక్ష్మపరిశీలకులు అత్యంత జాగ్రత్తగా అప్రమత్తతో పనిచేయాలని సాధారణ పరిశీలకులు హిమాన్షు జ్యోతి చౌదరి అన్నారు. శనివారం స్థానిక సునయన ఆడిటోరియంలో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సత్యనారాయణ అధ్యక్షతన సూక్ష్మపరిశీలకులకు రెండోదఫా శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణలో ఎన్నికల పరిశీలకులు, జిల్లా ఎన్నికల అధికారి, ఆర్డీవోలు సీహెచ్ ఓబులేసు, డి.హుసేన్‌సాహెబ్, జడ్పీ సీఈవో ఈశ్వర్, నోడల్ అధికారి ఆనంద్ నాయక్, సూక్ష్మపరిశీలకులైన బ్యాంకు ఉద్యోగులు పాల్గొన్నారు. ఈనెల 23న ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ జరుగుతుందని, గంటముందు మాక్ పోల్ నిర్వహించేలా చూడాలని పరిశీలకులు, సూక్ష్మ పరిశీలకులకు సూచించారు. ఇందులో కనీసం 50 మంది ఓట్లు వేయాలన్నారు. ఎన్నికల మార్గదర్శకాలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు ఉంటాయన్నారు. ఓటరు పోలింగ్ కేంద్రంలో ఫలానా వ్యక్తికి ఓటేశానని బహిర్గతం చేయరాదని అలాచేస్తే మూడు నెలల జైలుశిక్ష ఉంటుందన్నారు. కేంద్ర బలగాలు కేంద్రం బయట విధులు నిర్వర్తిస్తున్నాయా లేదా పర్యవేక్షిస్తూ పోలింగ్‌కు అంతరాయంలేకుండా చూడాలన్నారు. ఎన్నికల సంఘం ఇచ్చిన పాస్‌లు ఉంటేనే పాత్రికేయులను కేంద్రంలోకి అనుమతించాలని, ఓటింగ్ కంపార్ట్‌మెంట్‌లోకి పోలింగ్ సిబ్బంది వెళ్లకుండా చూడాలన్నారు. సూక్ష్మపరిశీలకులు ప్రతి అంశాన్ని నమోదు చేసుకోవాలని, పోలింగ్ ముగిసిన తర్వాత ఎన్నికల పరిశీలకులకు నివేదించాలని జిల్లా ఎన్నికల అధికారి ఎస్.సత్యనారాయణ సూచించారు.



కర్నూలు : పాల్గొన్న సూక్ష్మ పరిశీలకులు

గోస్పాడులో ఐజీ, డీఐజీ పర్యటన



యాలూరులో సీఐ,ఎస్సైలకు సూచనలు ఇస్తున్న ఐజీ

గోస్పాడు(ఆళ్లగడ్డ), న్యూస్‌టుడే: రాయలసీమ జోన్ ఐజీ మహమ్మద్ ఇక్బాల్, డీఐజీ ఘట్టమనేని శ్రీనివాస్ శనివారం గోస్పాడు మండలంలో పర్యటించారు. ఈ సందర్భంగా శిరువెళ్ల సీఐ యుగంధర్, గోస్పాడు ఎస్సైలతో ప్రతీ గ్రామంలోనూ చర్చించారు. పోలింగు బూత్‌ల వివరాలు, ఆయా గ్రామాల్లోని సమస్యలపై చర్చించారు. ఎన్నికల ప్రచారంలో, పోలింగు సమయంలో ఆయా గ్రామాల్లో గతంలో జరిగిన అవాంఛనీయ ఘటలపై ఆరా తీశారు.

పాత అధికారుల సహకారం

గోస్పాడు(ఆళ్లగడ్డ), న్యూస్‌టుడే: ఎన్నికలను అటు రాజకీయ పార్టీలే కాకుండా పోలీసులూ ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నట్లు కన్పిస్తుంది. ఎన్నికలను ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా నిర్వహించేందుకు అవసరమైన ఏ చిన్న అవకాశాన్నీ వదులుకోవడం లేదు. శనివారం గోస్పాడు పర్యటనలో ఐజీ, డీఐజీ వెంట గతంలో ఇక్కడ డీఎస్పీగా పనిచేసిన ఈశ్వరరెడ్డి, శిరువెళ్ల సీఐలుగా పనిచేసిన ప్రభాకర్‌రెడ్డి, శ్రీనివాసరెడ్డి ఉన్నారు. ఈ ముగ్గురు అధికారులకు గోస్పాడు గురించి పూర్తి అవగాహన ఉండడం గమనార్హం

88.69% ఓటరు స్లిప్పుల పంపిణీ పూర్తి

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే: ఈనెల 23న జరగనున్న నంద్యాల ఉప ఎన్నికకు సంబంధించి ముందస్తు ఏర్పాట్లు ఊపందుకున్నాయి. 2,18,858 మంది ఓటర్లు ఉండగా వారి పేరుతో ఓటరు స్లిప్పులను ముద్రించారు. మొత్తం 255 పోలింగ్ కేంద్రాల పరిధిలో ఇప్పటి వరకు 1,94,110 (88.69%) మంది ఓటర్లకు బీఎల్‌వోలు ఇంటింటికి తిరిగి వాటిని పంపిణీ చేశారు. 24,748 మంది ఓటర్లకు పంపిణీ చేయాల్సి ఉంది. ఒకటిరెండు రోజుల్లో పంపిణీ పూర్తి కానుందని డీఆర్వో గంగాధర్‌గౌడ్ శనివారం తెలిపారు. ఓటరు స్లిప్పులతోపాటు వీవీపాట్స్ కరపత్రాలు ఓటర్లకు అందజేస్తున్నట్లు ఆయన వివరించారు. పంపిణీ వందశాతం పూర్తయిన తర్వాత ఆబ్‌సెంట్, షిఫ్టెడ్, డెత్ (ఏఎస్‌డీ) ఓటరు జాబితాను సిద్ధం చేస్తామని, వీటితోపాటు డబుల్ ఓటర్లు ఇందులో పొందుపరుస్తామని, ఈజాబితాలో ఉన్నవారు ఓటేసేందుకు అనర్హులన్నారు. పోలింగ్‌కు ముందురోజు ఎన్నికల మెటీరియల్ పంపిణీ చేసే క్రమంలో ఓటరు జాబితా, ఏఎస్‌డీ జాబితాను పీవోకు అందజేస్తున్నట్లు చెప్పారు.





మాట్లాడుతున్న ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ

ఓటు అడిగే నైతిక హక్కు వైకాపా, తెదేపాకు లేదు

నంద్యాల, న్యూస్‌టుడే : ఎస్సీ వర్గీకరణ విషయంలో ఇచ్చిన మాటను తప్పిన ముఖ్యమంత్రి చంద్రబాబు, వర్గీకరణలో మాదిగలకు జరిగిన అన్యాయాన్ని ప్రశ్నించ లేని ప్రతిపక్ష నేత జగన్మోహన్ రెడ్డికి మాదిగలను ఓటు అడిగే నైతిక హక్కు లేదని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ అన్నారు. నంద్యాలలో శనివారం ఆయన మాట్లాడారు. ఎన్నో సందర్భాల్లో వర్గీకరణ చేసి పెద్ద మాదిగను అవుతానని హామీ ఇచ్చిన చంద్రబాబు నాయుడు అధికారంలోకి వచ్చిన తర్వాత విస్మరించి, వర్గీకరణ వ్యతిరేక శక్తులను ప్రోత్సహిస్తున్నారని మండిపడ్డారు. మాదిగల సాయంతో తెలంగాణలో పాదయాత్ర చేసి, ఆంధ్రప్రదేశ్‌లో ఎన్నికల్లో గెలిచి ప్రస్తుతం మాదిగలు సమావేశాలు కూడా జరుపుకోకుండా అడ్డుకుంటున్నారని ఆరోపించారు. దివంగత వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఆశయాలను నెరవేరుస్తామని చెబుతున్న జగన్ రాజశేఖర్ రెడ్డి ఎస్సీ వర్గీకరణను అసెంబ్లీలో తీర్మానం చేసినది మర్చిపోయారన్నారు. దాని గురించి నోరు మెదపని జగన్ ఓట్లు అడిగే హక్కు కోల్పోయారన్నారు. మా ఓటు మేమే వేసుకుంటాం అనే విధానంతో ఉప ఎన్నికలో ఎమ్మార్పీఎస్ అభ్యర్థిని నిలబెట్టామన్నారు. ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు ఉసురుపాటి బ్రహ్మయ్య మాదిగ మాట్లాడుతూ 24 గంటలు ముందుగానే అనుమతి కోరినా మందకృష్ణ మాదిగ ప్రచారానికి అనుమతి ఇవ్వకుండా ప్రభుత్వం కుట్ర పన్నిందన్నారు. అనంతరం అధికార ప్రతినిధి నరేంద్రబాబు మాట్లాడారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి ప్రచార సైడ్‌లైట్స్

నంద్యాల (చాగలమర్రి), న్యూస్‌టుడే:

★ నంద్యాల పాస్టర్స్, లీడర్స్ సంఘీభావ సమావేశాన్ని అభిరుచి మధు, పాస్టర్స్ వెల్ఫేర్ సంఘం అధ్యక్షుడు ప్రసాద్‌పాల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ★ ముఖ్యమంత్రి రాక ముందు ఎమ్మెల్యేలు డేవిడ్‌రాజు, దండి వీరాంజనేయులు, బుడ్డా రాజశేఖర్‌రెడ్డి, ఇండియన్ క్రిస్టియన్ రైట్ అధ్యక్షుడు పీకే వరప్రసాదు, ఎమ్మెల్సీ డొక్కా మాణిక్యవరప్రసాదు, ఉర్దూ అకాడమీ ఛైర్మన్ నౌమన్, లెదర్ ఇండస్ట్రీస్ కార్పొరేషన్ ఛైర్మన్ నిరీక్షన్‌బాబు, క్రిస్టియన్ సెల్ చిత్తూరు జిల్లా అధ్యక్షుడు ప్రవీణ్, పలువురు క్రైస్తవ మతపెద్దలు హాజరయ్యారు.

★ అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పాస్టర్స్, లీడర్స్ సంఘీభావ సమావేశానికి హాజరై అభ్యర్థి బ్రహ్మానందరెడ్డిని గెలపించాలని కోరారు.

★ ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా ది నంద్యాల ఫొటోగ్రాఫర్ల అసోసియేషన్ ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్యమంత్రి హాజరయ్యారు. ఈ సందర్భంగా కేకు కట్ చేసి ఫొటోగ్రాఫర్లకు తినిపించారు.

★ ఫొటోగ్రాఫర్ల సంఘం అధ్యక్షుడు చింతల వాసు, ఉపాధ్యక్షుడు జాకీర్, కార్యదర్శి మధు ముఖ్యమంత్రి దృష్టికి సమస్యలు తీసుకెళ్లారు.


రాష్ట్రంలో ఆర్యవైశ్యులకే ప్రాధాన్యం



మాట్లాడుతున్న శిద్దా రాఘవరావు

నంద్యాల (చాగలమర్రి), న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్రంలో ఆర్యవైశ్యులకు అత్యంత ప్రాధాన్యమిచ్చి కీలక పదవులు ఇచ్చారని, తెదేపా అభ్యర్థి విజయంలో ఆర్యవైశ్యులు కీలకపాత్ర పోషించాలని రాష్ట్ర మంత్రి శిద్దా రాఘవరావు పేర్కొన్నారు. శనివారం ఉదయం బొమ్మలసత్రం ఇండస్ట్రియల్ ఎస్టేట్‌లో వ్యాపారులు, ఆర్యవైశ్యులతో ఆత్మీయ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ. . ఆర్యవైశ్యులంటే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడికి అమితమైన ప్రేమ అన్నారు. తమిళనాడు రాష్ట్రంలో చట్టసభలకు ఒక్క ఆర్యవైశ్యుడు కూడా ప్రాతినిధ్యం వహించడం లేదని మంత్రి తెలిపారు. రాష్ట్రంలో ఆర్థిక ఇబ్బందులున్నప్పటికీ అనేక అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు. 12 ఏళ్ల కాంగ్రెస్ పాలనలో నంద్యాల అభివృద్ధి చేసిందేమీ లేదన్నారు. జగన్ అధికారంలోకి వస్తాడని కలలు కంటున్నారని విమర్శించారు. నంద్యాలను నందనవనంగా చూడాలంటే భూమా బ్రహ్మానందరెడ్డికి ఓటు వేసి గెలిపించాలని మంత్రి కోరారు.

పట్టుబడ్డ సొమ్ము ఆదాయపు పన్ను శాఖకు అప్పగింత



ఐటీ కార్యాలయం వద్ద వాహనం

నంద్యాల పట్టణం, న్యూస్‌టుడే: బనగానపల్లె మండలం పలుకూరులో పోలీసులు నిర్వహించిన సోదాలో పట్టుబడ్డ రూ.40.40 లక్షలను ఆదాయపు పన్ను శాఖకు అప్పగించారు. పట్టుబడ్డ సొమ్మును పోలీసు బందోబస్తు మధ్య రెవెన్యూ, పోలీసు అధికారులు ప్రత్యేక వాహనంలో శనివారం మధ్యాహ్నం ఆర్డీవో కార్యాలయానికి తెచ్చారు. పట్టుబడ సొమ్ముకు సంబంధించిన దస్త్రాన్ని బనగానపల్లె ఉప తహసీల్దారు శ్రీనివాసులకు అందించారు. సాధారణ లాంఛనాలు పూర్తి చేసిన అనంతరం నంద్యాల ఆదాయపు పన్ను కార్యాలయానికి తరలించారు. ఆదాయపు పన్ను అధికారి-1 నరసింహారెడ్డికి సంబంధిత మొత్తాన్ని అప్పగించారు. సంఘటన పూర్వాపరాలను అధికారులు ఆదాయపు పన్ను అధికారికి తెలిపారు. శాఖాపరమైన పరిమితులు, పట్టుబడ్డ సొమ్ముకు సంబంధించిన లావాదేవీలు తదితర విషయాలను ఆదాయపు పన్ను అధికారి పోలీసులకు వివరించారు. తరువాత ఈ సొమ్ముపై సంబంధిత శాఖ ప్రత్యేక నివేదిక తయారు చేసే పనిలో ఉంది.

జనరల్ స్టడీస్

భారతదేశ చరిత్ర

ప్రతిభ

భారత జాతీయోద్యమం

✪ వందేమాతర ఉద్యమానికి సంబంధించి కిందివాటిలో సరైన అంశం ఏది?
ఎ) ఆంధ్రాలో కాకినాడ బాంబు కేసు సంఘటన జరిగింది.
బి) తమిళనాడులో చిదంబరం పిళ్లై స్వదేశీ స్టీమ్ నావిగేషన్ కంపెనీని స్థాపించారు.
సి) ఆంధ్రాలో బిపిన్ చంద్రపాల్ ఉద్యమాన్ని ప్రచారం చేశారు.
డి) పి.సి. రే బెంగాల్ స్వదేశీ కెమికల్ స్టోర్స్ స్థాపించారు.
1) ఎ, బి సరైనవి 2) బి, సి సరైనవి
3) బి, సి, డి సరైనవి 4) అన్నీ సరైనవి
జవాబు: 3

'దేశ భక్తుల్లో రాజు'గా పేరుగాంచింది...?



\- రచయిత
బి. నాగరాజు
అసిస్టెంట్ ప్రొఫెసర్

1. భారతదేశంలో ఏర్పడిన తొలి రాజకీయ సంస్థ ఏది?
1) అకడెమిక్ అసోసియేషన్
2) బెంగాల్ భూస్వాముల సంఘం
3) బెంగాల్ బ్రిటిష్ ఇండియా సంఘం
4) బ్రిటిష్ ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ బెంగాల్

2. అకడెమిక్ అసోసియేషన్‌ను స్థాపించింది ఎవరు?
1) హెన్రీ డిరోజియో 2) చార్లెస్ డికెన్స్
3) థియోడర్ డికెన్స్ 4) సురేంద్రనాథ్ బెనర్జీ

3. కింది సంస్థలను, వాటి స్థాపక సంవత్సరాలతో జత చేయండి.
I) బెంగాల్ బ్రిటిష్ ఇండియన్ అసోసియేషన్ A) 1870
II) బొంబాయి అసోసియేషన్ B) 1853
III) మద్రాస్ నేటివ్ అసోసియేషన్ C) 1852
IV) పూనా సార్వజనిక సభ D) 1851
1) I-A, II-B, III-C, IV-D
2) I-B, II-A, III-D, IV-C
3) I-C, II-B, III-D, IV-A
4) I-D, II-C, III-B, IV-A

4. లండన్ ఇండియన్ అసోసియేషన్‌ను స్థాపించింది ఎవరు?
1) సురేంద్రనాథ్ బెనర్జీ 2) దాదాభాయ్ నౌరోజీ
3) ఎం.జి. రనడే 4) విలియం వెడ్డర్‌బర్న్

5. 1876 లో సురేంద్రనాథ్ బెనర్జీ ఎవరితో కలిసి ఇండియన్ అసోసియేషన్‌ను స్థాపించారు?
1) జి.వి. జోషి 2) ఆనందమోహన్ బోస్
3) శిశిర్‌కుమార్ ఘోష్ 4) కె.టి. తెలాంగ్

6. 1884 లో మద్రాస్ మహాజన సభను స్థాపించింది ఎవరు?
1) సుబ్రహ్మణ్య అయ్యర్ 2) సుబ్రహ్మణ్య భారతి
3) వాంఛి అయ్యర్ 4) గాజుల లక్ష్మీనరసు

7. ఆధునిక జాతీయతాభావ పితామహుడిగా ప్రసిద్ధిగాంచిన వ్యక్తి ఎవరు?
1) గాంధీజీ 2) స్వామి దయానంద
3) స్వామి వివేకానంద 4) దాదాభాయ్ నౌరోజీ

8. 'ఇల్బర్ట్ బిల్లు భారతీయులకు నేర్పిన గుణపాఠాన్ని విద్యావంతులైన భారతీయులెవరూ మర్చిపోరు' అని వ్యాఖ్యానించింది ఎవరు?
1) క్రిస్టోదాస్ పాల్ 2) సురేంద్రనాథ్ బెనర్జీ
3) దాదాభాయ్ నౌరోజీ 4) థాంప్సన్ గారట్

9. 1883 లో కలకత్తాలో ఇండియన్ నేషనల్ కాన్ఫరెన్స్ నిర్వహించింది ఎవరు?
1) ఎ.ఒ. హ్యూమ్ 2) గోపాలకృష్ణ గోఖలే
3) సురేంద్రనాథ్ బెనర్జీ 4) పండిత అయోధ్యనాథ్

10. భారత జాతీయ కాంగ్రెస్‌కు సంబంధించి సరికానిది?
1) రక్షక కవాట సిద్ధాంతాన్ని అమలు చేయడానికి హ్యూమ్ కాంగ్రెస్‌ను స్థాపించారు.
2) కాంగ్రెస్‌ను అల్ప సంఖ్యాక వర్గాల సంస్థగా విలియం వెడ్డర్‌బర్న్ వ్యాఖ్యానించారు.
3) కాంగ్రెస్ అంతాన్ని చూడటమే తన ధ్యేయం అని లార్డ్ కర్జన్ వ్యాఖ్యానించారు.
4) భారత జాతీయ కాంగ్రెస్ తొలి కార్యదర్శిగా ఎ.ఒ. హ్యూమ్ వ్యవహరించారు.

11. తొలి జాతీయ కాంగ్రెస్ సమావేశానికి హాజరైన సభ్యుల సంఖ్య?
1) 76 2) 78 3) 72 4) 79

12. భారత జాతీయ కాంగ్రెస్ చరిత్ర పుస్తక రచయిత?
1) ఎ.ఒ. హ్యూమ్ 2) డబ్ల్యూ.సి. బెనర్జీ
3) భోగరాజు పట్టాభి సీతారామయ్య
4) విలియం వెడ్డర్‌బర్న్

13. కింది అంశాలను జతపరచండి.
I) జార్జి యూలె A) మద్రాస్
II) బద్రుద్దీన్ త్యాబ్జి B) అలహాబాద్
III) సరోజినీ నాయుడు C) నాగ్‌పూర్
IV) పి. ఆనందాచార్యులు D) కాన్పూర్
1) I-A, II-B, III-C, IV-D
2) I-B, II-A, III-D, IV-C
3) I-B, II-A, III-C, IV-D
4) I-D, II-B, III-A, IV-C

14. 'ఇండియా' అనే పత్రికను ప్రారంభించింది ఎవరు?
1) విలియం వెడ్డర్‌బర్న్ 2) జార్జి యూలె
3) దాదాభాయ్ నౌరోజీ 4) చార్లెస్ బ్రాడ్‌లా

15. 1924 లో గాంధీజీ అధ్యక్షత వహించిన కాంగ్రెస్ సమావేశం ఏది?
1) వార్ధా 2) గయ 3) కలకత్తా 4) బెల్గాం

16. భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పుడు కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఉన్నదెవరు?
1) గాంధీజీ 2) నెహ్రూ
3) జె.బి. కృపలానీ
4) భోగరాజు పట్టాభి సీతారామయ్య

17. మితవాద యుగానికి సంబంధించి కిందివాటిలో సరైన అంశం?
1) గోపాలకృష్ణ గోఖలే మితవాద నాయకుడు.
2) ప్రార్థన, విజ్ఞప్తి, నిరసన విధానాలు అనుసరించారు.
3) వెల్బీ కమిషన్‌ను నియమించారు.
4) రొట్టె కోసం పోరాడిన మితవాదులు రాళ్లు కూడా సంపాదించ లేకపోయారని తిలక్ విమర్శించారు.

18. బ్రిటిష్ పాలనను భారతదేశం మీద నిరంతరం సాగుతున్న విదేశీ దండయాత్రగా వ్యాఖ్యానించింది ఎవరు?
1) దాదాభాయ్ నౌరోజీ 2) బాలగంగాధర తిలక్
3) లాలాలజపతిరాయ్ 4) బిపిన్ చంద్రపాల్

19. వాయిస్ ఆఫ్ ఇండియా పత్రికను, భారత తంతి సమాచార సంఘాన్ని స్థాపించింది ఎవరు?
1) దాదాభాయ్ నౌరోజీ 2) ఎ.ఒ. హ్యూమ్
3) గోపాలకృష్ణ గోఖలే 4) ఆర్.సి. దత్

20. భారత జాతీయ కాంగ్రెస్‌కు ఆ పేరు సూచించింది ఎవరు?
1) ఎ.ఒ. హ్యూమ్ 2) డబ్ల్యూ.సి. బెనర్జీ
3) దాదాభాయ్ నౌరోజీ 4) గోపాలకృష్ణ గోఖలే

21. బ్రిటన్ పార్లమెంటుకు ఎన్నికైన తొలి భారతీయుడిగా పేరొందిన దాదాభాయ్ నౌరోజీ ఏ నియోజకవర్గం నుంచి గెలిచారు?
1) సెంట్రల్ ప్రావిన్సిస్ 2) సెంట్రల్ ప్రిన్స్‌బరి
3) సెంట్రల్ బ్రిస్టల్ 4) ఏదీకాదు

22. 'స్వదేశీ' అనే పదాన్ని తొలిసారిగా తీర్మానించింది, ప్రతిపాదించింది ఎవరు?
1) అరవిందో ఘోష్ 2) స్వామి వివేకానంద
3) దాదాభాయ్ నౌరోజీ
4) స్వామి దయానంద సరస్వతి

23. 1892 భారత కౌన్సిళ్ల చట్టాన్ని 'బిక్షగాడి జీవితం లాంటిది' అని వ్యాఖ్యానించింది ఎవరు?
1) దాదాభాయ్ నౌరోజీ 2) సురేంద్రనాథ్ బెనర్జీ
3) గోపాలకృష్ణ గోఖలే 4) ఫిరోజ్ షా మెహతా

24. 'ఎ నేషన్ ఇన్ మేకింగ్' అనే గ్రంథ రచయిత ఎవరు?
1) సురేంద్రనాథ్ బెనర్జీ 2) బిపిన్ చంద్రపాల్
3) లాలాలజపతిరాయ్ 4) దాదాభాయ్ నౌరోజీ

25. మహారాష్ట్ర సోక్రటీస్‌గా బిరుదు పొందిన వ్యక్తి ఎవరు?
1) నానా ఫడ్నవీస్ 2) తిలక్
3) ఫిరోజ్ షా మెహతా 4) గోపాలకృష్ణ గోఖలే

26. రాజద్రోహ నేరంపై అరెస్ట్ అయిన తొలి భారతీయుడు ఎవరు?
1) తిలక్ 2) లాలాలజపతిరాయ్
3) భగత్‌సింగ్ 4) చంద్రశేఖర్ ఆజాద్



27. 1905 లో 'సర్వెంట్స్ ఆఫ్ ఇండియా సొసైటీ' అనే సంస్థను స్థాపించింది ఎవరు?
1) గోపాలకృష్ణ గోఖలే 2) తిలక్
3) భగత్‌సింగ్ 4) సురేంద్రనాథ్ బెనర్జీ

28. గోపాలకృష్ణ గోఖలేను 'భారతదేశపు వజ్రం'గా పేర్కొన్నది ఎవరు?
1) గాంధీజీ 2) తిలక్
3) దాదాభాయ్ నౌరోజీ 4) కె.ఎం. ఫణిక్కర్

29. 1905 లో అతివాదం తలెత్తడానికి కారణం కాని అంతర్జాతీయ సంఘటన ఏది?
1) ఇటలీ అబిసీనియా చేతిలో ఓడిపోవడం
2) రష్యా జపాన్ చేతిలో ఓడిపోవడం
3) రష్యాలో శూన్యవాదం తలెత్తడం
4) 1905 లో కర్జన్ బెంగాల్ విభజన చేయడం

30. 1858 విక్టోరియా మహారాణి ప్రకటనను భారతదేశంలో మానవ హక్కుల మాగ్నా కార్టాగా పేర్కొన్నది ఎవరు?
1) ఫిరోజ్ షా మెహతా 2) సురేంద్రనాథ్ బెనర్జీ
3) గోపాలకృష్ణ గోఖలే 4) దాదాభాయ్ నౌరోజీ

31. 'దేశ భక్తుల్లో రాజు'గా పేరొందిన జాతీయ నాయకుడు ఎవరు?
1) తిలక్ 2) లాలాలజపతిరాయ్
3) బిపిన్ చంద్రపాల్ 4) భగత్‌సింగ్

32. అమెరికా నుంచి హోంరూల్ ఉద్యమాన్ని నడిపిన నాయకుడు ఎవరు?
1) లాలాలజపతిరాయ్ 2) బాలగంగాధర తిలక్
3) బిపిన్ చంద్రపాల్ 4) దర్శి చెంచయ్య

33. 1906 లో కలకత్తాలో శివాజీ ఉత్సవాలను రాజకీయ పండుగగా నిర్వహించిన వ్యక్తి ఎవరు?
1) బిపిన్ చంద్రపాల్ 2) అరవిందో ఘోష్
3) బాలగంగాధర తిలక్ 4) ఎవరూ కాదు

34. వందేమాతరం (ఉర్దూ), పీపుల్ (ఆంగ్లం) పత్రికలను నిర్వహించింది ఎవరు?
1) బాలగంగాధర తిలక్ 2) బిపిన్ చంద్రపాల్
3) లాలాలజపతిరాయ్ 4) శిశిర్‌కుమార్ ఘోష్

35. భారతదేశ పారిశ్రామికాభివృద్ధికి 'పైసా ఫండ్' ఏర్పాటు చేసింది ఎవరు?
1) బాలగంగాధర తిలక్ 2) గోఖలే
3) లాలాలజపతిరాయ్ 4) సుభాష్ చంద్రబోస్

36. మాజినీ (ఇటలీ)ని తన రాజకీయ గురువుగా పేర్కొన్న అతివాద నాయకుడు ఎవరు?
1) లాలాలజపతిరాయ్ 2) బిపిన్ చంద్రపాల్
3) తిలక్ 4) లాలా హరదయాళ్

37. 'మనపై పడే ప్రతీ దెబ్బ ఆంగ్లేయులు స్వయంగా నిర్మించుకుంటున్న శవపేటికలోకి దిగుతున్న ఒక్కొక్క మేకు' అని వ్యాఖ్యానించింది ఎవరు?
1) ఆంధ్ర కేసరి 2) పంజాబ్ కేసరి
3) మైసూర్ పులి 4) లోకమాన్య

38. సర్వెంట్స్ ఆఫ్ పీపుల్ సొసైటీని 1921 లో స్థాపించిన నాయకుడు ఎవరు?
1) మదన్ మోహన్ మాలవీయ
2) లాలాలజపతిరాయ్
3) అరవిందో ఘోష్ 4) గోపాలకృష్ణ గోఖలే

39. న్యూ ఇండియా అనే ఆంగ్ల వార పత్రికను స్థాపించింది ఎవరు?
1) అనిబిసెంట్ 2) బిపిన్ చంద్రపాల్
3) అరవిందో ఘోష్ 4) అంబేద్కర్

40. పాండిచ్చేరి యోగిగా పేరొందిన అతివాది ఎవరు?
1) లాలాలజపతిరాయ్ 2) రవీంద్రనాథ్ ఠాగూర్
3) అరవిందో ఘోష్ 4) బాలగంగాధర తిలక్

41. వందేమాతర ఉద్యమ కాలంలో 'అమర్‌సోనార్ బంగ్లా' గీతాన్ని రచించింది ఎవరు?
1) బంకించంద్ర ఛటర్జీ 2) రవీంద్రనాథ్ ఠాగూర్
3) అరవిందో ఘోష్ 4) లాలాలజపతిరాయ్

42. ఇండియన్ నేషనలిజం అనే గ్రంథ రచయిత ఎవరు?
1) తిలక్ 2) అరవిందుడు
3) రవీంద్రనాథ్ ఠాగూర్ 4) బిపిన్ చంద్రపాల్

43. వందేమాతర ఉద్యమ కాలంలో నెలకొల్పిన బెంగాల్ జాతీయ కళాశాల తొలి ప్రిన్సిపాల్ ఎవరు?
1) సుభాష్ చంద్రబోస్ 2) రవీంద్రనాథ్ ఠాగూర్
3) అరవిందో ఘోష్ 4) రాస్‌బిహారీ బోస్

44. ఏ రోజును జాతీయ సంతాప దినంగా పాటిస్తారు?
1) 1905 అక్టోబరు 6 2) 1905 అక్టోబరు 16
3) 1919 ఏప్రిల్ 6 4) 1909 ఏప్రిల్ 16

45. భారతదేశంలో పబ్లిక్ సర్వీస్ కమిషన్‌ను ఎప్పుడు ఏర్పాటు చేశారు?
1) 1853 2) 1883 3) 1886 4) 1892

46. భారత జాతీయ కాంగ్రెస్ తొలి నామం?
1) ఇండియన్ యూనియన్
2) ఇండియన్ అసోసియేషన్
3) ఇండియన్ నేషనల్ యూనియన్
4) ఇండియన్ నేషనల్ లీగ్

47. 1909 నాటి ఆలీపూర్ బాంబు కేసులో అరెస్టయిన అరవిందో ఘోష్‌ను నిర్దోషిగా నిరూపించింది ఎవరు?
1) చిత్తరంజన్ దాస్ 2) మోతీలాల్ నెహ్రూ
3) జవహర్‌లాల్ నెహ్రూ 4) తేజ్‌బహదూర్ సప్రూ

48. ది లైఫ్ డివైన్, సావిత్రి గ్రంథాలను రచించింది ఎవరు?
1) అరవిందుడు 2) రవీంద్రుడు
3) తిలక్ 4) సుబ్రహ్మణ్య భారతి

49. ఢిల్లీలో స్వదేశీ/ వందేమాతర ఉద్యమానికి నాయకత్వం వహించిన వ్యక్తి ఎవరు?
1) తిలక్ 2) జోగేష్ చంద్ర ఛటర్జీ
3) సయ్యద్ హైదర్‌రజా 4) మోతీలాల్ నెహ్రూ

50. 1905 జులై 19 న బెంగాల్ విభజన జరిగింది. ఇది ఎప్పటి నుంచి అమల్లోకి వచ్చింది
1) 1905 అక్టోబరు 16 2) 1906 అక్టోబరు 16
3) 1905 ఏప్రిల్ 6 4) 1906 ఏప్రిల్ 6

51. 1905 లో బెనారస్‌లో జరిగిన మొట్టమొదటి భారత పరిశ్రమల సమావేశానికి అధ్యక్షత వహించింది ఎవరు?
1) లాలాలజపతిరాయ్ 2) ఎన్.ఎం. లొఖాండే
3) రమేష్‌చంద్ర దత్ 4) దాదాభాయ్ నౌరోజీ

జవాబులు

1-2	10-2	19-2	28-2	37-2	46-3
2-1	11-3	20-3	29-4	38-2	47-1
3-4	12-3	21-2	30-2	39-2	48-1
4-2	13-2	22-3	31-1	40-3	49-3
5-2	14-3	23-4	32-1	41-2	50-1
6-1	15-4	24-1	33-3	42-4	51-3.
7-3	16-3	25-4	34-3	43-3	
8-4	17-4	26-1	35-1	44-2	
9-3	18-1	27-1	36-1	45-3	

- Reddi Guruswamy

Q: Sir, I want to improve myself in good English. Please tell me the essay writing skill (is there any tricks).

A: First, plan your essay. That is, write down all the points you wish to include in your essay. Look at all the points carefully. If you find two or more points of the same kind, put them all together at one place, and renumber all the points. Then prepare a rough copy of the essay you want.

★ **Remember:** It should begin with an introduction of the topic. Suppose you are writing an essay on 'Corruption in India'. You begin with the definition of corruption, write how many forms of corruption can be there. In the next paragraph, explain each form of corruption. Then in the next para, write about the type of corruption that is most prevalent in India. In each paragraph, give specific examples of corruption of each type in India. Discuss them thoroughly. Then in the next paragraph, suggest the ways and means of eradicating corruption in India. Mention further, how long it will take to root out corruption in India. The last para is the concluding para, where you summarize the points you have discussed in detail. This is how you go about writing an essay. It, however, needs a lot of practice.

Pillalamarri Ashok

Q: Sir, where should we use "due to, owing to, because of"?

A: In the present-day English, you can use all of them anywhere you like, including at the beginning of a sentence.

Eg: Due to heavy rain, the college has been closed = Owing to heavy rain the college has been closed = Because of heavy rain, the college has been closed.

ప్రతిభ

SPOKEN ENGLISH 954

మీ ప్రశ్నలు పంపాల్సిన చిరునామా...

స్పోకెన్ ఇంగ్లిష్, ప్రతిభ విభాగం,
ఈనాడు కార్యాలయం, రామోజీ ఫిల్మ్ సిటీ,
అనాజ్‌పూర్, రంగారెడ్డి జిల్లా.

Email your questions to: pratibhadesk@eenadu.net



Writer

- M. Suresan

I would rather die than...



- T. Parshuram, Karimnagar

Q: Sir, kindly explain about would and over. I can't understand both of them how to use.

A: Please note that explain is not followed by about. It is just 'explain'.

Uses of would:

1) In indirect speech, mostly would is used as the past form of will.

Eg: He said, 'I will come'. Indirect speech: He said that he would come.

2) 'Would' in the question form expresses a formal and polite request (విన్నపం).

Eg: Would you lend me your pen please?

3) 'Would' is sometimes used with the meaning of wish (కోరిక).

Eg: I would he were here now. (= I wish he were....).

4) 'Would' sometimes expresses a preference (ఒకదానికంటే ఇంకొకదాన్ని ఎక్కువ ఇష్టపడటం).

Eg: I would rather die than tell a lie.

5) 'Would' is used for unreal situations (ప్రస్తుతం అసాధ్యమైనవి).

Eg: I would like to visit America. (not possible right now).

6) It expresses an improbable (ఇప్పుడు జరగని) condition:

Eg: If he came here now, I would be happy. (No chance of his coming here now, and no chance of my feeling happy)

7) 'Would' with 'not' means refusal to do something.

Eg: I would never do that in my life (ఎప్పటికీ చేయను).

- Sanjeev Naddunuri

Q: Sir please say in English -
వాళ్లు మా అందరినీ ఔట్ చేశారు.

A: They got / had all of us out.

'స్పోకెన్ ఇంగ్లిష్' పాత సంచికల కోసం చూడండి..

www.eenadupratibha.net

- Eswar

Q: Sir can we use 'as' after words like elected, considered, called and, appointed?

Ex: Eswar was appointed as CEO.

A: Usually 'as' is not used after, appoint, call, consider, elect and promote. However, nowadays, as is being used after 'appoint, elect and promote'. Strictly speaking it is wrong. The proper sentence is, 'Eswar was appointed CEO'.

Q: Sir can we use gerund after verbs like enjoy, admit, deny, stop, appreciate, regret, avoid and consider?

A: Enjoy, admit, deny and stop - these verbs are usually followed by either a noun or an '-ing' form (gerund).

Eg: I enjoyed the trip (noun).

★ I enjoyed spending (gerund) time with my friend. So is the case with admit, deny and stop.

Eg: a) He admitted his mistake (noun) / He admitted committing (gerund) the crime.

b) He denied participation (noun) in the party. He denied participating (gerund) in the crime. Sometimes 'deny' is followed by a clause beginning with 'that'.



Eg: He denied that he had stolen the book.

c) He has stopped his morning walks (noun). He has stopped taking (gerund) walking in the mornings.

★ Same is the case with appreciate, regret, avoid, and consider.

- Ashok Pyarasani

Q: Sir, why don't we use " to" in this sentence I am going to home?

A: That is a matter of usage (వాడుక). Usage is more powerful than grammar. Not using 'to' before home is a matter of usage.

Should conveys an...

- Madhusudhan, Chintalapudi

Q: Sir, please let me know the difference between similar and identical. How to use them?

A: If two or more things resemble one another in shape, and not necessarily in size, they are similar. Identical means being similar and of the same size exactly. If a child is similar to either of its parents, it resembles them, but they may not be the same size. Identical means that they are the same appearance, and the same size.

Q: Sir, please explain the following
1) How to use should and could?
2) What is the difference between urge and ask?

A: 1) Should is used i) as the future from the past (direct speech 'shall' becomes 'should' in indirect speech, sometimes would), especially in indirect speech, ii) it conveys an order/ duty/ necessity.

Eg: a) You should do it immediately (Order).

b) I should be at office by 10 (Duty).

c) I should be at the station by 10, or I will miss the train (Necessity).

d) It conveys probability too. **Eg:** He should be knowing about it (probably he knows about it).

✪ ***COULD*** is i) the past form of can. It means being able to do something in the past.

Eg: He could help me (He had the ability to help me. (But he might or might not have helped me).

Eg: I thought that he could help me.

ii) It is used in indirect speech too, in place of can.

Eg: He said, 'I think he can help her'. **Indirect speech:** He said that he could help her.

iii) 'Could' expresses for probability.

Eg: He could be dangerous (= it is probable that he will cause danger).

iv) 'Could' in the question form expresses the politest form of request.

Eg: Could you please help me?

2) Urge = Ask very strongly. 'Urge' means encourage too. 'Ask' means simply telling somebody to do something.

Vocabulary

1. Appropriate = proper/ suitable (సరైన).

Eg: The title is appropriate for the movie

✪ Appropriate X Improper/ inappropriate (అనుచితమైన).

Eg: His behaviour at the dinner was very inappropriate.

2. Discriminate = a) recognize the difference between (తేడా కనిపెట్టడం).

Eg: Pets can discriminate between their owners and others.

b) Treat people unjustly on the basis of their religion, sex etc. (మతం, లింగ భేదం లాంటి అంశాలను బట్టి వివక్ష చూపించడం).

Eg: Present employment policies still discriminate against women.


✪ Discriminate X Impartiality/ justice. (నిష్పక్షపాతం/ న్యాయం)

3. Tenant = A person who takes land on lease or a house for rent (కౌలుదారుడు/ అద్దెకున్నవాళ్లు).

Eg: The tenant of the house is refusing to vacate the house.

✪ Tenant X Landlord / owner. (భూస్వామి/ సొంతదారు)

4. Sensible = Wise. (తెలివైన)



Eg: Her decision not to marry him is a sensible one.

✪ Sensible X Foolish.

Eg: His decision to give up the job is foolish.

5. Prestigious = Causing respect and admiration / having high status (ప్రతిష్టాత్మకమైన)

Eg: My friend holds a prestigious post in the government.

✪ Prestigious X insignificant (ప్రాముఖ్యం లేని, / modesty (నిరాడంబరత/ తక్కువైన).

Eg: His earnings are insignificant.

సాధనలేకుండా విజయాన్ని
కోరుకోవడం, ఎండమావిలో
నీటికై ఆశించడమే
– *గాంధీజీ*

హాయ్! బుజ్జీ!!

జతను పట్టుకోండి

ఇక్కడున్న తెలుగు పదాల జంట పదాల్ని గడుల్లో రాయగలరా?

1. ఇరుగూ
2. తాడో
3. చదువూ
4. ఊరూ
5. అందం
6. చీకూ

- ఎ. శోభాదేవి, హైదరాబాద్

పదసంపద!

రోజుకు రెండు పదాలు
చదివితే పదసంపద మీదే!

Prison = **చెరసాల** ఆది = **మొదలు**

నవ్వుల జల్లులు!

టీచర్: రవీ! ఒక నోట్‌బుక్‌లో చేతి రాత బాగుంది. మరో దాంట్లో అక్షరాలన్నీ అర్థం కాకుండా ఉన్నాయేం?

రవి: మా అన్న కన్నా మా అక్క బాగా రాస్తుంది టీచర్!

- పి.వి.రమణకుమార్, చిలకలూరి పేట

బిట్టు: నాకు వంద రూపాయలు దొరికాయోచ్...

చింటు: ఆ వంద నాదే...

బిట్టు: నాకు దొరికింది రెండు యాభై రూపాయల నోట్లు...

చింటు: అవునా! నా నోటు కింద పడినప్పుడు రెండు ముక్కలై ఉంటుందిరా!

- బి.రామారావు, నిజామాబాద్

అక్షరాల బొమ్మ



చిలిపి ప్రశ్న

బస్సులో టిక్కెట్టు లేకుండా ప్రయాణించేదెవరు?

- *వాడపర్తి, నవచరణ్ రాయుడు,* గొల్లలవలస

ఏమిటిది?



పదాల అమరికను బట్టి వచ్చే పదబంధాన్ని కనిపెట్టగలరా?

ఇటలీ



పిజ్జాలంటే మనకెంతో ఇష్టం కదా! మరి పిజ్జాలు ఎక్కడ పుట్టాయో తెలుసా? ఇటలీలో. అంతేకాదు ఇటలీలో మరెన్నో ప్రత్యేకతలున్నాయి. అవేంటో చదివేద్దాం రండి!

దేశం: ఇటలీ
రాజధాని: రోమ్
జనాభా: 6,05,99,936
విస్తీర్ణం: 3,01,338 చదరపు కిలోమీటర్లు
భాష: ఇటాలియన్
కరెన్సీ: యూరో

అందమైన నగరాలూ... నోరూరించే పిజ్జాలూ!

విదేశం... విశేషం!



ఇటలీ... ఐరోపాలోని ఓ ప్రముఖ దేశం. మధ్యదరా సముద్రపు మధ్యభాగంలో ఉంటుందిది. ఫ్రాన్స్, స్విట్జర్లాండ్, ఆస్ట్రియా, స్లొవేనియా, సాన్ మారినో, వాటికన్ సిటీ దేశాల సరిహద్దుల్ని పంచుకుంటుందీ దేశం.

ఇటలీ అనేపేరు ఇటాలియా నుంచి వచ్చింది. దీనర్థం 'పశువుల నేల'.

జెండా: ఆకుపచ్చ రంగు దేశంలోని మైదానాలకు, పర్వతాలకు గుర్తు. తెలుపు ఆల్ఫ్ పర్వతాలపై ఉన్న పొగ మంచుకూ ఎరుపు రంగు ఇటాలియన్ స్వాతంత్ర్య పోరాటాలకు సూచికలు.









రోమ్, నప్లెస్, మిలాన్ ఈ దేశంలోని అందమైన నగరాలు. పీసా, వెనిస్ అందమైన నగరాలకు పెట్టింది పేరు. ఇక్కడి 'లీనింగ్ టవర్ ఆఫ్ పీసా' గొప్ప పర్యాటక ప్రాంతం.

ఈ దేశ రాజధాని రోమ్ నగరాన్ని క్రీస్తు పూర్వం 753లో కనుగొన్నారు.

దీనికి 'బెల్ పెసె' అని పేరు. దీనర్థం అందమైన దేశం.

ఇటలీ మొత్తంలో మూడు వేలకుపైగా మ్యూజియాలుంటాయి.

ఇక్కడ ఎలివేటర్ల సంఖ్య చాలా ఎక్కువ. అందుకే అత్యధికంగా ఎలివేటర్లు ఉన్న దేశంగా గిన్నిస్ రికార్డు ఉంది.

ప్రపంచం మొత్తంలో ప్రముఖ ఫ్యాషన్ డిజైనర్ల సంఖ్య ఇక్కడే ఎక్కువ.

ఈ దేశంలో 17 సంఖ్యను దురదృష్ట సంఖ్యగా భావిస్తారు. అందుకే హోటళ్లలో, పెద్ద భవంతుల్లో ఈ నెంబరు కనిపించదు.

వెనిస్‌లో దాదాపు 400 పాదచారుల వంతెనలున్నాయి.

ప్రపంచంలోనే పురాతనమైన విశ్వవిద్యాలయాల్లో ఒకటైన రోమ్ విశ్వవిద్యాలయాన్ని 1303లో ఏర్పాటు చేశారు.

మనకు జ్వరం వచ్చినప్పుడు పరీక్షించే 'థర్మామీటర్' తెలుసుగా. ఆ పరికరాన్ని కనిపెట్టింది ఈ దేశానికి చెందినవారే. దీంతో పాటు పియానో, వయోలిన్, టెలిఫోన్ వంటివీ కనిపెట్టారు.

పర్యాటకులు ఎక్కువగా సందర్శించే దేశాల్లో ఇటలీ అయిదో దేశం. ఏటా అయిదు కోట్ల మంది సందర్శిస్తారు.

ఇక్కడి 'లాట్స్‌చ్‌బెర్గ్ బెసె టన్నెల్' ప్రపంచంలోనే పొడవైన సొరంగాల్లో ఒకటి. స్విట్జర్లాండ్, ఇటలీలను కలుపుతూ ఉంటుంది. దీని నిర్మాణానికే దాదాపు 17 ఏళ్ల సమయం పట్టిందట.

దేశం మొత్తంలో ఐదు భాగాల్లో నాలుగో వంతు పర్వతాలే ఉంటాయి. ప్రఖ్యాత ఆల్ఫ్ పర్వత శ్రేణి ఆస్ట్రియా నుంచి ఇటలీ మీదుగా వ్యాపించి ఉంది.


మేధావుల మెదడు పెద్దదా?

ఎందుకు? ఏమిటి? ఎలా?

ప్రశ్న: సామాన్యులకన్నా మేధావుల మెదడు బరువుగా ఉంటుందా?

- *సీఏ పద్మనాభరావు,* విజయనగరం

జవాబు: మెదడు బరువు, పరిమాణం మాత్రమే మేధావులవడానికి కారణమని చెప్పలేం. దీని పరిమాణం ఎక్కువగా ఉన్న డాల్ఫిన్లు, తిమింగలాలు చాలా తెలివిగలవి. కాని మెదడు పరిమాణం తక్కువగా ఉండే కాకులూ తెలివైనవే. ఆల్బర్ట్ ఐన్‌స్టీన్ వంటి మేధావుల మెదడు పరిమాణాన్ని కొలిచారు. కాని వారి మెదడు పరిమాణం, బరువుకు; వారి తెలివికి ఎలాంటి సంబంధం కనిపించలేదు. ఒక అధ్యయనంలో ఐన్‌స్టీన్ మెదడులో మామూలుగా ఉండాల్సిన వాటికన్నా గ్లియల్ సెల్స్ ఎక్కువగా ఉన్నాయని శాస్త్రజ్ఞులు కనుగొన్నారు. మెదడులో నాడీ కణాలకన్నా ఈ గ్లియల్ సెల్స్ 90శాతం ఎక్కువగా ఉంటాయి. ఈ కణాలు ఒక వ్యక్తి మేధాసంపత్తికి, ఊహా శక్తికి మూలాలు.



ఇవి నాడీకణాలకు ఆధారంగా ఉంటాయి. వాటికి రక్షణ కల్పిస్తాయి. మరికొన్ని అధ్యయనాల వల్ల తెలిసిందేమంటే మేధావులకు నాడీ సంబంధ అనుసంధానాలు చాలా పొడవుగా, మెదడులోని ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి చాలా దూరంలో కలిపి ఉంటాయి. కానీ మెదడుకు సంబంధించిన ఏ ఒక్క ధర్మం వల్లనో వారు తెలివైనవారయ్యారన్న విషయం ఇంత వరకు తేలలేదు. నిరంతర కృషి, పట్టుదల, కష్టపడి పనిచేసేతత్వం కూడా ఒక వ్యక్తి యొక్క మేధా సంపత్తిని నిర్ధరిస్తాయి. వాటి కోసం బరువైన పెద్ద మెదడు ఉండాల్సిన అవసరం లేదు.

- *ప్రొ॥ ఈ.వి. సుబ్బారావు,* హైదరాబాద్

జవాబులు: **జతను పట్టుకోండి:** 1. పొరుగూ 2. పేడో 3. సంధ్యా 4. వాడా 5. చందం 6. చింతా **ఏమిటిది:** Back door **చిలిపిప్రశ్న:** డ్రైవరు, కండక్టరు!


సమావేశంలో మాట్లాడుతున్న డీపీఓ పార్వతి

రైతులకు రాయితీపై సేంద్రీయ ఎరువులు

కర్నూలు నగరం, న్యూస్‌టుడే: ప్రతి పంచాయతీలో తడి,పొడి చెత్త కేంద్రాల ద్వారా తయారయ్యే సేంద్రియ ఎరువును పశువుల పేడ ఇచ్చే రైతులకు రాయితీపై సరఫరా చేస్తామని, ఈమేరకు వారికి అవగాహన కల్పించాలని జిల్లా పంచాయతీ అధికారిణి బి.పార్వతి ఆదేశించారు. జిల్లాలో ఇప్పటికే నిర్మాణాలు పూర్తయి వానపాముల ద్వారా ఎరువు తయారవుతున్న 10 కేంద్రాలకు చెందిన ఈఓఆర్డీలు, కార్యదర్శులు, సర్పంచులతో జిల్లా కార్యాలయంలో శనివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలోని అన్ని పంచాయతీలకు ఈ పది సంపదసృష్టి కేంద్రాలు ఆదర్శంగా ఉండాలన్నారు. అన్ని పంచాయతీల్లో పర్యటించి చెత్త నుంచి సంపద, పరిశుభ్రత, స్వచ్ఛగ్రామం తదితర అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. గ్రామాల్లో చెత్త ఎక్కడపడితే అక్కడ వేయకుండా పంచాయతీల ఆదాయం పెంచేందుకు దోహదపడేలా ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ఇప్పటికే సిద్ధమైన తడి,పొడి చెత్తకేంద్రాల పరిధిలో మరుగుదొడ్లు, విద్యుత్, నీరు, రహదారి వసతులు ఉండాలన్నారు. ప్లాస్టిక్‌ను గ్రామాల్లో నిషేధించాలని, లేనిపక్షంలో ప్రజల నుంచి కిలో రూ.20 చొప్పున కొనుగోలు చేయాలని ఆదేశించారు. కర్నూలు డివిజన్ పంచాయతీ అధికారి విజయకుమార్ ఈఓఆర్డీలు, కార్యదర్శులు పాల్గొన్నారు.

ఈటీవీలో ఈనాడు

ఉదయం

05-45 ఆరాధన, 06-30: అన్నదాత, 07-00: ఈటీవీ న్యూస్, 07-30: శుభమస్తు: ఈ వారం గ్రహఫలం... కుటుంబ శ్రేయస్సుకు గృహయజమాని చేయవలసిన దానాలు?, 08-30: టాలీవుడ్ టైమ్, 09-00: పాడుతా తీయగా (రిపీట్), 10-30: జబర్దస్త్ (కామెడీ షో) (రిపీట్), 11-30: జబ ర్దస్త్ జల్సా టైం (రిపీట్).

మధ్యాహ్నం

12-00: ఆలీతో సరదాగా: హీరోయిన్ రకుల్ ప్రీత్‌సింగ్‌తో.. (రిపీట్), 01-00: ఢీ-10 (డాన్స్ షో) (రిపీట్), 02-30: సండే సూపర్‌హిట్ సినిమా: లక్ష్యం (గోపీచంద్, అనుష్క).

సాయంత్రం

05-00: పుష్పక విమానం: (ప్రఖ్యాత దర్శకుడు సింగీతం శ్రీనివాసరావు సినీ ప్రయాణం...), 05-30: ఎక్స్‌ట్రా జబర్దస్త్ (రిపీట్), 6-30: ఎక్స్‌ట్రా జబర్దస్త్ జల్సా టైం (రిపీట్)07-00: స్వరాభిషేకం: సుమధుర కవులకు రమణీయ రాగాంజలి

రాత్రి

09-00: ఈటీవీ న్యూస్, 9-30: పాడుతా తీయగా: (చిరుగళాల స్వర సమరం), 10-30: స్పెషల్ ఫిల్మ్‌బేస్డ్ ప్రోగ్రాం: జయహో జానకీ నాయకా.. హీరో శ్రీనివాస్, హీరోయిన్ రకుల్‌ప్రీత్‌సింగ్, దర్శకుడు బోయపాటి శ్రీను చెప్పిన సరదా సంగతులు... 11-00: స్పెషల్ మూవీ: ఇష్టం (చరణ్, శ్రేయ).

ఈటీవీ ప్లస్

మధ్యాహ్నం

11:00 పోవే..పోరా రిపీట్
12:00 ఎక్స్‌ప్రెస్ రాజా బ్యాండ్ బాజా
01:00 ఎక్స్‌ట్రా జబర్దస్త్ రిమిక్స్ రిపీట్
02:00 పటాస్ పంచెస్ రిపీట్
03:00 ఈ-జంక్షన్ రిపీట్

సాయంత్రం

04:00 పటాస్ రిపీట్
05:00 సండే కామెడీ మూవీ.. 'రెండు రెళ్ళు ఆరు'

రాత్రి

07:30 పటాస్ పంచెస్ రిపీట్
08:30 ఎక్స్‌ట్రా జబర్దస్త్ రిమిక్స్
09:30 నా షో నా ఇష్టం రిపీట్
10:30 సినిమా చూపిస్త మావ రిపీట్
11:30 పటాస్ రిపీట్

ఈటీవీ లైఫ్

యోగమంత్ర (ఉ.6:00)
గెట్‌సెట్‌ఫిట్ (ఉ.06:30, 07:00, 07:30, సా 05:00, 05:30,06:00)
అమృతం - (ఉ.8:00, 12:30, రా.8:00, 10:00)
హెల్దీ & టేస్టీ (ఉ.8:30, మ.1:00, రా.08:30, 10:30)
ఆరోగ్యమస్తు (ఉ.9:00, 10:30, సా.4:00, రా.7:00)
డా.ఈటీవీ - (ఉ.9:30, 11:00, మ. 3:30, సా.6:30)
మానస (ఉ.10:00, మ.12:00, 1:30, రా. 7:30)
హోమియో (మ.2:00)
ఆయుష్ (మ.2:30)
అందరికి ఆరోగ్యం (మ.3:00)
బాడీ మైండ్ & సోల్ - అంతరంగం (రా.9:00, 11:00)
బాడీ మైండ్ & సోల్ - సుఖజీవనం (రా.9:30,11:30)

ఈటీవీ సినిమా

ఉదయం: 6-00: మధురిమలు 7-00: సన్‌రైజ్ సినిమా: లేడీస్ డాక్టర్ (రాజేంద్రప్రసాద్, కీర్తన), 10-00: మార్నింగ్ షో: పవిత్రప్రేమ (సుధాకర్, జయమాలిని), మధ్యాహ్నం: 1-00: మాట్నీ: తొలివలపు (గోపీచంద్, స్నేహ), సాయంత్రం: 4-00: ఈవినింగ్‌షో: ఇండియన్ సోల్జర్ (అరుణ్ పాండ్యన్, వినీత), రాత్రి: 7-00: ఫస్ట్‌షో: భక్తజయదేవ (ఏఎన్నార్, భానుమతి), 10-00: అపురూపచిత్రాలు: నటసామ్రాట్ ఏఎన్నార్, కృష్ణకుమారి నటించిన కమనీయకుటుంబ కథా చిత్రం 'వాగ్దానం' విశేషాలు....

ఈటీవీ అభిరుచి

ఉ.6.00: బ్రేక్ ఫాస్ట్ షో - గోధుమరవ్వ గారెలు & పచ్చిజొన్న ఓట్స్ టిక్కిస్, ఉ.8.00 : వంటచేయతరమా - బ్రెడ్ కబాబ్స్, ఉ.9.30: గోరుముద్దలు - మంగుళూర్ బన్స్, ఉ.11.00 : బాబాయ్ హోటల్ - సగ్గుబియ్యం పెరుగు వడలు & టొమాటో రోటి పచ్చడి, ఉ.11.30, రా.10:00: సూపర్ చెఫ్ - పొట్లకాయ వడ కర్రీ, మ.12.00, రా.8:30: సూపర్ భీమ్ - గేమ్‌షో, మ.1.00: ఇంటింటి నేస్తంలా వచ్చేస్తుంది మీ అతిథి, మ.1.30, రా.08.30: ప్రముఖ రెస్టారెంట్‌లో ఆహారవీధిలో, మ.2.00: చోటా చెఫ్ - ఎగ్ పకోడి, మ.2.15: పిండివంటలు, ప్రసాదాలు - గుళ్ళ శనగపప్పు జంతికలు & ఆవల్ పుట్టు, మ.2.45: పదండి విందుకు - ప్రముఖ రెస్టారెంట్‌లో, మ.3.15, రా.7.30: డిజైనర్ డిష్ - తెరియాకు చికెన్, సా.5.00: స్నాక్స్ - టొమాటో పాస్తా, రా.7.00: మమ్మీస్ కిచెన్ - మ్యాకోరోని చీజ్ బాల్స్, రా.8.00: బ్రేక్ ఫాస్ట్ షో - ఓట్స్ & వెజిటబుల్ బ్రాత్ & ఓట్స్ లీఫి ఆలూ పరోట, రా.10.15: చోటా చెఫ్ - ఎగ్ పకోడి.

ఈటీవీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 ప్రార్థనా సమయం, 07-30 అంతర్యామి, 08-30 యువ, 09-30 ప్రత్యేక వాణిజ్య కార్యక్రమం, 10-00 ఘంటారావం, 10-30 లక్ష్యం, 11-00 ఘంటారావం, 11-30 తెలుగు వెలుగు, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30: నారీ భేరి: శ్రీ మహాగణపతి, 01-00 ఈటీవీ 360^0, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 సుఖీభవ: హెపటైటిస్ బి, సి... **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30: తీర్థయాత్ర: శ్రీ చింతామణి గణేశ్ స్వామి ఆలయం, ఉజ్జయిని, మధ్యప్రదేశ్, 05-00 ఘంటారావం, 05-30 ఔరా!, 06-00 ఘంటారావం, 06-30 శ్రీనిలయం, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-30 ఈటీవీ 360^0, 09-00: మార్గదర్శి: హరీష్ హండే, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం,11-30 ఇదీ సంగతి (రిపీట్).

ఈటీవీ తెలంగాణ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 యువ (రిపీట్), 07-30 అంతర్యామి, 08-30 యువ, 09-30 ప్రత్యేక వాణిజ్య కార్యక్రమం, 10-00 ఘంటారావం, 10-30 లక్ష్యం, 11-00 ఘంటారావం, 11-30 తెలుగు వెలుగు, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30: నారీ భేరి: శ్రీ మహాగణపతి, 01-00 ఈటీవీ 360^0, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30: తీర్థయాత్ర: శ్రీ వేంకటరమణ దేవస్థానం, మంజుగుని, కర్ణాటక, **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 సుఖీభవ: హెపటైటిస్ బి, సి... 05-00 ఘంటారావం, 05-30 ఔరా!, 06-00 ఘంటారావం, 06-30 శ్రీనిలయం, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-30 ఈటీవీ 360^0, 09-00: మార్గదర్శి: హరీష్ హండే, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి.

ఏ ఛానల్లో ఏముంది.. 20-08-2017

SVBC: **ఉదయం:** 05-30 సుప్రభాత వైభవం, 06-30 శుభోదయం + నిత్య పూజలివిగో, 07-00 విష్ణుసహస్ర నామ స్తోత్రం, 07-30 శ్రీవారి సేవలు సమాహారం, 08-00 శతమానం భవతి, 08-30 పూజకు వేళాయె - సూర్యభగవాన్, 09-00 ఆధ్యాత్మిక విశేషాలు, 09-30 భక్తిగీతమాలిక, 10-00 ఆధ్యాత్మిక విశేషగలు - కన్నడ, 10-30 భగవద్గీత - బాలవికాసం, 11-00 వెంకటేశ్వర వైభవం, 11-30 ప్రత్యేక వార్తలు - ఆముక్తమాల్యద, **మధ్యాహ్నం:** 12-00 లైవ్ కల్యాణోత్సవం, 01-00 ఆధ్యాత్మిక విశేషాలు, 01-30 విష్ణు సహస్ర నామామృతం + లైవ్ డోలోత్సవం, 02-00 సినిమా, **సాయంత్రం:** 04-30 అరసవెల్లి - డాక్యుమెంటరీ, 05-00 లైవ్ ఎస్.డి. సేవ - తిరుమల + ప్రత్యేక వార్తలు + లక్ష్మీగద్యం, 06-00 లైవ్ నాదనీరాజనం - తిరుమల, **రాత్రి:** 07-30 లైవ్ ఘంటానాదం + శ్రీనివాసగద్యం + భావయామి రఘురామం, 08-00 అన్నమయ్య పాటకు పట్టాభిషేకం, 09-30 భరతోత్సవం, 10-00 ఆధ్యాత్మిక విశేషాలు, 10-30 మహాభారతం - అనుశాసనిక పర్వం.

భక్తి TV: **ఉదయం:** 06-00 శ్రీగణేశసహస్రం, 06-30 శ్రీలక్ష్మీసహస్రం, 07-00 అర్చన, 07-30 మంత్రపుష్పం, 08-00 పుణ్యక్షేత్రం, 08-30 వారఫలం, 09-30 ధర్మక్షేత్రం, 11-00 ధర్మసందేహాలు, 11-30 వేదం..జీవననాదం, **సాయంత్రం:** 05-30 శ్రీగణేశ సహస్రం, 06-00 శ్రీలక్ష్మీసహస్రం, **రాత్రి:** 07-00 భక్తివిశేషాలు, 07-30 వేదం.. జీవననాదం, 08-00 వారఫలం, 09-00 ధర్మక్షేత్రం, 10-00 ధర్మసందేహాలు, 10-30 భక్తివిశేషాలు.

జీ తెలుగు: ఉదయం: 06-30 టెలీ షాపింగ్, 07-30 శ్రీకరం శుభకరం, 08-00 డా.సుభాష్ చంద్ర షో, 09-00 సినిమా: పూజ, మధ్యాహ్నం: 12-00 శ్రావణ లక్ష్మీ ఈవెంట్ రిపీట్, 03-00 సినిమా: పండగచేస్కో, సాయంత్రం: 06-00 సినిమా: విన్నర్, 09-00 కొంచెం టచ్‌లో ఉంటే చెప్తా, 10-00 పెళ్లిపుస్తకం, 10-30 పోలీస్ డైరీ, 11-30 చిత్రపురి.

మా: **ఉదయం:** 07-00 ఫిల్మ్‌బేస్డ్, 07-30 విహారి, 08-00 రాశి ఫలాలు, 09-00 సినిమా: 24, **మధ్యాహ్నం:** 12-00 సినిమా: జనతా గ్యారేజ్, 03-00 సినిమా: సర్దార్ గబ్బర్‌సింగ్, **సాయంత్రం:** 06-00 62వ ఫిల్మ్‌ఫేర్ అవార్డ్స్, 09-00 బిగ్ బాస్, 10-30 బిగ్ బాస్ (రిపీట్).

జెమిని: **ఉదయం:** 06-00 నిత్యారాధన, 06-30 టెలీ షాపింగ్, 07-00 సకలసిద్ధి, 07-30 సినిమా: కితకితలు, 10-20 సినిమా: నరసింహ, **మధ్యాహ్నం:** 02-10 సినిమా : కరెంట్ తీగ, **సాయంత్రం:** 04-50 సినిమా: రేస్ గుర్రం, **రాత్రి:** 08-30 నం.1 యారి విత్ రానా, 10-30 సినిమా: శ్రీఆంజనేయం.

HBO: ఉదయం: 06-00 ఆల్‌మోస్ట్ హీరోస్, 07-35 మిషన్: ఇంపాజిబుల్ రోగ్ నేషన్, 09-49 కుంగ్ ఫూ పాండా , 11-25 స్పై కిడ్స్ 2 ఐస్‌ల్యాండ్ ఆఫ్ లాస్ట్ డ్రీమ్స్, 01-21 13 అవర్స్, మధ్యాహ్నం: 03-55 స్టార్ ట్రెక్ ఇన్‌టు డార్క్‌నెస్, **సాయంత్రం:** 06-17 ది డార్క్‌నైట్, **రాత్రి:** 09-00 పాన్, 11-00 ఘోస్ట్ రైడర్ : స్పిరిట్ ఆఫ్ వెంగెన్స్

STAR MOVIES: ఉదయం: 06-15 బ్యాటిల్ ఎర్త్, 07-39 టామ్ యుమ్ గూంగ్ 2, 09-45 ది ఇన్‌క్రెడిబుల్స్, **మధ్యాహ్నం:** 12-04 ఐస్ ఏజ్: కొలిజన్ కోర్స్, 01-57 మేజ్ రన్నర్: ది స్కార్చ్ ట్రయల్స్, **సాయంత్రం:**04-36 హోమ్ ఎలోన్ 3, 06-51 కుంగ్ ఫూ హస్టిల్, **రాత్రి:** 09-00 ది అమేజింగ్ స్పైడర్ మ్యాన్ 2, 11-59 పెర్సి జాక్సన్& ది ఒలంపియన్స్: ది లైటింగ్ థీఫ్.

WB: **ఉదయం:** 06-00 మార్స్ అటాక్, 07-35 లెతల్ వెపన్, 09-21 గ్రోన్ అప్స్, 11-03 మ్యాడ్ మ్యాక్స్ 2 : ది రోడ్ వారియర్, **మధ్యాహ్నం:** 12-40 బి సమ్‌బడి, 02-16 ఎంటరేజ్, 03-52 రెడ్ 2, **సాయంత్రం:** 05-49 సీడన్ రెక్స్, **రాత్రి:** 07-00 అరౌండ్ ది వరల్డ్ ఇన్ 90 డేస్, 09-00 మిస్టర్ గో, 11-18 స్ట్రీట్ ఫైటర్: ఏసియన్స్ ఫిస్ట్.

StarGOLD: **ఉదయం:** 06-45 జిడ్డి, 09-50 సింగం రిటర్న్స్, **మధ్యాహ్నం:** 12-55 ది ఘాజీ అటాక్, 03-35 షోలే, **రాత్రి:** 08-00 ధ్రువ, 11-20 దబంగ్.

రైతేరాజు

సైలేజి (పాతర గడ్డి): పచ్చిమేతను చిన్న ముక్కలుగా నరికి గుంతలో పాతరేయటాన్ని సైలేజి అంటారు. దీన్ని పశువులకు ఎండుమేతతో కలిపి పాలు పితికిన తరువాత లేదా పిండడానికి నాలుగు గంటల ముందు మేపాలి. ముదురు గోధుమ లేదా నలుపురంగు కలిగి, పులుపు వాసన వచ్చే సైలేజిని వాడకూడదు.

జైకిసాన్ కార్యక్రమాన్ని www.youtube.com/etv2jaikisan ద్వారా కూడా వీక్షించవచ్చు.

పంటలకు పొటాష్ ప్రాధాన్యం

పైరుకు పొటాషియం పోషకం తగినంత మోతాదులో అందినపుడు ఆరోగ్యంగా, దృఢంగా ఉంటుందని డాక్టర్ కేయల్.రావ్ గరికపాడు కేవీకే శాస్త్రవేత్తలు పి.వెంకట సుబ్బయ్య, జ్యోతి, రాజశ్రీ వివరించారు.

మొక్కల్లో జరిగే జీవ రసాయన క్రియలకు, ఆకుల్లో తయారైన పిండి పదార్థం ఇతర భాగాలకు చేరేందుకు, ఎంజైముల తయారీలోను పొటాష్ ఉపయోగపడుతుంది.

పైరుకు రోగ నిరోధక శక్తిని పెంచి పురుగులకు, తెగుళ్ళకు త్వరగా లొంగిపోకుండా చేస్తుంది. శాఖీయ భాగాలను, కాండాన్ని బలపరిచి నేలపై వాలిపోనీయదు.

గింజకట్టు పూర్తిగా బరువుగా ఉండి, గింజల నాణ్యత పెరుగుతుంది. ప్రత్యేకించి పండ్లు, కూరగాయల్లో ఉత్పత్తుల నాణ్యత పెరగడానికి దోహదపడుతుంది.

వర్షాభావ పరిస్థితులు, చలి వాతావరణం వంటి ప్రతికూల పరిస్థితులను పైరు తట్టుకోవడానికి ఉపయోగపడుతుంది. పత్తి, మిరప, ఉల్లి, పసుపు, అల్లం, అరటి, వేరుసెనగ, కొబ్బరి మొదలైన పైర్లు పొటాష్‌ను అధికంగా తీసుకుంటాయి.

పొటాష్ లోపిస్తే..

ముదురు ఆకుల అంచులు ఆకుపచ్చని రంగు నుండి పసుపురంగుకు మారి ఎండిపోవడం, ఆకుల మొనలు గోధుమ రంగుకు మారి దిగువ భాగానికి విస్తరిస్తాయి.

పెరుగుదల నెమ్మదిగా ఉండి మొక్క గిడసబారుతుంది. కాండం బలంగా ఉండక సులభంగా వాలిపోతుంది.

త్వరితంగా చీడపీడలకు గురవుతుంది. దీంతో పంట నాణ్యత, దిగుబడి తగ్గిపోతుంది. పండ్లు, కూరగాయ పంటల్లో రంగు, రుచి, వాసన, రవాణాలో నిల్వ ఉండే గుణం బాగా క్షీణిస్తాయి.

పైర్లకు పొటాష్ పోషకాన్ని మ్యూరేట్ ఆఫ్ పొటాష్, సల్ఫేట్ ఆఫ్ పొటాష్ వంటి సూటి ఎరువుల ద్వారా గాని పొటాష్ ఉన్న కాంప్లెక్స్ ఎరువుల ద్వారా గాని వేసి అందించవచ్చు.

మ్యూరేట్ ఆఫ్ పొటాష్ (పొటాషియం క్లోరైడ్) ఎరువు పూర్తిగా నీటిలో కరుగుతుంది. ఇందులో 60శాతం పొటాష్, 48శాతం క్లోరైడ్ ఉంటుంది. సాధారణంగా తెల్లని స్ఫటికాలుగా ఉంటుంది.

ముడి పదార్థం లభించిన ప్రదేశాన్ని బట్టి ఎరుపు, తెలుపు కలిపిన చిన్న పలుకులుగా ఉండవచ్చు. ఇది అన్ని రకాల నేలల్లో సాధారణ పైర్లకు వేసుకోవచ్చు.

క్లోరైడ్ వల్ల నాణ్యత దెబ్బతినే పొగాకు, బంగాళదుంప పైర్లకు మాత్రం వేయరాదు. ఈ పైర్లకు సల్ఫేట్ ఆఫ్ పొటాష్ వేసుకోవాలి. సల్ఫేట్ ఆఫ్ పొటాష్ (పొటాషియం సల్ఫేట్) లో 50శాతం పొటాష్‌తో పాటు 18 శాతం గంధకం ఉంటుంది. ఇది నీటిలో పూర్తిగా కరుగుతుంది. ఇది అన్ని రకాల పైర్లకు వాడుకోవచ్చు. కానీ దీని ధర మ్యూరేట్ ఆఫ్ పొటాష్ కన్నా ఎక్కువగా ఉంటుంది. నాణ్యత కోసం పొగాకు, బంగాళదుంప, నిమ్మ, ద్రాక్ష, అరటి, మిర్చి పైర్లకు వాడుకోవచ్చు. పొటాష్ ఎరువులను మెట్ట పైర్లల్లో ఒకేసారి, మాగాణి ఆరుతడి పైర్లల్లో రెండు సార్లుగా విభజించి వేసుకోవాలి.


పొటాష్ లోపించిన ఆకు

మార్కెట్‌లో పొటాష్ ఎరువులు

మ్యూరేట్ ఆఫ్ పొటాష్ (60శాతం), సల్ఫేట్ ఆఫ్ పొటాష్ (50శాతం), 15-15-15, 14-35-14, 12-32-16, 10-26-26, 17-17-17, 19-19-19, 14-28-14 మొదలైనవి.

–న్యూస్‌టుడే, ఎమ్మిగనూరు (వ్యవసాయం)

వర్షాకాలంలో పశువులకు వచ్చే వ్యాధులు

వర్షాకాలంలో పశువులకు వ్యాధులు ఎక్కువగా వచ్చే అవకాశం ఉంది. వాటిని త్వరితగతిన గుర్తించగలితే ప్రాణాపాయం నుంచి తప్పించవచ్చని పశ్చిమగోదావరి జిల్లా పాలకోడేరు మండల పశువైద్యులు సత్యనారాయణ తెలిపారు. వర్షాలకు లేత పచ్చిగడ్డి విరివిగా లభించడంతో పారుడు వ్యాధి వస్తుంది. దీన్ని గుర్తించగానే సాధారణ మందులు ఇస్తే తగ్గిపోతుంది. వర్షాలు ప్రారంభంలో పశువులకు ఎక్కువగా గొంతువాపు, జబ్బవాపు వ్యాధులు వస్తుంటాయి.

గాలికుంటు వ్యాధి: ప్రస్తుత వాతావరణానికి గాలికుంటు వ్యాధి సోకిన పశువులకు జ్వరం 104 నుంచి 106 డిగ్రీలు ఉంటుంది. నోటి నుంచి స్రావాలు వస్తాయి. కాలి గిట్టలు, నోటిలో పుండ్లు వస్తాయి. దీంతో పశువు సరిగా నడవలేదు. మేత మేయలేదు. వ్యాధి సోకిన పశువును ఇతర పశువుల నుంచి వేరుచేసి ఉంచి టీకాలు వేయించాలి. పశు వైద్యాధికారులు ఈ టీకాలను సెప్టెంబర్ నెలలో ఉచితంగా వేస్తారు.

న్యుమోనియా వ్యాధి: పశువులు, గొర్రెలు, మేకలు అధిక తేమ ఉన్న వాతావరణంలో ఎక్కువ సమయం ఉండటం వల్ల జీవాలు న్యుమోనియా వ్యాధిబారిన పడుతుంటాయి. ఈ వ్యాధి సోకిన పశువులు, గొర్రెలు, మేకలు ఊపిరి తీసుకోవడానికి ఇబ్బంది పడతాయి. న్యుమోనియా నివారణకు పశువులను, జీవాలను పొడి వాతావరణంలో ఉండేలా చూడాలి. తేమ, చలిగాలులు తగలకుండా చర్యలు చేపడితే పశువులు సాధారణ స్థితికి వస్తాయి.

– న్యూస్‌టుడే, పాలకోడేరు

ఆర్ఎంఎస్ఏ బృందం పర్యటన

పారిశుద్ధ్యం, మౌలిక వసతులపై పాఠశాలలో పరిశీలన



బాలికల ఉన్నత పాఠశాలలో నిధుల ఖర్చుల వివరాలను పరిశీలిస్తున్న బృందం

డోన్ పట్టణం, న్యూస్‌టుడే : రాష్ట్రీయ మాధ్యమిక శిక్షా అభియాన్ (ఆర్ఎంఎస్ఏ) కేంద్ర బృందం అధికారులు ఆనందరావు, కల్యాణ్, ఆర్ఎంఎస్ఏ రాష్ట్ర పరిశీలకులు సురేష్ శనివారం డోన్‌లోని బాలికల ఉన్నత పాఠశాలను సందర్శించారు. పాఠశాలలో ఆర్ఎంఎస్ఏ కింద మంజూరైన నిధులు, వాటితో ఏయే దానికి ఎంత ఖర్చు చేశారు, ఏయే వస్తువులను కొనుగోలు చేశారు, నిధులు ఖర్చు చేశారా? లేదా? వంటి వివరాలకు సంబంధించి దస్త్రాలను, ఓచర్లను పరిశీలించి ప్రధానోపాధ్యాయిని కె.కళావతిని అడిగి తెలుసుకున్నారు. పాఠశాల స్థితి గతులను, ఉపాధ్యాయినుల బోధన, మౌలిక వసతులు, పాఠశాలకు ఇంకా ఏం అవసరం తదితర వాటిని ఓ విద్యార్థిని తండ్రితో మాట్లాడారు. పదో తరగతికి సంబంధించిన తరగతి గదిని పరిశీలించారు. విద్యార్థినులకు గణితం సబ్జెక్టులో ఉపాధ్యాయిని నీరజాకుమారి బోధిస్తున్న తీరును పరిశీలించారు. అనంతరం పాఠశాల ఆవరణలోని డిజిటల్ తరగతి గదిని సందర్శించి విద్యార్థినులకు పాఠ్యాంశాలను డిజిటల్ పరంగా బోధన సాగుతోందా? లేదా అని అడిగి తెలుసుకున్నారు. 8వ తరగతిలో భౌతిక శాస్త్రంలోని థర్మో సెట్టింగ్.. థర్మో ప్లాస్టిక్ అనే పాఠ్యాంశంలో ప్రయోగాత్మకంగా ఉపాధ్యాయిని ప్రసన్నలక్ష్మి బోధిస్తున్న తీరును పరిశీలించి, ఆ పాఠ్యాంశానికి సంబంధించి విద్యార్థినులకు ప్రశ్నలు వేసి సమాధానాలు రాబట్టారు. అనంతరం విద్యార్థినులు, ఉపాధ్యాయినులను కలిసి పాఠశాలలో ఏయే సమస్యలు ఉన్నాయి, ఏవి అవసరం ఉన్నాయి, ఎలాంటి మౌలిక వసతులు కల్పించాల్సి ఉంది తదితర విషయాలను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలకు సంబంధించిన సౌకర్యాలపై ఒక నివేదికను రూపొందించి దిల్లీలోని ఆర్ఎంఎస్ఏ ఉన్నతాధికారులకు అందిస్తామని అధికారులు పేర్కొన్నారు. వారి వెంట ఆర్ఎంఎస్ఏ ఉప విద్యాధికారిణి రాజకుమారి, కల్లూరు మండల విద్యాధికారి శ్రీరాములు ఉన్నారు.



అధికారులతో సమీక్ష నిర్వహిస్తున్న డీఎంహెచ్ఓ నరసింహులు

ఎంఆర్ యాప్‌లో ఆధార్ నమోదు చేయాలి

కర్నూలు వైద్యాలయం, న్యూస్‌టుడే: ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పీహెచ్‌సీ) పరిధిలో పనిచేస్తున్న క్షేత్రస్థాయి సిబ్బంది (ఏఎన్ఎంలు) ఎంఆర్ యాప్‌ను డౌన్‌లోడు చేసుకొని ఎంఆర్ టీకా వేసిన ప్రతి చిన్నారి ఆధార్ నెంబరు నమోదు చేయాలని, పిల్లలకు ఆధార్ లేకపోతే వారి తల్లిదండ్రుల వివరాలు నమోదు చేయాలని డీఎంహెచ్ఓ డా.నరసింహులు ఆదేశించారు. శనివారం జిల్లా కార్యాలయం నుంచి పీహెచ్‌సీ అధికారులు, ఏఎన్ఎంలతో వీడియో ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటికి వరకు 7.79 లక్షల మందికి టీకా వేశామని, మిగిలిన నాలుగు లక్షల మందికి పూర్తిచేసేలా క్షేత్రస్థాయి సిబ్బంది పనిచేయాలని ఆదేశించారు. కొన్ని పీహెచ్‌సీల పరిధిలో నమోదు శాతం తక్కువగా ఉందని, మరింత శ్రద్ధ వహించాలని కోరారు. వచ్చెనెల 8లోగా వందశాతం టీకాల వేసేవిధంగా చర్యలు తీసుకోవాలని పీహెచ్‌సీ వైద్యులను ఆయన ఆదేశించారు.

శ్రీశైలంలో నీటిమట్టం 780.70 అడుగులు

సున్నిపెంట సర్కిల్, న్యూస్‌టుడే: శ్రీశైలం జలాశయంలో శనివారం నీటిమట్టం 780.70 అడుగుల వద్ద నీటి నిల్వ సామర్థ్యం 20.6186 టీయంసీలుగా ఉంది. 24 గంటల వ్యవధిలో జలాశయంలో 40 కూసెక్కుల నీరు ఆవిరైంది. వర్షపాతం 1.20 మి.మీ.గా నమోదైంది. ఎగువ ప్రాంతాల నుంచి శ్రీశైలం జలాశయనికి ఇంకా నీటి ప్రవాహం ఏర్పడలేదు. స్థానికంగా ఉష్ణోగ్రతలు గరిష్ఠంగా 32, కనిష్ఠంగా 24 డిగ్రీలుగా నమోదయ్యాయి.

జిల్లాలో మోస్తరు వర్షాలు

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే: జిల్లాలో నాలుగైదు రోజులుగా వర్షాలు కురుస్తున్నాయి. శనివారం నందికొట్కూరులో అత్యధికంగా 40 మి.మీ వర్షం కురిసింది. కోసిగి, గోనెగండ్ల 28.2, జూపాడుబంగ్లా 26.2, పెద్దకడబూరు 21.6, పగిడ్యాల, ఎమ్మిగనూరు 19.4, పాములపాడు 13.4, వెలుగోడు 12.8, ఆత్మకూరు 10.4, మంత్రాలయం 10.2, మిడ్తూరు 9.4, గూడూరు 9, మహానంది 8.6, గడివేముల 8.4, కొత్తపల్లి 8.2, నందవరం 7.4, కృష్ణగిరి 7.2, ఇలా మొత్తం 35 మండలాల్లో 352.4 మి.మీ వర్షపాతం నమోదైంది. జిల్లా సగటున 6.5 మి.మీ వర్షపాతం నమోదయ్యిది. ఈనెల సాధారణ వర్షపాతం 135 మి.మీ కాగా ఇప్పటి వరకు 69.9 మి.మీ వర్షం కురిసింది. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలతో ఇప్పటికే సాగుచేసిన పంటలకు ప్రాణం పోసినట్లయంది. దిగుబడులపై రైతులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

రైతుఉత్పత్తి సంఘాల ద్వారా కూరగాయల కొనుగోళ్లు

కర్నూలు పాతనగరం, న్యూస్‌టుడే: రైతు ఉత్పత్తి సంఘాల (ఎఫ్‌టీఓ) ద్వారా కూరగాయల కొనుగోలుకు సౌలభ్య సంస్థ సుముఖంగా ఉందని ఉద్యాన శాఖ ఏడీ రఘునాథ్‌రెడ్డి పేర్కొన్నారు. సంస్థ సిబ్బంది రమేష్, శ్రీనివాసులు శనివారం కార్యాలయానికి వచ్చి వివరాలు తీసుకున్నారన్నారు. వై.కానాపురంలో కూరగాయలు, జలదుర్గంలో ఉల్లి ఉత్పత్తులు కొనుగోలు చేసేలా ఒప్పందం కుదుర్చుకున్నట్లు ఆయన వెల్లడించారు. సంస్థ ప్రతినిధులు ఆయా గ్రామాలకు వెళ్లి పంటలను క్షేత్రస్థాయిలో పరిశీలించారన్నారు. ధరను నిర్ణయించాక బుధ, గురువారాల నుంచి కొనుగోళ్లు ప్రారంభించే అవకాశం ఉందన్నారు.





ప్రత్యేక అలంకరణలో ఆంజనేయస్వామి, పురవీధుల్లో సాగుతున్న రథోత్సవం

వైభవంగా అంజనీ పుత్రుడి రథోత్సవం

ఆదోని సాంస్కృతికం, న్యూస్‌టుడే : ఆదోని పట్టణంలో రణమండల ఆంజనేయస్వామి రథోత్సవం శనివారం సాయంత్రం వైభవంగా జరిగింది. శ్రావణమాసం ఆఖరి శనివారాన్ని పురస్కరించుకొని ఆంజనేయస్వామి ఉత్సవ విగ్రహాన్ని రథంపై ఆశీనులను చేసి స్థానిక సాయిబాబా దేవాలయం నుంచి పురవీధుల మీదుగా ఊరేగించారు. ఆలయ ధర్మకర్త టి.జి.పాండయ్యశెట్టి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. రణమండల కొండపై వెలసిన శ్రీరణమండల ఆంజనేయస్వామి సన్నిధిలో శనివారం తెల్లవారుజామున 3 గంటల నుంచి ప్రత్యేక కార్యక్రమాలు జరిపారు. పంచామృతాభిషేకం, పుష్పార్చన, సింధూర లేపనం, ఆకు పూజ తదితరాలు నిర్వహించారు. వేలాదిమంది భక్తులు ఆలయానికి తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా భక్తులకు అన్నదానం చేశారు. ఎన్‌సీసీ అధికారి నందీష్‌ప్రసాద్ ఆధ్వర్యంలో విద్యార్థులు భక్తులకు పెద్దఎత్తున సేవలు అందించారు.

22 నుంచి క్రీడా దినోత్సవ పోటీలు

కర్నూలు క్రీడలు, న్యూస్‌టుడే: ఆగస్టు 29న క్రీడా దినోత్సవం నిర్వహించడం అనవాయితీగా వస్తోందని, దీనిని పురస్కరించుకొని ఈనెల 22, 23, 29వ తేదీల్లో క్రీడాపోటీలు నిర్వహిస్తున్నట్లు జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి కె.జగన్నాథరెడ్డి తెలిపారు. 22వ తేదీన బాలురకు బాస్కెట్‌బాల్, హ్యాండ్‌బాల్, ఖోఖో, కబడ్డీ, వాలీబాల్ పోటీలు, బాలబాలికలకు ఫుట్‌బాల్ పోటీలు జరుగుతాయన్నారు. 23వ తేదీన బాలికలకు ఈత, హ్యాండ్‌బాల్, ఖోఖో, కబడ్డీ పోటీలు, అదేరోజు హాకీ పోటీలు బాలబాలికలకు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. 29వ తేదీన అథ్లెటిక్స్ పోటీలు ఉంటాయన్నారు. 15 సంవత్సరాలు నిండిన బాలబాలికలు పోటీలకు అర్హులని, ప్రతి పాఠశాల నుంచి రెండు క్రీడాంశాల్లో మాత్రమే పాల్గొనాలని, వ్యక్తిగత విభాగాలకు ఇవే నిబంధనలు వర్తిస్తాయన్నారు. వివరాలకు జిల్లా క్రీడాప్రాధికారిక సంస్థ కార్యాలయంలో సంప్రదించాలని కోరారు.